31st March, 1977.
(Thursday)
10 Chaitra, 1899 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | .. 225 |
| Short Notice Questions and Answers | .. 258 |
| Writteen Answers to Questions | .. 266 |
| Matter Under Rule 329 | |
| re Assistance to Co-operative Societies of the Weaker Sections | .. 278 |
| Calling Attention to Matters of Urgent Public Importance | |
| re: Water supply to Sugar Cane Crops in Nagarjunasagar Project area | .. 280 |
| Papers laid on the Table re: | |
| (i) Amendments to Andhra Pradesh General Sales Tax Rules | .. 284 |
| (ii) Notification under the Andhra Pradesh Muttah, Jattu, Hamal and other manual workers (regulations of employment and welfare) Act, 1976 | .. 284 |
| (iii) Rules made under the Andhra Pradesh Gram Panchayats Act | .. 284 |
| (iv) Rules or Amendments to Rules as required under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 | .. 284 |
| (v) G O. Issued under the Andhra Pradesh Official Language Act, 1966 | .. 285 |
| (vi) Notification under the Andhra Pradesh Motor Vehicles Taxation Act | .. 285 |
| (vii) Annual Accounts of the A.P.S.R.T.C., for 1974-75 | .. 285 |


[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD,
1978

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES,
# OFFICAL REPORT

---

Ninth Day of the Ninth Session of
The Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday the 31st March, 1977
The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair).

Oral Answers to Questions

### CONTROL OF LEPROSY IN THE STATE

106—

*9052-Q —Sri M. Nagi Reddy:—Will the Minister for Health and Medical be pleased to state·

(a) the estimated total number of Leprosy cases in our State;

(b) whether it is a fact that our State stands second in the country in Leprosy cases ;

(c) the steps proposed to be taken to control the Leprosy cases;

(d) whether the Central Government give Centpercent grant for curing the Leprosy cases under National Leprosy Control programme; and

(e) if so, the amount alloted to our State ?

The Minister for Medical & Health (Sri K Rajamallu):—(a) 6·28 lakhs.

(b) Yes, Sir.

(c) 57 Leprosy Units, 492 Survey Education Treatment Centres, 35 Urban Leprosy Centres, 10 reconstructive Surgery Wards etc are functioning in the State 27 temporay hospitalisation wards (20 bedded) have been attached to the District Headquarters hospitals Out-door diagnostic and treatment facilities to the leprosy patients in low endemic

---

*An asterisk before the name indicates confirmation by the Member.

areas at Taluk and Primary Health Centres level are being provided and necessary drugs are being supplied to arrest further spread

(d) Yes, sir.

(e) During 1976-77, Rs. 42-30 lakhs (Rs 37 30 lakhs as cash grant and Rs 5.00 lakhs in kind) has been alloted to this State Besides the said amount, the State Government have provided Rs. 48.93 lakhs for the purpose.

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :—ఎలాట్ చేసిన 42 లక్షల రూపాయలు ఖర్చు అయిందా ? ఖర్చు కాకపోతే ఎందుకు కాలేదు ?

శ్రీ కె. రాజమల్లు :—ఖర్చు అవుతున్నది. ఖర్చు కాదనే సమస్యే లేదు. పెద్ద ఎత్తున ఈ వ్యాధి వుంది కనుక ప్రభుత్వ శాఖలే కాకుండా ప్రైవేటు సంస్థలు కూడా పని చేస్తున్నాయి కనుక ఈ డబ్బు లాప్స్ అయ్యే ప్రశ్నే లేదు.

శ్రీ యం నాగిరెడ్డి :—పెద్ద సంఖ్యలో రోగులు వున్నారు కదా ? ఈ జబ్బును కంట్రోలు చేయడానికి ఈ డబ్బు సరిపోతుందా ? ఈ జబ్బు పెరగకుండా, ఈ రోగుల సంఖ్య పెరగకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీ కె. రాజమల్లు :—ఇది భయంకరమైన వ్యాధి అనేది వాస్తవమే. దీనికి కంట్రోల్ యూనిట్స్ అర్బన్ ఏరియాస్‌లో కొన్ని కేంద్రాలు పెట్టి ఎప్పటికప్పుడు ఎగ్జామిన్ చేయడం జరుగుతున్నది. కోటి 69 లక్షల 81 వేల 46 మందిని పరీక్ష చేస్తే దాదాపు లక్షా 974 మందికి ఈ జబ్బు వున్నట్లు తేలింది. ఎప్పటికప్పుడు తగిన మందులు ఇవ్వటం జరుగుతున్నది.

శ్రీ యం ఓంకార్ (నర్సంపేట) :—కుష్టువ్యాధి నిరోధించటానికి తీసుకుంటున్న చర్యలు చాలా తక్కువగా వున్నాయి వాటిని విస్తృతం చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెబుతారా ?

శ్రీ కె రాజమల్లు :—విస్తృతంగా అనేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వం వారు ప్రతి జిల్లా హాస్పిటల్‌లో ఈ రోగులకు 20 పడకలు కేటాయించాలని చెప్పారు. అది పాటిస్తున్నాము. జబ్బును అరికట్టడానికి ప్రయత్నాలు జరుపబడుతున్నాయి.

శ్రీ జి. కోటయ్య (చీరాల) :—కుష్ఠురోగులలో ఆడవారు మగవారు కలిసి సంతానాన్ని కంటున్నారు. కనుక వారికి నిర్భంధ కుటుంబ నియంత్రణ అమలు చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :—అమలు చేయబడుతున్నది

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :—ఈ కుష్టు వ్యాధి లో కంటేజియస్, నాన్ కంటేజియస్ అని రెండు విధాలుగా వుంది. వాటిని ట్రీట్ చేసేటప్పుడు ఈ రెండు రకాల వాటిని కలిపే ట్రీట్ చేస్తున్నారా ? లేక విడివిడిగా చేస్తున్నారా ?

శ్రీ కె. రాజమల్లు :— సెపరేట్‌గా చేస్తున్నాము వారి పిల్లలను కూడా ప్రత్యేక వసతి గృహాలలో పెట్టి ట్రీట్ చేస్తున్నాము వారిని వేరుగా వుంచే ట్రీట్ చేస్తున్నాము

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :— జిల్లా హాస్పిటల్స్ 20 పడకలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఎన్ని జిల్లాలలో ఏర్పాటు చేశారో, ఎన్ని జిల్లాలలో చేయలేదో తెల్పుతారా ?

శ్రీ కె. రాజమల్లు :— అన్ని జిల్లాలలో ఏర్పాటు చేశాము. వస్తున్న రోగులను ట్రీట్ చేయడం జరుగుతున్నది.

శ్రీ జె. దామోదర రావు (బుగ్గారం) — ఈ వ్యాధి వచ్చిన వారు బయటకు చెప్పటానికి భయపడతారు. కనుక ఆ వ్యాధి వున్నవారిని కనిపెట్టి కంపల్సరిగా ట్రీట్ చేసే పద్ధతి ఆలోచిస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— సభ్యులు చెప్పింది నిజం ఈ వ్యాధి వున్నవారు బైటకు చెప్పరు. అందుకే జనరల్ చెకప్ అని చేస్తూ ఇటువంటి కేసులను డిటెక్ట్ చేస్తున్నాము. ఆవిధంగా ఎన్నో కేసులు డిటెక్ట్ చేశాము.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) —6 8 లక్షల మందిని రిహాబిలిటేట్ చేశామన్నారు. ఇంకా ఎంతమంది బజార్లలో తిరుగుతున్నారు? వారికి కూడా వసతి సౌకర్యం కలుగజేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— జనవరి 28 నుండి బెగ్గర్స్ ప్రొహిబిషన్ ఆర్డినెన్స్ వచ్చింది. హైదరాబాదులో వేయిమందిని వసతి గృహంలో వుంచడం జరిగింది మిగిలిన అర్బన్ ఏరియాలలో కూడా ఇటువంటి ఏర్పాట్లు చేయబడుతున్నాయి

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ) :— ఆఫ్రికా దేశంలో ఈ కుష్టువ్యాధి ఎక్కువగా వ్యాపించివుంది. వారు అక్కడ ఈ వ్యాధి చికిత్సకు, నిరోధానికి ఎక్కువ చర్యలు తీసుకుంటున్నారు. మన ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కలిసి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహాయం కోరారా ?

శ్రీ కె. రాజమల్లు — వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి ఇనస్ట్రక్షన్స్‌ను ఆధారం చేసుకొనే కేంద్రప్రభుత్వం పనిచేస్తున్నది.

## CONSTITUTION OF ADVISORY BOARD FOR THE LEPROSY

107—

*9040-Q —Sri M. Nagi Reddy:—Will the Minister for Health & Medical be pleased to state:

(a) whether the Government have constituted an Advisory Board for the Leprosy ;

(b) if so, the names of the members ; and

(c) the function of the said Board ?

Sri K. Rajmallu:—(a) Yes, Sir.

(b) The members have not been appointed by names but by their respective designations and they are,

OFFICIALS

1. Secretary to Government, Medical & Health Department, Chairman.
2. Director of Medical & Health Services, Hyd
3. Director of Women Welfare.
4. Director of Employment and Training
5. Director of Social Welfare.
6. Director of Industries.
7. Director of Information and Public Relations.
8. Special Officer, Municipal Corporation of Hyderabad, Hyderabad

NON-OFFICIALS

1. Chairman, Standing Committee, Social Welfare Board

2. Smt. Rani Kumudini Devi, Hony. Secretary, Sivananda Rehabilitation Centre, Kukatpalli, Hyderabad.

3 Hony Secretary, Hind Kust Nivaran Sangh, State Branch, Andhra Pradesh, Hyderabad

4 Director, Victoria Leprosy Hospital, Ditchpally, Nizamabad District.

State Leprosy Officer is the Convenor,

(c) 1. To review the magnitude of Leprosy problems from time to time.

2. To see that the funds allocated by Government of India are fully utilised.

3. To review the working of Leprosy Control Programme in the State.

4. To review the facilities to be provided for Leprosy patients like treatment and rehabilitation etc ; and

5. To pursue with the Government of India for providing of additional funds etc'

శ్రీ యం. నాగిరెడ్డి :—ఈ కమిటీలో శాసనసభ్యులను కూడ ఒకరిద్దరిని తీసుకోవడానికి ప్రయత్నిస్తారా ? కమిటీవారు ఇప్పటికి రిపోర్టు ఇచ్చారా, ఇస్తే ఏమి సూచనలు చేశారు ? ఆ రిపోర్టును ఇక్కడ టేబుల్ మీద పెడతారా ? లెప్రసీని కంట్రోలు చేయడానికి కోబ్రా విషముతో మందు చేయటానికి చైనా వారు రిసెర్చి చేశారని పత్రికలలో వచ్చింది. అటువంటి మంచి మందులు ఏవైనా కనిపెట్టారా ?

శ్రీ కె. రాజమల్లు :—మొదటి ప్రశ్నకు సమాధానం, శాసనసభ్యులను కమిటీలో వేయాలనే అనుకున్నాము. తయంతో దీనిలో చేరటానికి ముందుకు రాలేదు. ఎవరైనా ముందుకు వస్తే వేయటానికి ఆలోచిస్తాము. రెండవ ప్రశ్నకు

సమాధానం రిపోర్టు ఇంతవరకూ సబ్‌మిట్ చేయలేదు. ఎన్ని కేసులు డిటెక్ట్ అయ్యాయి. ఇప్పుడు అవలంబిస్తున్న పద్ధతులు ఏమిటి అనేది జనరల్ రిపోర్టు తెప్పించి సభముందు పెట్టటానికి ప్రయత్నిస్తాను. మొత్తము ప్రపంచములోనే యీ లెప్రసీ మీద రీసెర్చి జరుగుతోంది. త్వరలో నయమయేందుకు ఏమయినా డ్రగ్స్ ఉన్నాయేమో పరిశీలన చేస్తున్నారు. ఇంకా యీ విషయంలో ఫైర్ ఫెక్షన్ రాలేదు. ఈ రీసెర్చి ప్రపంచములో అనేక చోట్ల జరుగుతున్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నము :— అధ్యక్షా బాపట్లలో శాంతి సంఘము అనే పేరుతో చాలాకాలంగా కుష్టురోగుల విషయంలో కృషి చేస్తున్నారు ప్రభుత్వము వారు యీ సంఘమునకు సహాయము చేయడానికి ఏమి కృషి చేస్తున్నారు. ఆ సంఘము నడిపేవారికి యీ మండలిలో సభ్యత్వము యిచ్చారా ?

శ్రీ కె. రాజమల్లు :—అనేకమైనటువంటి ప్రయివేటు సంఘాలు ఉన్నాయి సాలూరులో, డిచ్‌పల్లిలో చాలా సంఘాలు పనిచేస్తున్నవి. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంటులు లభిస్తున్నవి. ఇంకా చిన్నచిన్న లెప్రసీ ఎరాడికేషన్ సంఘాలు ఉంటే వారికి కూడా సహాయము లభిస్తుంది.

శ్రీ ఎన్. వెంకటరత్నము :— అధ్యక్షా బాపట్ల సంఘము విషయము నేను అడుగుతున్నాను.

శ్రీ కె. రాజమల్లు :— దానికి వేరే ప్రశ్న వేయండి

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా యీ లెప్రసీ కంటేజియస్ డిసీజ్ కాదా? ఏలూరు హాస్పటల్‌లో మధ్యలో 20, 30 పడకలు యీ లెప్రసీ రోగులకు కేటాయించారు. అట్లా ఎందుకు కేటాయించారు ? మిగతా రోగులకు యిది సోకదా అంటే యిది ఏమీ కంటేజియస్ డిసీస్ కాదు. మేము కొన్ని పరీక్షలు చేస్తున్నాము; అని అక్కడ హాస్పటల్‌లో డాక్టర్లు చెబుతున్నారు ? ఆ విషయం ఏమయినా మంత్రి గారి దృష్టికి వచ్చిందా ?

శ్రీ కె. రాజమల్లు :—నిజమే. కొంతమంది కుష్టురోగులకు ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సులోనూ కూడా 20 పడకలు హాస్పటల్స్‌లో కేటాయించారు. దానికి చాలా మంది అబ్‌జెక్టు చేసారు. డాక్టర్లు చెప్పిన ప్రకారము యీ లెప్రసీ కంటేజియస్ డిసీజ్ కాదని, ఒక సంవత్సరం జబ్బులేనివారు పడుకున్నా జబ్బురాదని డాక్టర్సు చెబుతున్నారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— దాదాపు రెండు మూడు సంవత్సరాల నుండి యీ లెప్రసీ రిహాబిలిటేషన్ గురించి పరిశోధనలు జరుగుతున్నాయి. వారికి ఒక బోర్డింగు స్కూలు ఒకటి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది ఈ విషయంలో మంత్రిగారి దృష్టికి పదేపదే తీసుకురావడము జరుగుతున్నది. దాని విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారు ? రెండవది ఏంటీ బెగ్గర్ యాక్టు పెట్టిన తరువాత వారు కనీసం బజారులపై అడుక్కునే పరిస్థితులు లేకుండా ఉంది. వారి జీవన భృతి ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తారా ? ఈ మూడు విషయాలు చెప్పాలి.

శ్రీ కె. రాజమల్లు :— అటువంటి వారినందరినీ ప్రోగుచేసి హైద్రాబాదు లోని సరూర్‌నగర్ హాస్పటల్‌లో ఉంచడము జరుగుతున్నది. వారికి కావలసిన తిండి బట్టలు అన్నీ కూడా ఏర్పాట్లు చేయడము జరిగింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ఇక్కడ ఉన్నటువంటి, మరియు ఇతర దేశాల నుండి వచ్చే లెప్రసీ చిల్డ్రన్ విషయము మంత్రిగారు బాగా ఆలోచించాలి. బాపట్లలో యీ లెప్రసీ సంఘము ఏర్పాటు చేసారు. వారికి ప్రభుత్వము ఏమి సహాయము చేస్తున్నది ? ఇతర దేశాల నుండి వచ్చిన లెప్రసీ పేషంట్సుకు హైదరాబాదులో చేర్పటము జరుగుతోంది అలాగే యితర డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో చేయడానికి ప్రయత్నము చేస్తారా ? తరువాత యీ లెప్రసీ పేషంట్స్‌కు జీవన భృతి ఏర్పాటు చేయడానికి అవకాశము ఉందా ?

శ్రీ కె. రాజమల్లు :— ఈ విషయంలో సమాధానము నేను యిదివరకే చెప్పాను. ఇటువంటి పిల్లలు ఎక్కడయితే ఉన్నారో నేను చెప్పాను. విక్టోరియా మెమోరియల్ హాస్పటల్, సరూర్‌నగర్ హాస్పటల్ ఉన్నవి వేరే కేంద్రాలు ఏర్పాటు చేయడానికి డబ్బు అనేది అడ్డురాదు. ఈ లెప్రెసీ పేషంట్సు పిల్లలకు ఉండడానికి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—అధ్యక్షా, మంత్రిగారు యీ కష్టువ్యాధి కంటేజియస్ డిసీజ్ కాదంటున్నారు. పడకమీద ఒక సంవత్సరము పడుకున్నా రాలేదంటున్నారు What about other opinion ? Is it a dangerous disease or not ?

మిస్టర్ స్పీకర్ — మంత్రిగారు అట్లా చెప్పలేదు. మెడికల్ ఒపీనియన్ అట్లా యివ్వడము జరిగిందన్నారు.

Sri K. Rajamallu — I mean only doctors' opinion· experts' opinion.

శ్రీ వంకా సత్యనారాయణ :— రెండు ఒపీనియన్‌లు ఉన్నాయన్నారు. మన రాష్ట్రములో ఏ ఏ జిల్లాలలో యీ కుష్టువ్యాధి ఎక్కువగా ఉంది ? ఈ వ్యాధిని నివారించడానికి ఏమి చేస్తున్నారు ?

శ్రీ కె. రాజమల్లు :— ఈ విషయంలో యిదివరకే మనవిచేస్తాను. వేరే చెప్పవలసింది లేదు.

శ్రీ డి. వెంకటేశం :— ఈ లెప్రసీ పేషంట్సు కోసము వారికి పిల్లలు పుట్టకుండా మందులు సప్లయి చేస్తారా ? తరువాత పేషంట్సుకు వచ్చిన వ్యాధి పిల్లలకు రాకుండా ఏమయినా మెడిసెన్స్ కనిపెట్టడము జరిగిందా ?

శ్రీ కె. రాజమల్లు — ప్రయమరీ స్టేజీలో యీ కుష్టు రోగము ఉంది అనేది తెలుసుకోవడము వల్ల వారికి ప్రివెంటివ్ మెడిసన్స్ వాడి తొందరగా నయం చేయవచ్చును. రోగము ముదిరిన తరువాత నివారణ చెయ్యడము కష్టము.

శ్రీ సి.వి.కె. రావు :— ఈ కుష్ఠురోగుల నిమిత్తము సలహా సంఘము ఒకటి ఏర్పాటుచేసి కుష్ఠురోగులు ఎంతమంది ఉన్నారో లెక్కలు సేకరించాలి. తరువాత యీ కుష్ఠురోగం నివారణ కొరకు ఎంత డబ్బు ఖర్చుచేశారు ? ఈ కుష్ఠురోగుల సంఘములో ప్రాతినిధ్యము వహించడానికి కావలసిన క్వాలిఫికేషన్స్ ఏమిటి ? ఈ సంఘములో సభ్యులను నియమించేటపుడు వారియొక్క అనుభవము దృష్టిలో ఉంచుకొని వారిని సభ్యులుగా చేరుస్తారా ?

Sri K. Rajamallu :—The qualifications of all these officers are well known All these officers belong to various departments In order to take necessary help from various departments we have kept them as members. Every now and then they meet, and discuss the programme that as already been implemented; and also what they are supposed to do in future. Taking into account all these points, they will go ahead to implement the programme.

## CONTROL OF MIGRATION OF LEPROSY PATIENTS FROM NEIGHBOURING STATES

102—

*9053 Q.—Sri M Nagi Reddy:—Will the Minister for Health and Medical be pleased to state :

The steps taken by the Government to control the Migration of Leprosy patients from the neighbouring states of Tamilnadu and Maharastra into our State ?

Sri K. Rajamallu :—No steps have been taken so far.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— అధ్యక్షా, యిప్పుడు లెప్రసీ పేషంట్సు విషయంలో ప్రత్యేకంగా తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రములనుండి మన రాష్ట్రమునకు వచ్చి బజార్లలో, రైల్వేస్టేషన్లలో, ఎక్కడచూసినా వారే ఉంటున్నారు. కాబట్టి వారిని కంట్రోలు చేయడానికి ప్రభుత్వము ఏమిచర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ కె. రాజమల్లు :— గౌరవసభ్యులు చెప్పినట్లు ఒరిస్సానుండి, మద్రాసునుండి మన రాష్ట్రమునకు యీ లెప్రసీ పేషంట్సు వస్తున్నారు ఈ విషయంలో అనేకసార్లు పోలీసు కమీషనర్‌తో, ఐ. జి. పి. తో డిస్కస్ చేయడము జరిగింది. హోమ్ డిపార్టుమెంటువారు కూడా యీ విషయంలో తగిన చర్యలు తీసుకుంటున్నారు. మేము కూడా యీ విషయంలో తగిన ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నము :— బోర్డరు ఏరియాలో ఉన్నటువంటి తమిళనాడులో యీ కుష్ఠురోగము చాలా ఎక్కువగా ఉంది. కుటుంబాలకు కుటుంబాలు యీ రోగంతో బాధపడుతున్నారు. అక్కడనుంచి వచ్చిన రోగులు మన రాష్ట్రములో గ్రామాలలో చేరుతున్నారు గ్రామాలలో యీ కుష్ఠువ్యాధి నివారణకు బేసిక్ వర్కర్స్ ఎక్కడో ఉంటారు కొడంగల్‌లో యీ కుష్ఠురోగులు ఎక్కువగా ఉన్నారు. ఇదివరకు అక్కడ యీ కుష్ఠురోగులకొరకు హాస్పటల్ ఒకటి ఉండేది. దానిని షిఫ్టు చేయడము జరిగింది. కాబట్టి కొడంగల్‌లో యీ హాస్పటల్ షిఫ్టు చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :—కొడంగల్ హాస్పటల్ విషయంలో ఆలోచన చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) —అధ్యక్షా, బయట రాష్ట్రములో వచ్చే వారి గురించి చర్యలు తీసుకుంటామని మంత్రిగారు అన్నారు. ఈ లెప్రసీ పేషంట్లు బజార్లలో టోపీలు పెట్టుకొని తిరుగుతూ ఉంటారు. అట్లా తిరగడము మంచిదికాదు. వారిని కూడా ఎక్కడో వసతి సౌకర్యాలు కలుగచేసి వారిని బజార్లలో తిరగకుండా చూస్తారా ? దీనికి గవర్నమెంటుకు ఎంత డబ్బు ఖర్చయినా ప్రత్యేక నిధులు ఏర్పాటుచేసి చేయవచ్చును.

8-50 a. m శ్రీ కె. రాజమల్లు :—నిజమే, కాని గౌరవసభ్యులు గమనించి వుండాలి. వేయి మందికి పైగా రోడ్డుమీద తిరిగేవారి కొరకు యిండ్లు కట్టించి వారిని అందులో వుంచాం. ఎక్కడైనా యిద్దరు ముగ్గురు తప్పించుకుని తిరిగేవారు వుండవచ్చు, వారికొరకు అన్ని వసతులు ఏర్పాటు చేశాము, వారి యిండ్లలో లైట్లు వగైరా అన్ని సదుపాయాలు చేశాం

శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) ·—కుష్టురోగుల రీ కన్‌స్ట్రక్టివ్ సర్జరీ కొరకు డాక్టర్సు రాయవెల్లూరు వెళ్ళి ట్రేనింగు కావలసి వస్తున్నది. అటువంటి యినిస్టిట్యూట్ పెట్టే ప్రపోజల్ మన ప్రభుత్వానికి వుందా ? దానివల్ల కుష్టు రోగులకు, చేతుల వ్రేళ్లు వంకర పోతే ఆపరేషనుచేసి సరి చేయవచ్చు, దానివల్ల కొంత అవడానికి వీలుంటుందిగదా

శ్రీ కె రాజమల్లు :—ఆ ప్రపోజలు వుంది. మూడు రీజియన్స్‌లో అటువంటివి ఓపెన్ చేయబోతున్నాము.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా, లెప్రసి పేషంట్సు విషయం మంత్రిగారికి తెలియదేమో, గాంధీ హాస్పిటల్ వెనుకాల టెంపుల్ వుంది, వారిని దాటుకొనే హాస్పిటలుకు రావాలి. ఈ డిసీజ్ తొందరగా అంటుకుంటుంది అని గాదు, రాను రాను యింప్రూవ్ అవుతుంది, యెల్లారెడ్డిలో చాలా మందికి వుంది సికింద్రాబాదులో వారికొరకు హౌస్ కట్టారు, ప్రతిరోజు స్టేషనులో చూడండి వారు కనబడుతారు, వారికి యిచ్చిన డబ్బులు తిరిగి మన చేతుల్లోకి వస్తూ ఉంటాయి, అంతేగాదు, చిన్న పిల్లలు డబ్బులను అప్పుడప్పుడు నోట్లో వేసుకుంటారు. యిది కొత్త సంగతి కాదు. ఎందుకు యాక్షన్ తీసుకోరు? మదరాసునుండి వస్తున్నారు, కట్టుదిట్టాలు చేస్తున్నాము, చూస్తున్నాం, చేస్తున్నాం అని మంత్రిగారు ఎప్పుడూ చెప్పే అలవాటే, ఏమి చేశారని అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు .—చేసింది చూశారా ? సికింద్రాబాదులోని కూకట్ పల్లిలోనే 14 లక్షలు ఖర్చుపెట్టి 1200 మందికి రిహాబిలిటేషను చేశాము రోడ్డుపైన తిరుగుతున్న వారిని తీసుకువెళ్ళి అక్కడ పెట్టడం జరుగుతున్నది. దయచేసి అక్కడ ఏమి జరుగుతున్నదో చూచివచ్చి చెప్పండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నాకు బాగా తెలుసు; నేను సికింద్రాబాదులోనే వుంటాను. ఎందుకు వారు రోడ్డుమీద తిరుగుతున్నారు ?

(శ్రీ) జె. వెంగళరావు :—జనవరి 26 నుండి యాంటి డౌరి యాక్టును అమలుచేశాము.

## Employment of Sons and Daughters of Deceased Government Employees

109—

*7776 Q.—Sri Nissankararao Venkataratnam ,— Will the Minister for Labour be pleased to state.

(a) whether any G O was issued by the Government regarding employment of sons and daughters of deceased Government Employees,

(b) whether the G O is applicable in the case of persons who died while in service prior to issue of G O., and

(c) if not, the reasons therefor ?

The Minister for Labour (Sri T Anjaiah).—(a) Yes Sir A copy of the same together with clarifications is placed on the Table of the House.

(b) No Sir.

(c) It is considered that it will not be appropriate to give retrospective effect to this G O as the Government have been liberal in regard to the relaxation of this order. No genuine case has so far been rejected merely on the ground that the orders do not have retrospective effect.

### GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

EMPLOYMENT - RECRUITMENT PROCEDURE - RELAXATION OF EMPLOYMENT EXCHANGE PROCEDURE IN FAVOUR OF A DEPENDENT OF A DECEASED STATE GOVERNMENT SERVANT - ORDERS - ISSUED.

Employment & Social Welfare Department

*G O Ms No.* 1005 *Dated the 27th Dec* 1974

*Read the following*

1. From the Board of Revenue, Letter No. Dis No 2675/73, dated 17-10-1973

2. From the Director of Employment & Training, letter, No. G1/42450/73, dated 22-3-1973

ORDER :

The Government of India have issued instructions to appoint without reference to the Employment Exchange a son/daughter/near relation of a Government servant, who dies in harness, leaving his/ family in immediate need of assistance, there being no other earning member in the family to a post which is required to be filled through the Employment Exchange The Board of Revenue have suggested that the concessions available to a son/daughter/near relative of a Central Government employee who dies in harness of being appointed without reference to theEmploymentExchange may be extended toa son/daughter/ near relative of the State Government employee who dies in harness leaving his family in indigent circumstances

2. The Government have carefully examined the issue in consultation with the Director of Employment & Training and direct that a child (son or daughter) or spouse of a decesased Government employee be appointed without the medium of Employment Exchange subject to the following conditions :

1 The consession is restricted to a child or the spouse of only such employee as have died in harness, there being no other earning member in the family

2 A formal notification of the vacancy may be made to the Employment Exchange

3. After filling up the vacancy, the appointing authority will furnish all relavant particulars of the candidate to the Employment Exchange ; and

4 Such appointment should be made with the prior approval of the Director of Employment & Traning if it is in the twin cities or District Collector if it is in the District, as the case may be

(By Order and in the Name of the Governor of Andhra Pradesh)

GOVERNMENT OF ANDHRA PRADESH
EMPLOYMENT & SOCIAL WELFARE DEPARTMENT

Memo No 529/75-8 dt 19-8-1975

*Sub* .—Employment-Recruitment procedure relaxation of Employment Exchange Procedure in favour of dependents of a deceased State Government servant—Certain Clarifications—Orders—Issued.

*Ref* —1 G O Ms. No 1005, E&SW Dept, dt 27-12-1974.

2 From the Director of Employment & Traning Lr No K1/42450/73, dt 8-4-1975

3 From the Director of Empl & Tig Lr No K1/42450/73 dt 11-4-1975

4 From the Director of Empl & Trg /Lr No K1/13147/75, dt 25-4-1975

5 From the Director of Empl & Trg Lr No K1/13146/75, dt 5-5-1975.

6 From the Director of Emp & Trg Lr No K1/14488/75, dt 12-5-1975

7 From the Director/of Employment & Training Lr No. K1/15136/75 dt 24-5-1975

8 From the Director, Employment & Trg Lr No K1/14401/75, dt 22-5-1975

9 From the Director of Emp & Trg D O Lr No K1/17259/75, dt 19-5-1975

10 From the Director of Empl & Trg Lr /No /K1/8436/75, dt 11-6-1975

In G O Ms No 1005, Employment & Social Welfare Department dated 27-12-1974, orders were issued to appoint a child (son or daughter) or spouse of a decased Government employee without the medium of the Employment Exchange subject to certain conditions stipulated therein, with reference to these orders several Collectors, Heads of Departments individuals etc, raised various points for clarification Some of them are identical but clothed in different terminology of words These points have been carefully examined in consultation with the Director of Employment & Training and clarifications thereon are hereby issued as mentioned in the Annexure

## ANNEXURE

| S. No | Point | Clarification |
|---|---|---|
| 1. | Whether appointment will be made in the same Department where his father had worked and died while in service or any other department | It should be in the same Department as there will be a vacancy or a consequential vacancy/in the department or office where the deceased worked |

| S No | Point | Clarification |
|---|---|---|
| 2 | Whether the G O does have retrospective effect. | The G O would apply only to cases which have arisen on or after issue of the G O *i e*, 27-12-1974 "Arising of a case on a particular date" would mean the occurance of the death of the employee while in service on that date The G O has not retrospective effect |
| 3 | When the elder earning member is seperated from the family whether the younger brother can be appointed or not | The person should be given a place only in the office where is deceased father worked, provided he is qualified This will make enquiry easy Hence evidence of the collegues of the decease will be readily available If for any reason a job is not immediately available, he will have to wait. |
| 4 | From when the certificate of "No earning member in the family" is to be obtained | But should be accommodated in the first vacancy It should not matter if a son has divided himself from the family and he is already employed If the family is without a bread winner, one Son/dauther out of the remaining or the wife may be given a job. |
| 5 | Instead of the approval of the Collector for appointment in the Districts, the approval of the Head of the Department may be appropriate. | Not accepted. |
| 6 | In case of non-availability of a vacancy readily, whether a temporary candidate has to be retrenched to appoint the dependent of the deceased employee | The main approach is to accommodate the person in the same office mostly in posts of calss IV and L D.Cs In the unlikely contingency of a vacancy not being available he will have to wait |

| S No. | Point | Clarification |
| --- | --- | --- |
| | | for some time, The idea is not to retrench and create heart burning |
| 7. | Whether the concessions contemplated in the G O apply to the employees of local bodies such as Samithi and Zilla Parishad employees of teachers etc, who die in harness. | The concessions available under this G O are admissible not only to State Government Offices but also to all other establishments including Corporations, Local bodies (Municipalities, Panchayat Raj bodies etc) State Public Sector Undertakings etc. |
| 8 | Whether such a candidate can be employed by passing the existing panel of the candidates | Panels are prepared for promotions As the idea is to appoint him in the lowest category, this will not arise The Employment Exchange has merely to be informed. |
| 9 | Whether the dependent of the deceased employee can be considered for appointment to any post irrespective of the status hold by the deceased employee | The candidate has to be considered for the post for which he is eligible, based on qualifications and other conditions as prescribed in the rules The post held by his deceased parent is not at all criterian to be taken into account |
| 10 | Whether the GO is applicable to the pensioners. | The Pensioners will not at all come within its purview |
| 11 | The Prior approval of the Director of Employment and Training or the District Collector will lead to too much delay on corres pondence etc. This condition may be waived. | The Diector of Employment & Traning has reported to Government that necessary arrangements have been made for expenditrous disposal of cases. He has suggested that for purposes of maintaining statistics, it is desirable to have a centralised agency. The Collectors are therefore requested to render quarterly periodical returns to the Director of Employment & Training as to the details of the "Prior approvals" accorded by them. |

| S No. | Point | Clarification |
| --- | --- | --- |
| 12 | Whether the candidate appointed in terms of the G O is eligible for age relaxation of 28 years under the rule 5 of the A P T A Subordinate Service Rules | All appointments made under the G O are subject to fulfilling all the conditions of service rules If any particular case there are compelling reasons to sanction some exemptions in order to help the family it is up to the Head of the Department concerned to address Government in the respective Department of the Secreatariat and obtain prior orders for relaxation of not only age rule or any other service rule if he considers it to be a deserving case for such relaxation Such cases should be rare In this context the clarification against point 17 below may also be seen |
| 13 | Whether the consession is applicable to the dependants of the employees who die while on leave | The G O would apply in the case where a Government servant, while in service, dies It is immeterial whether he is on leave or on deputation or on other duty or on training etc The only point is that he should not have retired from service It won't apply if he is under suspension. |
| 14 | Whether the conscession can be extended to workcharged establishment of the Department | Since the recruitment to the workcharged establishments is required to be made through the medium of Employment Exchange, the G O applies to the members of suh establishment also. |
| 15. | Whether an adopted child of a deceased may come under the definition of child in terms of | No. |

| S No | Point | Clarification |
|---|---|---|
| 16 | While the first son is in the army and the second son is not willing to work Whether the third son can be employed | The clarification against point 4 also will hold good here also |
| 17 | Whether the rule of reservation for Scheduled Castes and Scheduled Trbies or Backward Classses etc , is to be followed in respect of the appointments made under the said G O | If the deceased Government servant's son, daughter or spouse proposed to be employed does not belong to Sch Castes, Scheduled Trbies etc , and the first vacany is a reserved vacancy the appointment need not be postponed on humantiaran grounds But this post can be adjusted against the next open competition vacancy Thus there will be no net charge in the numbers and it will only be a case of slight postponment on humanitarian grounds |
| 18 | Whether the appointees are eligible for regularisation without further selection by the district Selecton Committee. | If a post within the purview of the District Selection Committee is filled by a candidate under the provision of the G O his services cannot be regulrised unless he get himself selected by the District Selection Committee on a subsequent date. |
| 19 | Whether the widowed daughter who is the only legal heir of a Government employee who died in harness is also eligible for the said concession | Such a widowed daughter can avail herself of the concession provided she produces a certificate to the effect that she is the only heir to her parents, herself being left without any property from her husband side and that she was slolely dependent on the decesased Such a certificate should be obtained from an authority in the Revenue Department not lower in rank than that of R D O |

| S.No. | Point | Clarification |
|---|---|---|
| 20. | The Desirability of laying down that it is first incumbent upon that Government office, organisation in which a Government employee died in harness to appoint a child or spouse under that G O if a suitable vacancy is available may be considered. | It will be for the establishment in which the Govt employee has died to provide employment to the child of the employee for appointment to the first available vacancy If the son/daughter or wife of the deceased is given the freedom to seek employment in any other district as per convenience of the Dept of his or her choice, it will lead to complications However, he/she can later tranafer under the normal procedure |

GOVERNMENT OF ANDHRA PRADESH
LABOUR, EMPLOYMENT & TECHNICAL EDUCATION (EMP) DEPARTMENT

Memo. No 3572/Emp./76-1 dt 22-11-1976.

*Sub* —Employment-Recruitment procedure relaxation of Employment Exchange Procedure in favour of Dependent of a State Government-Condition No 4 in G O Ms No 1005, Employment & Social Welfare Department, dated 27-12-1974—Amendment-Issued.

*Ref* —1 G O Ms No 1005, Emp & Social Welfare Department dated 27-12-1974 read with Memo No 529/G1/75-8, E&SW dt. 19-8-1975

2. From the Registrar, High Court, Lr. Roc No 3555/75-C1,/dt. 27-9-1975.

3. From the Director of Employment & Traning Lr. No G1/K1/42250/73, dt. 22-12-1975.

The following amendment is issued to G O. Ms No 1005, Employment & Social Welfare Department, dated 27-12-1974.

## AMENDMENT

For the existing condition No 4 in para 2 of G O Ms No 1005, Employment & Social Welfare Department, dated 27-12-1974 the following condition shall be substituted

4 "Such appointments should be made under intimation to the Director of Employment & Training excepting in case of High Court"

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది అర్థం కావడం లేదు, యీ జి ఓ 1974 లో పాసు చేశారు, అంతకు ముందు చచ్చిపోయిన ప్రభుత్వ వుద్యోగులకు వర్తించదు అన్నారు. ఇంకొక సందర్భంలో ఎవరి అప్లికేషను రిజక్ట్ చేయలేదన్నారు.

Mr Speaker :—In-spite of the G O, when such cases have come to the notice of the Government they have also been rehabilitated

శ్రీ ఎన్. వెంకటరత్నం :—మానవతా దృక్పథముతో కన్సిడరు చేసేప్పుడు దానికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇస్తే బాగుంటుంది

శ్రీ జె. వెంగళరావు :—రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అంటే ఎన్ని సంవత్సరముల నుండి? గత 20 సంవత్సరముల నుండి ఇవ్వమంటే ఎలా వీలు అవుతుంది?

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ప్రభుత్వ సేవ చేస్తూ చచ్చిపోయారు, కొడుకు, కూతురుకు ఇస్తారు, 20 ఏండ్లనాడు చచ్చిపోయినవారి పిల్లలు అనెంప్లాయిడ్‌గా వుండరుగదా 5, 6 సంవత్సరాల క్రింద చచ్చిపోయినవారికి కూడా వర్తిస్తే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—ఇది కూడా అన్ని రాష్ట్రాల కంటే మనము ముందు చేశాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—మనము చేసినందుకు అభినందిస్తున్నారు. ఆ చేసింది పది సంవత్సరాల ముందు కూడా వర్తింప చేస్తామంటే, ఇంకా కొంత మందికి కవరు అవుతుంది, జీవిత కాలం సర్వీసు చేసి చచ్చిపోయినవారు, వారి కొరకు పది సంవత్సరాల రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వాలని కోరుతున్నాను, అది పరిశీలన చేస్తారా?

శ్రీ టి. అంజయ్య :—అది సాధ్యం కాదు.

శ్రీ సి. పీటర్ పాల్ :—ప్రభుత్వ వుద్యోగములో వుండి చనిపోయిన వారికి ఇది అనువర్తిస్తుందన్నారు, ప్రభుత్వ ఎయిడ్‌తో జరుగుతున్న ప్రైవేటు సంస్థలతో పని చేసేవారికి అనువర్తింపజేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

Sri T Anjaiah :—This is only with regard to Government employees and also Corporations.

శ్రీ వి. శ్రీకృష్ణ —బాగానే సెలవిస్తున్నారు. విలేజ్ ఆఫీసర్సుకు హెరిడిటరీ ప్రభుత్వం వద్దు అంటున్నది. మరి వుద్యోగం చేసేవాడి కొడుకు వుద్యోగం చేయాలి చెప్పులు కుట్టేవాడి కొడుకు చెప్పులు కుట్టాలంటే మంచిది కాదేమో, హెరిడిటరీ సిస్టమ్‌ను ప్రతి దానిలో తగ్గిస్తున్నాం గదా.

శ్రీ జె. వెంగళరావు — హెరిడిటరీ సిస్టమ్ అని గాదు, ఉద్యోగస్థులు సడన్‌గా చనిపోయినప్పుడు ఆ కటుంబానికి దిక్కు లేకుండా పోతుంది, అనే వుద్దేశ్యముతో సహాయము చేయాలనే ఉద్దేశ్యముతో మానవతా దృక్పథముతో వారి పిల్లలకు ఉద్యోగం యివ్వాలనే చేసింది తప్ప హెరిడిటరీ అని గాదు

శ్రీ ఎ. శ్రీరాములు (పలూరు) —ముఖ్యమంత్రిగారి క్లారిఫికేషన్ చాలా రియలిస్టిక్‌గా వుంది, పది సంవత్సరాలు కాకపోయిన యీ మంత్రివర్గం అధికారములలోకి వచ్చిన తేదీ నుండి అయినా అమలు చేస్తారా?

శ్రీ జె వెంగళరావు —1974 నుండి చేశాము. ఇతర రాష్ట్రాల కంటే ముందుగా చేశాము. దాని గురించి ఒక మంచిమాట చెబితే బాగుంటుంది

శ్రీ ఎ. శ్రీరాములు —మంచిమాట చెప్పాను హెరిడిటరీ సిస్టమ్ గాదు. మానవతా దృష్టితో చేశామనేది చాలా మంచిది అన్నాను. మీ మంత్రివర్గము వచ్చిన తేదీ నుండి అమలు చేస్తే యింకా కొంతమంది కవరు అవుతారు.

శ్రీ సి వి కె. రావు :—అధ్యక్షా, ప్రభుత్వములో వెంగళరావుగారు గత పది సంవత్సరాల నుండి వున్నారు డెస్టిట్యూట్ కండిషన్‌లో వున్న కుటుంబాల స్టాటిస్టిక్స్ తీసుకొని వారికి ఏదైనా సహాయం చేయడానికి ఏర్పాటు చేస్తే మానవతా దృక్పథానికి అర్థం వుంది, ఆ విధంగా చేస్తారా?

శ్రీ టి. అంజయ్య —జనియన్‌గా వున్నవి మేము కన్సిడర్ చేస్తున్నాం

## OPENING OF AGRICULTURISTS SERVICE CO-OP SOCIETIES IN THE STATE

110—

* 8804 Q —Sri P V. Ramana :—Will the Minister for Co-operation be pleased to state

(a) whether it is a fact that Agriculturists service co-operative Societies were opened at 15 centres in the State :

(b) if so, when they were opened ,

(c) the number of Agriculturist admitted as members

(d) the amout of money sanctioned towards loan to the Agriculturist , and

(e) the required amout to the Agriculturists in each area ?

The Minister for Co-peration (Sri B. Subba Rao) ;—

(a) Yes Sir

(b) to (e) A statement is placed on the Table of the House

| S No | Name of the Society | Date on which opened | No of Agriculturists admitted as members | Amount of money sanctioned towards loan to the Agriculturists (Rs. in lakhs) | Required amout to the Agriculturists in each area (Rs in lakhs). |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5. | 6 |
| 1. | Ghatkeskar Farmers Service Soceity, Ghatkeskar (Hyderabad). | 10-6-76 | 1240 | 11 16 | 33 84 |
| 2 | Syndicate Farmers Service Society, Hindupur (Anantapur) | 31-12-75 | 1348 | 5 35 | 20 00 |
| 3 | Paramatur Farmers Service Society Shantazutur, (Kurnool). | 9-4-76 | 703 | – | 38 54 |
| 4. | Syndicate Farmers Service Society Mydukur (Cuddapah) | 1-8-75 | 1064 | 5 83 | 74 28 |
| 5. | Polepalli Farmers Service Society, Polepalli (Visakhapatnam). | 29-9-75 | 657 | 1 89 | 15 00 |
| 6 | Narpala Farmers Service Society, Narpala (Anantapur) | 30-12-75 | 734 | 4 23 | 20.00 |
| 7. | Penagalur Farmers Service Society, Penagalur (Cuddapah) | 19-4-75 | 555 | -- | 86.35 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 8 | Andhra Bank Farmers Service Society, Ranasthalam (Srikakulam) | 29-10-75 | 737 | 6 23 | 10 00 |
| 9 | Mahaboobnagar Farmers Service Society, (Mahaboobnagar) | 23-12-75 | 536 | -- | 10 00 |
| 10 | Narisngapuram Farmers Service Society, (Chittoor) | 3-8-76 | 650 | -- | 10 00 |
| 11 | Thurkayamjal Farmers Service Society, (Hyderabad) | 27-5-76 | 1339 | 20 18 | 52 00 |
| 12. | Adarsha Farmers Service Soceity, Poodur (Hyderabad) | 30-3-76 | 998 | 7 85 | 11.20 |
| 13. | Mungode Farmers Service Society (Nalgonda) | 7-4-76 | 32 | Nil | 10 00 |
| 14 | Mothukur Farmers Service Society, (Nalgonda) | 12-9-74 | 30 | Nil | 10 00 |
| 15 | Cheepurupalli Farmers Service Society, (Srikakulam). | 27-1-75 | -- | Nil | 10.00 |

## N.C C. Unit at Eluru

114—

*8552 Q -Sri A. Sreeramulu —Will the Minister for Education and Cultural Affairs be pleased to state

(a) whether it is a fact that the N.C.C Unit at Eluru was disbanded in 1973 and if so, the reasons there for;

(b) whether the Government will reconsider its decision and set up one N.C.C Unit at Eluru considering its importance as the Head Quarters of a District?

The Minister for Education (Sri M.V. Krishna Rao)·—(a) Yes, Sir. The National Cadet Corps Units at Eluru was disbanded during 1973 due to under-strength.

(b) Since the Government of India have decided to reduce the National Cadet Corps strength in general in our State it is not feasible now to set up one National Cadet Corps Unit at Eluru.

### Winding up of 30 N.C.C. Unit

115—

*9023 Q.-Sri Nissankararao Venkataratnam:—Will the Minister for Education and Cultural Affairs be pleased to state

(a) whether there is any proposal to wind up 30 N.C.C. units out of 70 units from January, 77,

(b) if so, the reasons therefor; and

(c) the number of employees effected due to this?

Sri M V Krishna Rao.—(a) and (b) The Government of India, Ministry of Defence have decided to disband 2 NCC Group H Qrs., and 18 NCC Units in this State from 3-5-1977, consequent on the decision taken on the recommendations of the Mahajani Committee.

(c) 178 civilian employees of various Categories

శ్రీ ఎన్ వెంకటరత్నం -అధ్యక్షా, ఎన్ స.సి కి అయ్యే ఖర్చు చాలావరకు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నవి. ఇప్పుడు ఎస్. సి. సి, యూనిట్సు అవసరము కూడా రాష్ట్రములో చాలా యెక్కువగా ఉన్నది డిస్ బ్యాండ్ చేసినప్పుడు బాగా వర్కు చేసిన వాటి గురించి చూడవలసింది, బాగా వర్కు చేసినవి తీసి వేశారు అవసరము లేనివి ఉంచారు. కడపలో 20-ఎ యూనిటు వుంది. అది బాగా పని చేస్తున్నది కర్నూలులో అన్ని డిస్‌బ్యాండ్ చేశారు. 8-ఎ బాగా పని చేస్తున్నది అందుచేత రేషనల్ ఔట్లుక్‌తో ఆలోచన చేసి మంచివి వుంచడానికి ప్రయత్నం చేస్తారా ? 435 మంది నిరుద్యోగులుగా అయ్యే ప్రమాదం వుంది. దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది ?

శ్రీ ఎమ్.వి కృష్ణారావు — ఇది సెంట్రల్ గవర్నమెంటువారు చూస్తున్నారు. మహాజన్ కమిటీని ఏర్పాటు చేసి వారిచ్చిన రిపోర్టును సెంట్రల్ గవర్నమెంటువారు యాక్సెప్టు చేశారు. కంపెనీకి అంతకుముందు 100 మంది ఉంటే ఇప్పుడు 160 మందిని చేశారు. మొత్తం 18 యూనిట్సు ఇప్పుడు మూసి వేయడానికి వారు నిర్ణయం చేశారు 1977 డిశంబరువరకు ఉంచాలని, తరువాత మూసివేయవచ్చునని మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాస్తాము. ఇంకా వారిదగ్గరనుంచి ఉత్తరం రాలేదు. దీనిలో 77 మందికి రివర్షన్సు వస్తాయి. మొత్తం 178 మందికి రివర్షన్సు రిట్రెంచిమెంటు వస్తుంది

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఎన్. సి. సి కి మన రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలకు పైగా ఖర్చు పెడుతున్నది. దీనిమీద మన స్టేట్ లెవల్‌లో ఒక అడ్వయిజరీ కమిటీ ఉంది. మహాజన్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఎన్ సి.సి. యాక్టు అండ్ రూల్సు ప్రకారం స్టేట్ లెవెల్ అడ్వయిజరీ కమిటీ, రెవ్యూచేసి రికమెండేషన్సు ఇవ్వాలి అందుచేత మన స్టేట్ లెవెల్ అడ్వయిజరీ కమిటీ రెవ్యూచేసి రికమెండేషన్సు ఇచ్చిందా ? మనకు ముగ్గురు డి.పి.ఐలు ఉన్నారు. వారి కంట్రోలులో పెట్టుకొని ఈ ఎన్.సి.సి. కంపెనీలు అవసరమా, తగ్గించాలా అనేది ఏమైనా రెవ్యూ చేసారా ?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు :—ఈ విషయంలో ఎన్ సి.సి డైరక్టరును పిలచి మాట్లాడాము డబ్బు మనం ఇస్తున్నాము. ఆఫీసర్లును సెంట్రల్ గవర్నమెంటువారు అప్పాయింటు చేస్తున్నారు 1977 డిశంబరువరకు ఇది కంటిన్యూ చేయండని, ముందు స్టే చేయమని చెప్పాము.

శ్రీ వి శ్రీకృష్ణ :—యాక్టు అండ్ రూల్సు ప్రకారం స్టేట్ అడ్వయిజరీ కమిటీ దానిని రెవ్యూ చేయాలి మరు రెవ్యూ చేసి రికమెండు చేయాలి. అటువంటప్పుడు ఈ కమిటీ మీట్ అయి రికమెండు చేసిందా ? ఎక్కడ ఉండాలి, ఎక్కడ ఉండకూడదని ఆ కమిటీ చెప్పిందా ?

శ్రీ ఎమ్.వి కృష్ణారావు :—నాకు తెలిసినంతవరకు ఆ కమిటీ మీట్ కాలేదు. ఇప్పుడు మీట్ అయి చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మహాజన్ కమిటీ రిపోర్టును అడ్వయిజరీ కమిటీ రెవ్యూ చేయకుండా ఈ డెసిషను ఎలాగ తీసుకున్నారు ? మనం కోటి రూపాయలు ఆ ఎన్ సి సి మీద ఖర్చు పెడుతూ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఎందుకు ఇవ్వాలి ?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—దానిని సెంట్రల్ గవర్నమెంటు వారు కంట్రోల్ చేస్తున్నారు.

శ్రీ వి శ్రీకృష్ణ :—మనం కోటి రూపాయలు యిస్తున్నాము.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—మనం కోటి రూపాయలు యిచ్చినా అది డిఫెన్సు కంట్రోలులో ఉంది.

శ్రీ వి శ్రీకృష్ణ :—మన స్టేట్ అడ్వయిజరీ కమిటీ ఎందుకు మీట్ అయి డెసిషను తీసుకోలేదు ? మహాజన్ కమిటీకి ఎందుకు వదిలివేశారు ?

Mr Speaker :—They have not met so far and they will meet That is what the Minister has said.

Sri V. Srikrishna :—That is against the rules.

Mr. Speaker :—That is admitted What more can I do. He has admitted that the Advisory Committee has not met

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—నాకు తెలిసినంతవరకు అడ్వయిజరీ కమిటీ మీట్ అయినట్లు లేదు. ఎంక్వయిరీ చేసి చేస్తాము. ఆ పాలసీని సెంట్రల్ గవర్నమెంటు చేసింది. దాని కంట్రోలు డిఫెన్సువారిది నేషనల్ లెవెల్‌లో మహాజన్ కమిటీని వేసి చేసారు. 100 నుంచి 160 చేసారు. రీ ఆర్గనైజేషనులో కొన్ని యూనిట్సు పోతున్నాయి.

శ్రీ వి శ్రీకృష్ణ :—స్టేట్ లెవెల్‌లో అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు డి.పి.ఐ. కు కూడా ఉంటుంది. మనకు ముగ్గురు డి పి.ఐ. లు ఉన్నారు. ఆ విషయం చెప్పండి.

(జవాబు లేదు)

(శ్రీ) ఎస్. వెంకటరత్నం —మహాజన్ కమిటీ జనరల్‌గా తగ్గించాలని చెప్పింది. యూనిట్సు తీసివేయాలా వద్దా అనేది మనం చూసుకోవాలి. ఇది అంతా 30-4-77 కు చేయాలని ఒక ఆర్డరు యిచ్చారు అందుచేత యీ ప్రొసెస్ అంతా మన రెవ్యూకమిటీ మీట్ అయినతర్వాత చేస్తారా ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు —1977 డిశంబరు వరకు ఆపమని లెటరు వ్రాసాము.

Mr Speaker .—What the hon Members wants to say is 18 units have to be disbanded and will you determine those 18 after the meeting of the Committee

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు .— అది రేపు తెలుసుకుంటాను.

Sri A Sriramulu :—I don't think the Minister has studied the recommendation of the Mahajan Committee A part of the recommendation alone has been accepted The other parts relate to increase in junior cadres and raising more battalions. If the recommendation is fully implemented it won't result in disbandment it won't result in retrenchment will the Hon'ble Minister study that report and try to bring to the notice of the Government of India that the entire recommendation has to be implemented and not a part of it.

(శ్రీ) ఎమ్. వి కృష్ణారావు —ఇప్పుడు వారి రికమెండేషన్సు వచ్చాయి. 20, 25 లో Units having poor attendance should be disbanded they have said That is accepted by the Covernment. Then in No- 5 (b) they said 'N C.C should be voluntary and selective with regard to physical fitness and mental alertness.'' అని వారు వ్రాసారు. దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు యాక్సెప్టు చేయడం జరిగింది. రీఆర్గనైజేషనులో కొన్ని యూనిట్సు పోవడం జరిగింది దానిని ఇంప్లిమెంటు చేయవద్దు, 1977 డిసంబరువరకు ఉంచమని వ్రాసాము అక్కడినుంచి లెటరు వచ్చిన తరువాత మొత్తం రెవ్యూ చేయడం జరుగుతుంది

(శ్రీ) చుక్కా పీటర్ పాల్ —క్రమశిక్షణ, జాతీయ భావం పెంపొందించడం కోసం ఈ ఎన్. సి సి అనేదానిని సెంట్రల్ గవర్నమెంటు పెట్టింది మనం డబ్బు దానిమీద ఎట్లాగా ఖర్చు పెడుతున్నాము కనుక క్రమశిక్షణ. జాతీయ భావం పెంపొందించుటకు కరిక్యులంలో సిలబస్‌లో ఇంతకు ముందు ఉన్నట్లు పెడతారా ?

(శ్రీ) ఎమ్ వి. కృష్ణారావు :—అది వేరే సమస్య. డబ్బు సమస్య కాదు రీఆర్గనైజేషను విషయమిది

(శ్రీ) చుక్కా పీటర్ పాల్ .— దాని మూల ఉద్దేశం మరచిపోకూడదు కదా ?

(జవాబు లేదు)

శ్రీ వంకా సత్యనారాయణ :—1977 ఆఖరివరకు ఉంచమని సెంట్రల్ గవర్నమెంటును కోరామని మంత్రిగారు చెబుతున్నారు. ఏలూరులోని ఎన్. సి.సి. విభాగము 1973 లో ఎత్తివేసారు. ఎందుకు ఎత్తివేసారు ? ఇప్పుడు అక్కడ ఆ కేంద్రమును పెట్టడానికి పునరాలోచన చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఇప్పుడు ఆ వివరాలు లేవు. స్ట్రెంగ్తు తక్కువ ఉందని 1973 లో డిస్‌బాండు చేసారు. 1977 వరకు ఆపమని వ్రాసాము.

9-10 a.m. శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఈ ప్రభుత్వ పాలసి చాలా నిస్పృహోయంగా ఉన్నది. కోటిరూపాయలు ఖర్చుపెట్టి వాళ్లు ఏదో చెప్పారు, వేము చేశాము అంటున్నారు. ఈ డిస్‌బాండ్ చేయడం అనేది నిజమైన అవసరాలనుబట్టి కాకుండా ఆఫీసర్ల కన్‌వీనియన్స్ ప్రకారం చేసినది. వాళ్ళకు ఎక్కడైతే కన్‌వీనియంట్‌గా ఉంటుందో అక్కడ ఉంచారు. లేనిచోట్ల డిస్‌బాండ్ చేశారు. ఇప్పుడు స్టేటు గవర్నమెంటు పౌరుషం తెచ్చుకొని పునఃవిచారణ చేసి నిర్ణయం చేసేవరకు ఈ డిస్‌బాండన్‌మెంటు ఆపుతారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అసలు దానిని కన్వే చేయాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్రప్రభుత్వం అయితే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. వాళ్ళను కోరడం జరిగింది. వాళ్లు డెసెషన్ ఇచ్చాక తెలియపరుస్తాను

RE-ORGANISATION OF STATE TRANSPORT-AUTHORITY

116—

*8937 Q.-Smt. J. Eshwari Bai.-Will the Minister for Transport be pleased to state .

whether there is any proposal before the Government to re-organise the State Transport Authority?

The Minister for Transport (Sri Ch. Hanumaiah).—No. Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అక్కడ చాలా అవకతవకలు జరుగుతున్నాయి. రీ ఆర్గనైజేషన్ చేయాలంటే లేదని అంటే ఏమి అర్థముండి ?

శ్రీ సిహెచ్ హనుమయ్య :—రీ ఆర్గనైజేషన్ ఏమీ చేయలేదండి. 14-8-76 లోనే ఆ బోర్డును వేశారు దానికి రెండేళ్ళ కాలం ఉంది. అందుచేత దానిని ఇప్పుడు ఏమీ రీ ఆర్గనైజేషన్ చేయడం లేదు.

Sri A Sriramulu :—According to the Motor Vehicles Act, the Transport Commissioner who is the Chief Executive of the Department is to be the Chairman of the State Transport Authority Since the Police Officer was appointed as a Transport Commissioner to perform the duties and functions of the Quasi-judicial powers Another gentleman is appointed as Chairman who is unconnected With the Department There is imperative need to reorganise the State Transport Authority. Will the Minister consider this or atleast the reorganasation of the State Transport

శ్రీ సిహెచ్. హనుమయ్య :—ఇప్పుడు ఏమీ లేదు పోలీసు డెప్యూటి కమిషనర్ ను ఒకరిని వేశారు ఆయన బాగా పనిచేస్తున్నారు. అంతకు ముందు ఐ.ఎ.ఎస్ వాళ్ళు ఉన్నారు ఇప్పుడు ఐ పి ఎస్. వాళ్ళు ఉన్నారు ఆ బోర్డు చైర్మన్ యింతకు ముందు ఐ.పి.ఎస్. వాళ్లు ఉండడంలేదు కాబట్టి ఐ ఎ ఎస్. వారిలో సీనియర్ మెంబరును దీనిలో చైర్మనుగా వేశాము.

శ్రీ ఎ శ్రీరాములు :—నా ప్రశ్నను మంత్రిగారు అర్థం చేసుకొన్నట్లు లేదు మళ్లీ తెలుగులో చెబుతాను ఆ చైర్మన్ పోస్టుకు క్వాసి జుడిషియల్ పవర్స్ ఉన్నాయి. పోలీసు ఆఫీసరు ఆ క్వాసి జుడిషియల్ పవర్స్ ఎక్సర్ సైజ్ చేసే అవకాశం లేదు. అందుచేత ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మనకు ఎవైలబుల్ గా ఉన్న పోలీసు ఆఫీసరు చాలా ఎఫిషియంట్ గా పని చేస్తున్నా మనం యింకొక ఐ.ఎ ఎస్. ఆఫీసరును తీసుకువచ్చి చైర్మన్ గా పెడుతున్నాము ఇది ఎనామలి ఈ ఎనామలీని సర్దుబాటు చేయడంకోసం ట్రాన్సుపోర్టు చైర్మన్ గా క్వాసి జుడిషియల్ పవర్స్ ఎక్సర్ సైజ్ చేసే అవకాశం ఉన్న వ్యక్తిని తీసుకువచ్చి ఎస్ టి ఎ ను ఎందుకు రీ ఆర్గనైజ్ చేయకూడదు.

శ్రీ సిహెచ్. హనుమయ్య:-ప్రస్తుతం అది ఏమీ లేదు. ఐ.ఎ ఎస్. సీనియర్ ఎవరైనా ఉండవచ్చు. ఐ.ఏ.ఎస్. ఆఫీసరే ఇక్కడ ట్రాన్సుపోర్టు కమీషనరుగా ఉంటే ఆయననే వేశేవాళ్లం. లేనప్పుడు ఇంకొకరిని వేయవచ్చు. దాంట్లో ఇద్దరికి తక్కువ లేకుండా మెంబర్స్‌ను వేయవచ్చు అందువల్ల ఈ ట్రాన్సుపోర్టు కమీషనర్ కూడా దీనిలో మెంబరుగా ఉన్నారు చైర్మన్ గా ఎవరినైనా వేయ డానికి అధికారం ఉంది. 9-20 a.m.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .—ఇప్పుడు ఈ రిటైర్ మెంట్ అయిన వ్యక్తులకే ఎందుకు ఇవ్వవలసి వచ్చింది. అసలు పోలీసు వాళ్లను ఎందుకు వేస్తున్నారు. వేరే వాళ్ళకు ఇచ్చే అవకాశం లేదా ?

శ్రీ సిహెచ్. హనుమయ్య :—రిటైర్ అయిన వాళ్లను ఎవ్వరిని వేయ లేదు.

శ్రీ సి. పీటర్ పాల్ :—రీఆర్గనైజేషన్ అంటే సరైన పద్ధతిలో యీ ప్రోగ్రామ్స్ పెట్టుకొనడంలో కొత్తగా ఏమన్నా మార్పులు తీసుకు వస్తారా అనేది ప్రశ్నలో భావమని నేను భావిస్తున్నాను దానికి ప్రభుత్వం ఏమన్నా చర్య తీసు కొని ఇప్పుడు నడుస్తున్న విధానం కాకుండా యింకా ఎఫెక్టివ్ గా నడవడానికి ఏదన్నా అవకాశం కల్పిస్తారా ?

శ్రీ సిహెచ్ హనుమయ్య .—ఎస్.టి.ఏ. కి సంబంధించినంతవరకు చాలా ఎఫెక్టివ్ గా చాలా బాగా నడుస్తున్నది. దాని మీద ఏమీ రిపోర్టులు లేవు.

శ్రీ ఎ. శ్రీరాములు :— మొన్ననే 6 నెలలు, 9 నెలలు కూడా కాలేదు. ఆ నేషనల్ పర్మిట్స్ కుంభకోణం బ్రహ్మాండంగా అందరకు తెలిసిన విషయమే. అనేకమందిని సస్పెండు చేయడం కేసులు పెట్టడం మంత్రిగారికి తెలియని విషయం కాదు అది ఎందుకు జరిగిందంటే చైర్మన్ వేరు ట్రాన్సుపోర్టు కమీషనర్

వేరుగా ఉండడంవల్ల జరిగింది. కనీసం ఇదైనా దృష్టిలో ఉంచుకొని అలాంటి అవకతవకలు భవిష్యత్తులో జరగకుండా చూడడం కోసం అయినా దీనిని రీఆర్గనైజ్ చేస్తారా ?

శ్రీ సి హెచ్. హనుమయ్య. —దాంట్లో పొరబాటు చేసిన వాళ్లందరి మీద చర్య ను తీసుకున్నారు ఇప్పుడు అటువంటి పొరబాట్లు ఏమాత్రం దాంట్లో జరిగే అవకాశం లేకుండా చూస్తాము.

## New Scheme for the Construction of Houses for the Girijans in A P

117—

*9377 Q.–Sri Nallapareddi Sreenivasul Reddy —Will the Minister for Trible Welfare and Technical Education be pleased to state

(a) whether the State Government have prepared a new scheme to construct houses for the Girijans in Andhra Pradesh,

(b) if so, the details of the scheme; and

(c) when will it be implemented?

The Minister for Tribal Welfare (Sri B Srirama Murthy) — (a) No, Sir.

(b) & (c) Does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) —ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో గిరిజనులకు ఇళ్ళస్థలాలు మాత్రమే ఇస్తున్నారు. ఇంతకుముందు ఒక్కొక్క ఇళ్ళకు వంద రూపాయలు హౌస్ గ్రాంటు ఇచ్చేవాళ్లు. అది కూడా నిలిపివేశారు. ఇళ్ళు పూర్తిగా కట్టడం మానివేస్తే పరిస్థితి యెలా ఉంటుందో పునరాలోచించి ఇళ్ళు కట్టడానికి ఆలోచిస్తారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఇళ్ళు కట్టే స్కీము అమలులో ఉన్నప్పుడు దాదాపు 6,500 ఇళ్ళు కట్టడం జరిగింది. ప్రస్తుతం ఆ స్కీము అమలులో లేదు. అటువంటి స్కీము ఏదైనా వచ్చినప్పుడు కట్టడానికి అభ్యంతరం లేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ఇళ్ళు కట్టే స్కీము లేకపోయినా హౌస్ గ్రాంటు ఇచ్చేదానికైనా స్థలం ఇచ్చిన ప్రతి గిరిజనునికి వంద రూపాయలు గాని 150 రూపాయలు గాని గ్రాంటు ఇచ్చేందుకు నిర్ణయం ఏమన్నా తీసుకుంటారా ?

Sri Battam Sreerama Murthy —The matter is receiving the attention of the Government, about the question of providing houses to the Tribals and the Scheduled Castes

శ్రీ పి శ్రీరామమూర్తి (నాగరికటకం) —హిల్ ట్రయిబ్స్ సవరలు అనే వారిని తీసుకువచ్చి కాలనీస్ కట్టించి, భూములు ఇచ్చి ప్లెయిన్ ఏరియాస్ లోకి తీసుకువస్తున్నారు ఆ ప్రాజెక్టు కేన్సిల్ చేశారా ? లేక కంటిన్యూచేస్తున్నారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి :—నాకు ఏమీ తెలియదు. ఉన్న స్కీము ఒక్కటే హరిజనులకు గాని గిరిజనులకు గాని ఇళ్ళు కట్టి ఇచ్చే స్కీము ఒకటి అమలులో ఉండేది ఆ స్కీము ప్రస్తుతం లేదు. అది అమలులో ఉన్న కాలంలో 6,500 ఇళ్ళు ఎస్. టి. లకు ఇన్క్లూడింగ్ డి. ఎస్ టిస్. కు కట్టడం జరిగింది. ప్రస్తుతం అటువంటి స్కీము ఏమీ లేదు

శ్రీ ఎస్. వెంకటరావు (గోపాలపురం):— ఈ హరిజనులకు కూడా ఎల్ ఐ సి. పద్ధతి మీద ఇళ్ళు కట్టే పద్ధతి ఉండేది. అది రద్దు అయిపోయింది కాబట్టి కొత్తగా హరిజనులకు ఇళ్ళు కట్టించే పద్ధతి ఏమైనా ఆలోచిస్తున్నారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇందుకు ఆన్సర్ చేశాను.

శ్రీ డి. వెంకటేశం :— ఎస్ టి. లకు ఇళ్ళ స్థలాలు తప్ప ఇళ్ళు కట్టే ప్రతిపాదన లేదన్నారు. ఎస్. టి కార్పొరేషను పెట్టాము కదా దానిద్వారా అయినా ఇళ్ళు కట్టే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? ఈ కార్పొరేషను అధికార్ల ఎసెట్సు లయాబిలిటీస్ చూస్తే అధికార్లే యెక్కువ తీసుకున్నారు కాని ఎస్. టి. లకు ఏమి వచ్చేట్లు కనిపించడం లేదు ఈ కార్పొరేషనుద్వారా ఏమైనా కట్టించే ఆలోచన చేస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— లేదండి. ఈ ఎస్ టి. కార్పొరేషనుద్వారా ఎకనమిక్ ఏక్టివిటీస్ మాత్రం సౌకర్యం కలిపించారు. ఇళ్ళు కట్టే స్కీము మాత్రం పైనాన్సు కార్పొరేషను తీసుకోవడం లేదు

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) —ఇళ్ళ స్థలాలు కేటాయించే విషయంలో డెల్టా ఏరియాలో యెక్కువగా పల్లపుభూములు కేటాయించడం జరిగింది. మెరక భూములు అసలు లేనేలేవు పల్లపు భూములలో కొంచెం ఇళ్ళు కట్టుకోడానికి లెవెల్ చేసుకోడానికి ఏమైనా ప్రోవిజన్ కల్పిస్తారా? అలా చేయకపోతే చాలాకాలంగా ఎలాట్ చేసిన ప్లాటులు అలానే నిలిచిపోయినాయి. అది ఏమన్నా కన్సిడర్ చేస్తారా?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఇది ఎస్. టి. లకు సంబంధించిన ప్రశ్న. పల్లపు స్థలాలు అన్న ప్రశ్న దీనిలో ఉత్పన్నం కాదు. ఏమైనా ఆ సమస్యను జనరల్‌గా ఆలోచించవలసినదే.

### Levy of Special Cess on Royalty for Quarrying Minerals

118—

*9445 Q.—Sarvasri D. Shankaraiah and M. Nagi Reddy :—Will the Minister for Excise be pleased to state

(a) whether it is a fact that the Government have levied special cess on Royalty for quarrying minerals in the state;

(b) if so, the rate of levy for minerals quarried from Mines and quarries,

(c) whether it is also a fact that the said cess is intended for the construction of roads and other amenities in the surrounding areas of Mines and quarries,

(d) if so, whether that amount is being utilised for the said proposes,

(e) if, not, the reasons therefor:

(f) whether it is also a fact that the Government proposed to enhance the rate of cess, and

(g) if so, by how much?

The Minister for Excise (Sri V. Purushothama Raddy) –(a) Yes Sir.

(b) 25% of the Royalty,

(c) & (d) Yes Sir.

(e) Does not arise.

(f) & (g) The matter is under consideration of Government.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— టన్నుకు పావలా చొప్పున ఆయా ప్రాంతాలలో ఉండేటువంటి పంచాయితీలు క్వారీలు, మైన్సు ఉన్న ప్రాంతాలలో రోడ్లు తదితరాలు బాగుచేయడానికి వసూలు చేస్తున్నారు. మా పంచాయితీ నడికుడిలోనే రోజుకు 150 రూ లు వసూలు చేస్తున్నారు. అలా సంవత్సరానికి 50, 60 వేలు అవుతుంది. ఇంతవరకు ఒక్క నయాపైసా కూడా ఖర్చుపెట్టలేదు అలాంటివి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. లక్షలు, కోట్లు వసూలు చేసారు. ఒక పైస ఖర్చుపెట్ట లేదు. అది మంత్రిగారు కూడా అంగీకరిస్తున్నారు. కాబట్టి ఇది ఆలోచిస్తున్నాము, దాని సంగతి ఏమి చేయాలి అవికాకుండా ఈ డబ్బును పాతదానిలో నుంచి కొంత తీసి, ఇప్పుడు వచ్చేదానితోను ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? దానితో ఆ ప్రాంతాలలోని రోడ్లు బాగుచేయడానికి పూనుకుంటుందా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— ఈ సెస్సు రెండు రకాలు. మేజరు మినరల్సు మీద వచ్చేది ప్రభుత్వానికి వస్తుంది. ఇక్కడనుంచి చేస్తాము మైనర్ మినరల్స్ మీద వచ్చేది సమితిలకు వాటికి వస్తుంది అది పంచాయితి మినిష్టరుకు వ్రాయండి.

శ్రీ ఎమ్ నాగిరెడ్డి — మేజర్, మైనర్ మినరల్సులో కూడా పావలా చొప్పున వసూలు చేసేది ఆ ప్రాంతాలలో ఖర్చు పెట్టాలని ఉంది. చెరకు ప్రాంతాలలో ఆ సెస్సునుండి రోడ్లు ఎలా వేయాలో అలాగే ఈ మినరల్సు మీద వసూలు చేసినచోట ఆయా ప్రాంతాలలో రోడ్సు వేయాలని ఉంది. మంత్రిగారు సి. కి జవాబిస్తూ చెప్పారు దానిని ఒక్క పైసా ఖర్చుపెట్టలేదు. మైనర్ మినరల్స్ మీద వచ్చేది మొన్న వచ్చిన బిల్లు ప్రకారం సమితులకు పోతుంది. అంతకుముందు ప్రభుత్వమే ఆ రాయల్టీ అంతా కూడా తీసుకుంటోంది. మొన్న పంచాయితి బిల్లులో ఉన్నది అది ఇంతవరకు ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు అది. అందువల్ల మేజర్ మినరల్, మైనర్ మినరల్ అయినప్పటికి రోడ్లకొరకు వసూలు చేసేటువంటిది ఆ ప్రాంతాలలో రోడ్లు వేయడానికి ఉపయోగించాలి, ఆ క్వారీలకు వచ్చే వెహికిల్సు అన్నీ రోడ్లు పాడచేస్తున్నాయి. తారు రోడ్లు వేస్తేతప్ప పని జరగదు. అందుచేత ఇది దృష్టిలో పెట్టుకొని కొంత మొత్తం అయినా ఆ ప్రాంతాలలో, పరిసరాలలో ఖర్చుపెడుతారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— ఇప్పటికి 40 లక్షల రూపాయలు వస్తే 40 లక్షల స్కీమ్సు వేరువేరుగా తీసుకున్నాము. 1976-77 లో తీసుకున్నాము. 1977-78 లో కూడా తీసుకున్నాము

శ్రీ ఎమ్. నాగిరెడ్డి — ఎక్కడ ఉన్నాయి.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— తీసుకున్నాము. లిస్టులో కూడా ఉంది.

శ్రీ యమ్. నాగిరెడ్డి — తీసుకున్నాము అంటే ఎక్కడ ? నల్లగొండలో మీ ఊరు దగ్గర వేశారా లైమ్ స్టోన్ మైన్స్ మాచెర్ల, నడికూడి. పిడుగురాళ్ళలో ఉన్నాయి. ఒక్క రోడ్డు వేశారేమో చెప్పండి రోజూ సెస్సు క్రింద 500 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. But you have not spent even a single pie ఆ వసూలు చేసినది చనుమోలు వెంకట్రావుగారి దగ్గర ఉన్నారా. రోడ్లు ఎవరు వేస్తారు ?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి — రోడ్లు వేయవలసినది ఆర్ అండ్ బి. వారే. మేము 10 రోడ్లు తీసుకున్నాము. మైలారం కాపర్ మైన్స్ రోడ్సు, బండలమట్ట—రామచెర్ల రోడ్డు, డోన్-బేతంచెర్ల రోడ్డు, పోడూరు-రాజంపేట డివిజను, ఎర్రి గుంట్ల—సిమెంటు రోడ్డు, అలగూడి-విఠలాపురం రోడ్డు, గడివిడి-గన్నం రోడ్డు, మహబూబాబాద్—ఎల్లందు రోడ్డు, కాశీపట్నం—సీతారామపురం రోడ్డు, జగయ్య పేట—జయంతిపురం రోడ్డు ఇవి కాకుండా ఇంకా కొన్ని తీసుకోవాలనేది కూడా ఉంది. ఫండ్సు ఆర్ అండ్ బి కి ఇస్తున్నాము మీకు ఏదైనా కావలసి ఉంటే వ్రాయండి. నేను ఇంక్లూడు చేయిస్తాను

శ్రీ యమ్. నాగిరెడ్డి —ఇప్పుడు ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ, విజయవాడ, ఎ సి సి సిమెంటు ఫ్యాక్టరీ, మంగళగిరికి సంబంధించిన మైన్స్ అన్నీ పలనాడు లోనూ అక్కడా ఉన్నాయి ఆ ఏరియాలో రోజుకు 500, 600 రూపాయలు వసూలు చేస్తున్నారు. నేను మంత్రిగారికి కూడా వ్రాయడం జరిగింది. అందులో ఫలానా ఫలానా రోడ్లు అని చెప్పడం కూడా జరిగింది. కాబట్టి ఆ లెటర్ లో చెప్పిన రోడ్లకు ఇప్పుడు శాంక్షను చేస్తారా.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— నేను చెప్పాను కదా, ఒక లెటరు మీరు వ్రాసి పంపించండి

శ్రీ యమ్. నాగిరెడ్డి :— నేను వ్రాశానండి.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి — మీరు వ్రాసి పంపించండి. అది ఎక్కడో పోయింది

శ్రీ యమ్ నాగిరెడ్డి —పోయింది అంటున్నారు మీ స్వంత సంతకముతో ఎకనాలెడ్జ్ మెంటు కూడా వచ్చింది.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి — మీరు ఎప్పుడో వ్రాసినది కాదు ఇప్పుడు వ్రాసి పంపించండి నేను ఇంక్లూడు చేయిస్తాను.

OPENING OF MORE REGULATED MARKETS IN THE STATE

119—

* 8867 Q.—Smt J. Eshwari Bai :—Will the Minister for Harijan Welfare and Marketing be pleased to state •

(a) whether there are any proposals before the Government to open more regulated markets in the State ; and

(b) if so, where these new markets are to opened ?

The Minister for Harijan Welfare and Marketing (Sri P. Mahendra Nath) :—(a) Yes.

(b) As per policy decision of the Government one Agricultural Market Committee for each taluk is being constituted.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—'బి' కి సమాధానం సరిగా వినిపించలేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ —ప్రభుత్వ స్థాయిలో ప్రతి తాలూకాకు కనీసం ఒక మార్కెటింగు కమిటీ అయినా పెట్టాలని సెమినారు వారు రికమండేషను పంపారు. దానిని ప్రభుత్వము అంగీకరించింది. ఆ ప్రకారం 180 తాలూకాలను కవరు చేస్తూ 196 కమిటీలు ఏర్పడ్డాయి. మొత్తము 460 కేంద్రాలను నోట్ చేయడం జరిగింది.

Smt J Eswari Bai :—What is the expenditure involved in this.

శ్రీ పి మహేంద్రనాథ్ —దీనికి ప్రత్యేకంగా గవర్నమెంటు పక్షాన ఖర్చు అన్నది ఏమీ ఉండదు. మార్కెటింగు కమిటీలు ఆయా ప్రాంతాల్లో కలక్టు చేసే దాని ద్వారా ఈ కమిటీల నిర్వహణ జరుగుతూ ఉంటుంది.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) : — రైతులు తమ ఉత్పత్తులను తీసుకు వెళ్ళి ఆక్షను ద్వారా అమ్ముతున్నారు. అది కానప్పుడు తిరిగి వెనక్కి తీసుకు వెళ్ళకుండా ఉత్పత్తులను భద్రపరచడానికి గిడ్డంగులు కావాలి Will you give top priority to the construction of godowns so that the ryots store their grains in the godowns

శ్రీ పి మహేంద్రనాథ్ .—గోదాముల నిర్మాణానికి పెద్ద ఎత్తున కార్యక్రమము తీసుకున్నాము. ప్రతి రెండు జిల్లాలకు ఒక అసిస్టెంటు ఇంజనీరును వేసి ఈ కార్యక్రమాలు తొందరగా జరిపేటట్లు చేస్తాము

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—ఉత్పత్తి ఎంత ప్రాధాన్యమో మార్కెటింగు కూడా అంతే రైతులు తాము పండించే పంటకు సరైన మార్కెటింగు సౌకర్యములు లేక నష్టపోతున్నారు. ఈ మార్కెటింగు కమిటీలు వాటికి వచ్చే సెస్సు ద్వారానే నిర్వహింపబడుతున్నాయి కాని ప్రభుత్వం ద్వారా ఏమీ సహాయం అందడం లేదు అందుచేత ప్రభుత్వం వారు వెంటనే గ్రాంటులు ఇచ్చి ఈ మార్కెటింగు సౌకర్యాలు విరివిగా చేస్తారా.

శ్రీ పి. మహేంద్రనాథ్ —ఇస్తామండి ఈ ఎస్. ఎఫ్. డి. సన్నకారు రైతుల సంస్థలు ఉన్నచోట్ల మార్కెటు కమిటీలను అభివృద్ధి చేయడానికి ఒక్కొక్క కమిటీకి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. అందుకు కేంద్రప్రభుత్వము వారు పెద్ద ప్రాజెక్టుల క్రింద ఆ ప్రాంతాల్లో కొన్ని మార్కెట్లకు అదనపు నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుంది

శ్రీ సి.హెచ్ పరశురామనాయుడు :—ఈ ఎస్.ఎఫ్.డి. నుండి ఒక లక్ష రూపాయలు ఇస్తున్నామని చెప్పారు ఒక లక్ష చాలదు మొత్తము రైతు పండించే పంటలు అన్నీ కూడా లిస్టులలో చేర్చారు మరి ఇంత పంటకు అవసరమయ్యే మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు కావాలంటే లక్ష కాదు కదా పది లక్షలు అయినా చాలదు. మొత్తము 224 తాలూకాలు కాబోలు ఉన్నాయి. తాలూకాకు 10 లక్షల చొప్పున 20,30 కోట్ల కన్నా ఎక్కువ అవదు. అందుచేత మొత్తము 20 కోట్ల రూపాయలు అయినా రాష్ట్రప్రభుత్వం దీనికి ఇవ్వాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ —ప్రస్తుతానికి ఈ కమిటీల ఖర్చులు మాత్రమే ప్రభుత్వం భరిస్తుంది. బడ్జెటులో ప్రత్యేకంగా దీనికి ఒక కేటాయింపు అనేది ఇంతవరకు జరగలేదు

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :—ఈ రెగ్యులేటెడు మార్కెట్లు ఉన్నచోట్ల ప్రైవేటు మార్కెట్టు ఉండేటటువంటి దానికి అవకాశం ఉందా? గుడివాడ

మార్కెటు కమిటీ ఏరియాలో గుడ్లవల్లేరులో ఒక పశువుల సంత ప్రైవేటుగా నడపబడడం దానికి లక్షలాది రూపాయలు ప్రతి సంవత్సరము సంపాదించుకోవడం జరుగుతూ ఉంది దానిని ఎట్లా అనుమతిస్తున్నారని నేను అడుగుతున్నాను

శ్రీ పి మహేంద్రనాథ్ —వీటిని రేగ్యులేటెడు మార్కెటు ప్రకటించిన తరువాత ఆ ప్రాంతములో వ్యవసాయోత్పత్తులకు గాని పశువుల మార్కెటుగాని ప్రైవేటుగా నడపడానికి వీలులేదు అటువంటి ఇన్‌ఫర్‌మేషన్ ఏదైనా ఉంటే చర్య తీసుకుంటాము

శ్రీ కె రామనాథం .—గుడ్లవల్లేరులో ఇన్ని సంవత్సరాలుగా ఉన్నదనే టటువంటిది మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇంతవరకు మీ దృష్టికి రాలేదా అని అడుగుతున్నాను

శ్రీ పి మహేంద్రనాథ్ —గ్రామపంచాయతీలు కొన్ని ప్రాంతాల్లో అటువంటి మార్కెట్లు నిర్వహిస్తున్నాయి. మరి ఇప్పుడు మీరు చెప్పారు కనుక దీనిని విచారించి నిజముగా అది ప్రైవేటు మార్కెటు అయితే దాని స్థానములో ఒక క్రమబద్ధమైన మార్కెటు రావడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ జె దామోదరరావు .—ఈ మార్కెటు కమిటీలు ఒక ముసుగులో ఉన్నాయి. ఈ కమిటీలకు సభ్యులను నామినేట్ చేయడం జరుగుతుంది. వీటిలో ఎక్కువ మంది సాహుకారులే ఉంటారు. రైతుల రిప్రజంటేషను అంత ఉండదు. ఇక్కడ ఉన్న ఏజన్సీలు రైతు నుంచి తీసుకున్న పంటలకు డబ్బుసరిగా ఇవ్వకుండా తమ కమిషను మాత్రము తీసుకుంటారు. 15 రోజుల తరువాత రమ్మంటూ ఉంటారు. వారు ఎన్ని అక్రమాలు చేసినా మార్కెటింగు కమిటీ చూస్తూ ఊరుకుంటుంది. అటువంటి కమిటీల మీద ప్రభుత్వము ఏమైనా చర్యలు తీసుకుంటుందా

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అటువంటి విషయాలు ఏమయినా తెలియపరిస్తే తప్పక చర్య తీసుకుంటాము

శ్రీ పి శ్రీరామమూర్తి —ఇప్పుడు రైతులు వారి పంటలు స్టోరుచేసినందు వల్ల వారికి అప్పులు ఇవ్వడం లేదు. రైతులు మార్కెటింగు విషయంలో కమిటీలవద్దకు వెళ్ళకుండానే మధ్యవర్తుల జోక్యమువల్ల పంట విషయంలో తగిన రేటు రాక నష్టపోతున్నారు ఈ స్టోరు చేసిన పంటల మీద ప్రభుత్వం ఏమయినా అప్పులు ఇచ్చే అవకాశం ఏర్పాటుచేస్తారా? ఇప్పుడు ఈ కమిటీలు ఏ రకంగా ఫైనాన్సు చేస్తాయి.

శ్రీ పి. మహేంద్ర నాథ్ :— దీనిని సెమినార్‌లో చర్చించడం జరిగింది. కమిటీలు గోడాములలో పంటను నిలవచేసి ఆ పైన రైతులకు ఎడ్వాన్సు ఇచ్చే 9-30 a.m. ఏర్పాటు చేయాలన్నారు దాని ప్రకారం మన పక్షము సవరించడానికి ప్రయత్నిస్తున్నాము

శ్రీమతి జె ఈశ్వరీబాయి .—ఒకలక్ష రూపాయలు యిస్తున్నాము అంటే-వారికి యార్డ్సు లేవు. స్థలం లేదు గొడౌన్స్ లేవు అనే సంగతి మనకు తెలుసు. లక్ష రూపాలలో స్థలం రావడం లేదు బొత్తిగా అన్‌డెవలప్‌డ్ ఏరియాను ఉన్నాయి. వాటిని డెవలప్ చేయడానికి ఎందుకు డబ్బు కేటాయించకూడదు ?

సరుకు ఎప్పుడైతే అక్కడకు వస్తుందో హౌసులో యింటిమేషన్ యివ్వాలి ఇతర స్టేట్స్‌కు మనకు what is the difference in collection? ఇవన్నీ వివరాలు యివ్వమని చెప్పాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ —ఎక్కడైతే ఆర్థిక స్థోమతు లేని మార్కెట్స్ ఉన్నాయో వారికి కేంద్ర మార్కెట్ నుంచి నిధులు యిచ్చి డెవలప్ చేస్తున్నాం. వారు కూడ మార్కెటింగ్ కమిటి అడ్వయిజరి బోర్డు సభ్యులు. కనుక కొన్ని రాష్ట్రాలు తిరిగి వచ్చారు. ప్రభుత్వానికి ఆ సిఫార్సులు వచ్చిన తరువాత రాష్ట్ర స్థాయిలో స్టాట్యుటరి బోర్డు నిర్మాణం చేసి యితర రాష్ట్రాలలో ఉన్న వసతులు ఈ వ్యవసాయదారులకు అందించాలని అనుకొన్నాము. కొద్ది కాలంలో సవరించబడిన బిల్లు వస్తుంది అప్పుడు చూద్దాము.

RECOGNITION OF DEVERKONDA TALUK AS DROUGHT PRONE AREA

120—

* 9122 Q —Sri B Rama Sarma :—Will the Minister for Rural Development be pleased to state

(a) whether it is a fact that the Central Government has recognised Deverkonda taluk, Nalgonda distict, as drought Prone area and allocated funds ,

(b) if so, the amount spent towards various schemes in that taluk during the years 1975 and 1976 , and

(c) whether it is also a fact that the local M.L A. of the area where D P A D scheme is being implemented is not represented in that commit ?

The Minister for Rural Development (Sri P. Seshavatharam) —

(a) Yes, Sir.

(b) (Rs in lakhs)

| | Sector | Amount spent during 1975-76 | 1976-77 (upto Feb. 1976) |
|---|---|---|---|
| | (1) | (2) | (3) |
| 1. | Soil Conservation. | 0 397 | 1 650 |
| 2. | Agriculture | 0 312 | 0 429 |
| 3. | Irrigation | 0 887 | 5 523 |
| 4. | Animal Husbandry and Dairy | 0 479 | 1.834 |
| 5. | Forestry. | 0 54 | 0.990 |
| 6. | Other Sectors | 0.506 | — |
| 7. | Project Estt. | 0.919 | 0 721 |
| | Total : | 4 040 | 11.147 |

(c) Yes

శ్రీ బి. రామశర్మ :—1975-76 లో రు. 4,40,000 ఖర్చు పెట్టారు అన్నారు. ఇందులో యిరిగేషనుకు రు 85 వేలు పెట్టారు. శాశ్వత కరువు నివారణకు యిచ్చిన ఫండ్సు గదా? ఇరిగేషను పర్పసు కోసం ఎక్కువ మొత్తం కేటాయించడం లేదు. ఈ కార్యక్రమాలు ఎక్కడెక్కడ చేయాలో సలహా యివ్వడానికి ఆ ప్రాంతంలో ఉన్న ఎమ్.ఎల్.ఎ. లకు ఎందుకు స్థానం యివ్వలేదు. కారణం ఏమిటి ?

శ్రీ పి. శేషావతారం. —1975-76 సంవత్సరం గురించి అడిగారు 1976-77 సంవత్సరానికి రు. 5,52,000 ఖర్చు పెట్టారు. ఇరిగేషనుకు సంబంధించి ప్రాతినిధ్యం విషయం చెప్పారు ఆ ప్రపోజల్ మా దగ్గరకు వస్తుంది. ఇంతవరకు రాలేదు.

Question No. 640 (*7245) Postponed from 29-7-76.

Allotment of Funds to the Central University at Hyderabad.

శ్రీ వి. శ్రీకృష్ణ —సెంట్రల్ యూనివర్సిటి హైదరాబాదులో లొకేట్ అయింది. ఏమి జరుగుతున్నదో వర్సిటీ చేసి యినుఫర్మేషను యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి యున్నది. గవర్నమెంటు ప్లాన్సు ఏమిటి? ఏ ఏ సబ్జక్టు రాబోతున్నాయి ?

Sir M. V Krishna Rao. —No information from Contral Govt. till now, Sir.

Sri M. Nagi Reddy —Let it be postponed.

Mr. Speaker —No postponment again. You must understand the question The question is whether the Central Univerisity at Hyderabad has prepared a Budgetary programme for 75-76 for Rs 2 crores, etc

శ్రీ వి. శ్రీకృష్ణ —సెంట్రల్ యూనివర్సిటి కాబట్టి స్టేట్ గవర్నమెంటుకు నేను రిప్లయి యివ్వవలసిన అవసరం లేదనే చెప్పినది అబ్జక్షనబుల్. సెంట్రల్ యూనివర్సిటి యిక్కడ ఉంటే మనం అసిస్టెన్స్ యివ్వాలి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ యివ్వాలి అన్నప్పుడు యిన్‌ఫర్మేషను ఏమి యున్నది. ప్లాను ఏమిటి అని తెలుసుకోడానికి ఎందుకు వీలు లేదు ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—సెంట్రల్ గవర్నమెంటుకు అడ్రసు చేసి అడిగాము. వారు యినుఫర్మేషను యివ్వడం లేదు. పార్లమెంటుకు డైరక్టుగా సంబంధం వున్నది గాని అసెంబ్లీకి కాదు అని చెపుతున్నారు. కరెస్పాండెన్సు జరుగుతున్నది. వచ్చిన తరువాత ఏమి వచ్చినది చెపుతాము

శ్రీ వంకా సత్యనారాయణ :—మన అసెంబ్లీకి ఉన్న అధికారాన్ని క్వశ్చను చేయడం కనబడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటి అయినప్పటికి మన హైదరాబాదులో ఉన్నప్పుడు స్థలం, నీళ్లు, బిల్డింగు ఏర్పాటు చేసినాము. 6 పాయింటు ఫార్ములాలో వచ్చిన ప్రోగ్రామ్ కనుక రాష్ట్ర అసెంబ్లీకి కాదు. పార్లమెంటుకు సమాధానం యిస్తాము అనేది టేబుల్ మీద పెట్టవలసిన అవసరం

లేదు కంకరెంట్ సబ్జక్టు కనుక రాష్ట్ర ప్రభుత్వానికి సమాధానం చెప్పాలి అని మన శాసన సభలో తీర్మానం చేయవలసి వస్తుంది ఇక్కడ ప్రిన్సిపాల్‌ను అడగ వచ్చు గదా ?

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Theft of Water mark Answers Papers in the Intermediate Board

120—A

S.N.Q.No. 9591-B Sarvasri Vanka Satyanarayana and M. Nag Reddy.—Will the Minister for Education be pleased to state

a) whether it is a fact that (Thirty five) reams of Water Mark Answer papers are stolen from the Board of Intermediate Exam.

b) if so, when they were stolen and the pesons responsible for this;

(c) Whether the Secretary, Board of Intermediate Education was asked to go on leave prior to the missing of the said papers;

(d) whether a Police Complaint was given in this regard; and

(e) If so, the result of the investigation ?

Sri M V Krishna Rao —

(a) 76 reams of ordinary white paper were found missing from the Branch Office of Board of Intermediate Education at Ramkote.

(b) The shortage was first noticed on 19-12-1976 and therefore the theft should have taken place prior to that date Responsibility will be fixed after the investigation by the Police is completed and report is received.

(c) The former Secretary Board of Intermediate Education proceeded on earned leave from 18-10-1976 A N. i.e 2 moth prior to the detection of the theft.

(d) & (e) Yes, Sir The matter is still under investigation by the Police.

శ్రీ వంకా సత్యనారాయణ :—35 రీములు కాదు. 76 రీమ్సు వైట్ పేపర్ అంటున్నారు. నా క్వశ్చన్‌లో యున్నది వాటర్ మార్క్ పేపర్ అని. ఆన్సర్ బుక్సు. ఆన్సర్స్ వ్రాసే పేపర్స్ వీటివల్ల యింటర్‌మీడియేట్ బోర్డులో దొంగతనం జరుగుతున్నది ఆన్సర్స్ వ్రాసి అందులో పెట్టి అసలు పేపర్స్ తీసి వేస్తారు. ఇంత వైట్ పేపర్ అని చెప్పిన ఆఫీసర్ ఎవరు? వారి మీద యాక్షను తీసుకుంటారా లేదా? దొంగతనంగా జరిగింది కనుక స్టోర్స్ యిన్‌చార్జి ఎవరు? అతనిని సస్పెన్షను చేశారా ? అతని నుంచి ఎక్స్‌ప్లనేషను కాల్‌ఫర్ చేశారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు — పోయినవి ఆన్సర్ బుక్స్ కావు, తెల్ల కాగితం మాత్రమే పోయింది. 76 రీములు పోయింది. సెక్రటరి, ఇంటర్మీడియట్ బోర్డు లీవ్ లో పోవడం వల్ల డిప్యూటీ సెక్రటరి సోమేశ్వరరావు అనే ఆయన ఇన్‌చార్జిగా ఉన్నారు. పోలీసు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నది. ఇంకా పూర్తి కాలేదు నిన్న కూడా అడిగాను ఇన్‌క్వైరీ యెంతవరకు వచ్చిందని. తొందరలోనే రిపోర్టు పంపుతామని వారు అన్నారు యెవరు బాధ్యులో తేలిన వారిపై చర్య తీసుకుంటాము. 9-40 a.m.

శ్రీ ఎం. నాగిరెడ్డి — తెల్ల కాగితమే. ఆన్సర్ బుక్స్ కావన్నారు. అది తప్పు సమాధానం అనేది అట్లా ఉంచండి. తెల్ల కాగితం అనుకున్నా అది ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉపయోగించే పేపరు దానిపై వేరే వ్రాసి ఆన్సర్ బుక్స్‌లో చేర్చినట్లయితే 90 శాతం మార్కులైనా వస్తాయి. అటువంటి అవకాశము ఉందా లేదా? సెక్రటరీని సెలవు మీద వెళ్ళవలసిందిగా ఆయనను వత్తిడి చేసారా? ఈ విధంగా ఆన్సర్ బుక్స్ తీసివేయడానికే ఆయనను సెలవు మీద వెళ్ళవలసిందిగా వత్తిడి చేసినట్లు అనుకోవచ్చునా? ఆయన సెలవు మీద వెళ్ళిన తరువాతనే ఇది జరిగింది కనుక —

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు — తెల్ల కాగితం నుండి ఆన్సర్ బుక్స్ తయారు చేస్తారు. ఆన్సర్ బుక్స్ పోలేదు. ఆ కాగితాన్ని ప్రెస్‌కు పంపి దానిపై ప్రింటింగ్ వగైరా చేసిన తరువాతనే ఆన్సర్ బుక్స్ అవుతాయి. ఇప్పుడు పోయింది తెల్లకాగితం. దీనిని ఆన్సర్ బుక్స్ అనడానికి లేదు సెక్రటరీ సెలవు మీద వెళ్ళాడు ఇన్‌చార్జి సెక్రటరీ ఉన్నారు కదా. ఎవరు బాధ్యులో నిర్ణయం చేయాలి తప్ప కంపల్సరీగా ఎవరినీ లీవ్‌లో పంపలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఆ కాగితంతోనే ఆన్సర్ బుక్స్ చేస్తారని అన్నారు. ఆ విధంగా ప్రింటింగు బైటనే చేస్తారు. అదేమీ పెద్ద విషయం కాదు. అదేమీ స్పెషల్ ప్రింటింగు కాదు. ఇంగ్లండులోనో అమెరికాలోనో జరిగేది కాదు. ఇట్లా తయారైన ఆన్సర్ బుక్స్ తీసుకువెళ్ళి రీప్లేస్ చేస్తారు. ఎన్ని మార్కులైనా వస్తాయి. పెద్ద ఆఫీసర్లు ఈ పని చేయించారు అక్కడ స్టోర్స్ ఇన్‌చార్జి ఉన్న వారిని ఎందుకు సస్పెండు చేయలేదు. దొంగతనం జరుగుతుంటే చూస్తూ ఊరుకుని ఆన్సర్ బుక్స్ మార్చిన తరువాత చర్య తీసుకుంటారా? ఇంత సీరియస్ నేచర్ ఉన్న దానిని ఇట్లా ఎందుకు ఊరుకున్నారు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— పోలీసు ఇంక్వైరీ జరుగుతోంది. డిపార్టుమెంటల్ ఇంక్వైరీ కూడా చేయిస్తాం. పోలీసు ఇంక్వైరీ డిటైల్స్ మాకు రాలేదు. బాధ్యులెవరో తేలిన తరువాత చర్య తీసుకుంటాము

శ్రీ వి. శ్రీకృష్ణ :— అటువంటి ఇంక్వైరీలు జరిగేటప్పుడు స్టోర్స్ ఇన్‌చార్జిని సస్పెన్షన్‌లో పెట్టాలి వారు ఇంక్వైరీని హుష్ చేయకుండా అది అవసరము. అవసరమైతే స్పెషల్ బ్రాంచి సి. ఐ. డి. చేత ఇంక్వైరీ చేయించాలి. ఈ రెండు పనులు చేస్తే కొంచెం డిటెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయిస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—కావాలంటే స్పెషల్ బ్రాంచ్‌కి రిఫర్ చేస్తాం. ఎవరు బాధ్యులనేది తేలాలి, తేలిన తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది.

Sri A. Sriramulu.—Sir, there is virtually anarchy in the Intermediate Board. Otherwise, I do not know why the Minister is taking it so lightly on the los of 76 reams of Paper I want to know as to what exactly is the procedure that is being adop'ed there for maintenance of stores and its control ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు —బ్రాంచి ఆఫీసు అది. అక్కడ ఒకహాలులో స్టాక్ చేశారు. ఒకరిని ఇన్‌చార్జి పెట్టారు. దొంగలు వచ్చి తీసుకుపోయారని రిపోర్టు ఒక వెంటిలేటర్ ఉంది. వెంటిలేటర్ వరకు కాగితాలు వేసి ఉంచారు. అక్కడ నుంచి పోయాయని చెబుతున్నారు. ఆ విధంగా కూడా అవకాశం ఉందని పోలీసులు కూడా అన్నారు. ఏమైనా ఫరదర్ ఇన్వెస్టిగేషన్ అవుతోంది. తరువాత చర్య తీసుకుంటాము.

శ్రీ ఎ. శ్రీరాములు —నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

Is there any procedure prescribed for maintenance and control of Stores? Somebody must be made responsible for this Who was in charge of the Stores?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—బాధ్యత లేకుండా ఎందుకుంటుంది ? స్టోర్స్ చూసేవారుంటారు. ఆపైన డిప్యూటీ సెక్రటరీ, సెక్రటరీ ఇన్‌చార్జి అందరూ ఉంటారు. ప్రొసీజర్ ప్రకారం జరుగుతుంది

శ్రీ ఎ. శ్రీరాములు :- మేము ప్రొసీజర్ ఏమిటని అడిగినప్పుడు అదేమిటో తెలిస్తే చెప్పాలి. లేకపోతే తెలుసుకొని చెబుతానని చెప్పవచ్చు గవర్నమెంటు స్టోర్స్ మెయిన్‌టెయిన్ చేసేటప్పుడు డిఫినిట్ ప్రొసీజర్ ఉంది. వివిధ స్థాయిలలో రెస్పాన్సిబిలిటీ ఉంటుంది.

Was there any precedure prescribed for maintenance of Stores? How exactly the Stores is maintained and controlled is my specifie question and that should be answered. It may be in respect of the white papers today and tomorrow it may on some other thing.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—ప్రొసీజరు వివరాలు నావద్ద లేవు. ప్రొసీజరు ఏమిటో తెలుసుకుంటాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—వెంటిలేటరు వరకు కాగితాలు పరచి ఉంచారు; అక్కడనుంచి దొంగ తీసుకుపోవడానికి అవకాశం ఉంటుందని మంత్రి గారు అంటున్నారు. బైటకు తీసుకుపోవడం కోసమే వెంటిలేటరువరకు పరచి ఉంచారు దొంగతనం జరిగేట్లు చేయడానికే ఈ రకంగా చేసారు. కనుక వారిపై చర్య తీసుకున్నారా ? ఆ కాగితంలో ఆన్సర్ పుస్తకాలు బైట ప్రింటు చేయించి వేలకొలది రూపాయలు సంపాదించుకోడానికి చేసిన ప్లాన్ అది. వారిని డిఫెండ్ చేయడానికి లేదు. పట్టుకుంటే దొంగ కరుస్తాడని అన్నట్లు ఉంది మంత్రి

గారు చెప్పే మాట. ఇది పట్టి కాగితాల దొంగతనం కాదు. ఆన్సర్ బుక్స్ ప్రింటుచేసి అమ్ముకునే ప్రయత్నం. ఈ ప్రయత్నాన్ని అరికట్టడానికి ఏమిచేసారు? ఈ విషయం ఎసిబి రిఫర్ చేసి చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు —శ్రీ కృష్ణగారు చెప్పిన దానిని నేను ఇదివరకే అంగీకరించాను. పూర్తి ఇన్వెస్టిగేషను జరిగిన తరువాత బాధ్యులెవరైనప్పటికి వారిపై చర్య తీసుకోడానికి వెనుకాడేది లేదు.

## Accrual of one and half crore Rupees relating to Examination fees in the Board of Intermediate Examination

120—B

S N Q. No 9591-C Sarvasri Vanka Satyanarayana and M. Nagi Reddy:—Will the Minister for Education be pleased to state

a. Whether it is a fact that a huge sum of about one and half crores has accured in the Board of Intermediate relating to Examination fees;

b. Whether the said amount has been deposited in a Nationalised Bank;

c. When was the said amount deposited in the Bank and for what period;

d. Whether the Government propose to withdraw this amount and deposit the same in a Private Bank; and

e. If so, the reasons therefor?

Sri M. V. Krishna Rao·—(a) A sum of Rs. 1,40,31,195.56 P is in the credit of Board of Intermediate Education as on 25-3-1977.

b. Yes, Sir.

c. A statement is placed on the table of the House.

d. No, Sir.

e. Does not arise

(c) SHORT TERM DEPOSITS

1. Rs. 35 lakhs were deposited with the State Bank of Hyderabad on 22-7-1974 for a period of two years. On maturity i.e. on 22 7-1976 the deposit was renewed on 22-7-1976 and 22-1-1977. The principal and interest amounting to Rs. 36,05,000 was renewed for a further period of 91 days.

2. Rs. 47 lakhs were deposited with State Bank of India, Hyderabad on 22-8-1976 for a period six months. On maturity i.e. on 22-1-1977 the deposit consisting of principal and interest amounting to Rs. 48,41,800/- was renewed for a further period of 91 days with the above amount.

3. Rs. 4 lakhs were deposited with the State Bank of Hyderabad on 22-8-1976 for a period of six months. On maturity i.e. 22-1-1977 ths deposit consisting of principal and interest amounting to Rs. 4,12,000 was renewed for a further period of 91 days.

4. Rs. 6 lakhs were deposited with the State Bank of Hyderabad Hyderabad, on 31.8.1976 for a period of six months. On maturity i. e. on 1.3.1977, the deposit consisting of principal and interest amounting to Rs. 6,18,000 was renewed for a period of 91 days.

SAVINGS BANK AND CURRENT ACCOUNTS

5. A sum of Rs. 35,93,397-16 is in the Saving Bank Account of the State Bank of India, Hyderabad as on 25-3-1977.

6. A sum of Rs. 569-07 is in the current account of State Bank of India, Hyderabad as on 25-3-1977

7. A sum of Rs 9,51,406-40 is in the Savings Bank Account of the State Bank of Hyderabad, Hyderabad as on 25-3-1977.

8. A sum of Rs 9,822 93 is in the Current Account of State Bank of Hyderabad, Hyderabad as on 25-3-1977.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఈ మొత్తం ఎప్పుడు ఎక్యుములేట్ ఐనది? టెంపరరీ డిపాజిట్‌గా ప్రతి మూడు నెలలకు రిన్యూ చేస్తున్నారు. ఒకే బ్యాంకులో ఉంచారా లేక వేర్వేరు బ్యాంకులలో ఉంచారా? జాతీయం చేసిన బ్యాంకులలోనే ఉంచుతారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:—ఇప్పుడున్న ఎకౌంట్ స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోను మాత్రమే ఉంది. మరొక చోట లేదు ఇంటర్మీడియటు బోర్డు సమావేశం అవుతున్నది. ఈ డబ్బును ఏ విధంగా డిపాజిటు చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోడానికి ఇంటర్మీడియటు బోర్డు సమావేశంలో నిర్ణయం చేస్తారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—బల్లపై ఉన్న సమాచారం ప్రకారం దాదాపు ఒకటిన్నర కోట్ల రూపాయలు 91 రోజులకే డిపాజిటులో ఉంచి మూడు నెలలైన తరువాత రిన్యూ చేసుకుంటూవస్తున్నారు. ఇంకా ఎక్కువ కాలానికి డిపాజిటులో పెట్టినట్లయితే ఇంకా ఎక్కువ వడ్డీ వస్తుందికదా అట్లా చేయకుండా తక్కువ వడ్డీ వచ్చేట్లు ఎందుకు చేస్తున్నారు? డి-కి చెప్పిన సమాధానం వినపడలేదు. ఆ డబ్బును తీసి వేరే ఇంటరెస్టెడ్ బాంకులలో వేయాలని చూస్తున్నట్లు వింటున్నాం. అది వాస్తవమా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:—ఇంటర్మీడియటు బోర్డుకు విద్యా భవనం అని కట్టాలని శంకుస్థాపన చేసారు. డబ్బు డ్రా చేయవలసి ఉంటుందని మూడు నెలలకే డిపాజిటు చేసారు. ఎగ్జామినేషను ఫీజు మొన్ననే కట్టారు. ఈ డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిటు క్రింద ఎంత కాలానికి వేయాలో బోర్డు మీట్ అయి నిర్ణయం చేస్తారు.

9-50 a.m. శ్రీ వి. శ్రీకృష్ణ:—ఇప్పుడు ఆ బిల్డింగు ఖరీదు 30 లక్షల రూపాయలు. [illegible] కోటి నలభై లక్షల రూపాయలు ఉంది. ఆ 30 లక్షలకోసం కోటి నలభై లక్షలు షార్టుటరమ్ డిపాజిట్‌లో వేయనక్కరలేదు. దీనివి ఇంత కాలం పొడిగించనక్కరలేదు. ఆ 30 లక్షలు, ఇంకా కావాలంటే ఇంకో పది లక్షలు

అట్టేపెట్టుకొని మిగతాది లాంగ్ టరమ్ డిపాజిట్‌గా వేయవచ్చు. ఇది షార్టు టరమ్‌గా ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు ఇప్పటికైనా నేషనలైజ్డ్ బ్యాంకులో వేస్తారని గ్యారంటీ ఇస్తారా ?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు —ఈ డబ్బు అంతా చాలకాలంగా ఉన్నటువంటి డబ్బు కాదండి. ఇప్పుడు దీంట్లో మొన్న ఎగ్జామినేషన్‌కి వచ్చినది సగముంది. ఇదివరకటిది సగముంది. బిల్డింగు కోసమని చెప్పి షార్టు టరమ్‌లో వేశారు ఇప్పుడు నేషనలైజ్డ్ బ్యాంక్స్ అన్నిటిలోనూ వేయడానికి బోర్డు మీటింగులో నిర్ణయం జరుగుతుంది లాంగ్ టరమ్ డిపాజిట్స్ కూడా కొంత వేయడం జరుగుతుంది

**Sri M. Narayana Reddy (Bodhan).**—It is considered that the amounts shown in the question has been deposited in the banks and it was collected towards examination fees. In view of the fact that we are not supposed to make any profit out of examination fee which is purely meant for meeting the expenditure incurred on the examinations. Therefore, the very interest that would accrue on such huge sum of Rs. 1½ crores would be sufficient to run the examination in future without collecting fee.

Mr. Speaker :—That is a different question.

Sri M. Narayana Reddy.—I am suggesting whether the Minister would consider either to reduce the examination fee or to dispense with it altogether until this amount is exhausted.

**Mr. Speaker.—Whether the Minister is prepared to give any answer.**

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అది వేరే ప్రశ్న. ఇపుడు ఆ ఆలోచన లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ .—మంత్రి గారు కోటి నలభై లక్షల రూపాయలు గత సంవత్సరానిది ఈ ఏడుది కలిపి రెండేళ్ళది అని అంటున్నారు అది సరిగా చూసి చెబుతున్నారా, అది గత మూడేళ్ళ నుంచి ఎక్యుమ్యులేటు అయిన డబ్బు అవునా, కాదా ? లాస్టియర్‌ది ఈ ఏడుది అనే మాట కరెక్ట్ కాదు. 70 లక్షల రూపాయల మనకు సంవత్సరానికి ఫీజు రావడం లేదు, అటువంటప్పుడు ఇంతవరకు చాల వడ్డీ నష్టము వచ్చిందికదా, ఈనష్టానికి బాధ్యత డిపార్టుమెంటుదా, బోర్డుదా, గవర్నమెంటు సెక్రటరీదా, ఎవరిదో ఎంక్వయిరీ చేసి ఆ నష్టాన్ని వారి దగ్గర నుంచి వసూలు చేస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఇదివరకు ఉన్నటువంటి డబ్బు కూడా దీంట్లో కలిసే ఉంది. ఇది లాస్ట్ ఇయర్ ఒక్కసారి వచ్చింది కాదు. ఎక్యుమ్యులేటు అయిన విషయం కరక్టే. దాని తరువాత ఈ సంవత్సరం వచ్చినటువంటి డబ్బు ఉంది. ఇప్పుడు పరీక్షలు అయ్యేటప్పటికి దాదాపు 30 లక్షల రూపాయలు ఖర్చు అయిపోతుంది ఎన్యుమరేటర్స్‌కి వాళ్ళకి ఎట్లాగో ఖర్చు అయిపోతుంది. అందుచేత ఉన్నటువంటి డబ్బుని నేషనలైజ్‌డ్ బ్యాంకులలో లాంగ్ టరమ్ ఫిక్స్‌డ్ డిపోజిట్ వేయడానికి చర్య తీసుకోబడుతుంది.

## Construction of Houses for Girijans in Tenali, Under Slum clearance Scheme

120-C.

S.N.Q.No. 9591-I Smt D. Indira(Tenali):-Will the Minister for Housing be pleased to state:

a. whether it is a fact that the State Government has started construction of 102 houses for Girijans in Tenali in the year 1964 under slum clearance programme,

b. whether the said works have been completed, and if not the reasons for the delay, and

c. when will the works be completed?

The Minister for Housing (Sri P. Dharma Reddy):—a. The answer is in the negative.

b. Does not arise.

c. Does not arise.

శ్రీమతి డి. ఇందిర :—అధ్యక్షా, వారు నో అంటున్నారు. 1962-63 సంవత్సరములో అప్పటి రాష్ట్ర ప్రభుత్వము తెనాలి మున్సిపాలిటీకి 60 వేల రూపాయలు కన్‌స్ట్రక్షన్‌కి లోను ఇచ్చినమాట వాస్తవమేనా, తరువాత 1974 వ సంవత్సరంలో తిరిగి నేను ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ యిచ్చిన తరువాత, మున్సిపల్ అధికారులదగ్గరనుంచికూడా ప్రి ఎస్టిమేటు తొలిసారి 6 లక్షల రూపాయలు వుందికాబట్టి అడిషనల్ ఫండ్స్ యివ్వమనికూడా రిప్రజెంటేషను వచ్చింది మరి దీనిమీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పవలసింది ?

శ్రీ పి. ధర్మారెడ్డి :—రెండు స్కీములు వుండెను 1972 లో స్లమ్ క్లియరెన్సుక్రింద నరేంద్రగడ్ కాలని ప్రాజెక్టు ఒకటి కన్‌స్ట్రక్టు చేయడం జరిగింది తరువాత అది స్వీపర్స్‌కి స్కావెంజర్స్‌కి యివ్వడం జరిగింది. ఆ తరువాత ఓపెన్ డెవలప్‌మెంట్ ప్లాట్స్‌క్రింద ఇంకో 123 ఓ.డి.పీస్ తీసుకోవడానికి ప్రపోజల్ తేవడం జరిగింది. అది శాంక్షన్‌కూడా 1961 లో యివ్వడం జరిగింది. తరువాత మళ్ళీ రివైజ్డు స్కీము ఒకటి తయారుచేసి 163 లో క్లాస్ హౌసెస్ 44 ఓపెన్ డెవలప్‌మెంట్ ప్లాట్స్‌కి 1963-64 లో శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత స్లమ్ ఏరియా ఏక్టు సెక్షన్ 31 క్రింద 4 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వం వశము చేసుకొని మున్సిపాలిటీకి యివ్వడం జరిగింది. ఆ తరువాత కోర్టుకు తీసుకుపోవడం జరిగింది. దానివల్ల 31 వ డిసెంబర్ 69 వరకు కోర్టు వ్యవహారం జరిగి తరువాత డిస్‌మిస్ చేయడం జరిగింది. ఆ తరువాత కాస్టు పెరిగిపోవడం మూలంగా అడిషనల్ ఫైనాన్సెస్ అడగడం జరిగింది. కాని గవర్నమెంట్ అఫ్ ఇండియా వాళ్లు దీని కన్‌స్ట్రక్షన్ అదివరకే ప్రారంభించడంవల్ల—62 లోపలనే కన్‌స్ట్రక్షన్ ప్రారంభించడం జరిగింది. దానిలో 42 ఇళ్లకు బేస్‌మెంట్ లెవెల్‌వరకు కూడా పూర్తి చేయడం 37 ఓ.డి పీస్ క్రింద 42 వేల రూపాయలు 65 లో స్పెండు చేయడం జరిగింది. దీనికిగాను కాస్టాఫ్ కన్‌స్ట్రక్షన్ పెరిగిన కారణంగా మున్సిపాలిటీవారు అదనంగా ఫైనాన్షియల్ అసిస్టెన్స్ అడగడం జరిగింది. గవర్నమెంటాఫ్ ఇండియావాళ్ళు అది మళ్ళీ నిరాకరించడం జరిగింది. దీనివల్ల ఇది ఆలస్యం కావడం తరువాత యిది మళ్లి 76 లో సబ్సిడీకి ప్రపోజల్ రావడం

జరిగింది. ఎందుకంటే అక్కడ కాంపెన్సేషన్ ఒక లక్షా 60 వేల వరకు పెరగడం వల్ల మరి కాంపెన్సేషన్ కొరకు ఏదయితే వారికి షేర్ వుందో కట్టడానికిచ్చి ఆ మిగిలిన ధనాన్ని పూడ్చి వాళ్ల కాంపెన్సేషన్ యివ్వడానికి ఆలోచనలో వున్నాయి. తరువాత ఫర్దర్ ఎసిస్టెన్సు వచ్చే బడ్జెటులో 77-73 లో పెట్టడానికి వారు వేయడం జరిగింది. ఆ ప్రకారంగా 77-78 బడ్జెటు వారికి శాంక్షన్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ డి. వెంకటేశం.—మంత్రిగారు మొదట జవాబు చెప్పడంలో (ఎ) కి నో అన్నారు. బి. సి. డజ్ నాట్ ఎరైజ్ అన్నారు స్పెసిఫిక్‌గా వారెబుల్ మెంబరు అయ్యా ఇది ఫలానా సంవత్సరం ఇది శాంక్షన్ అయ్యిందిగదా అంటే ఇప్పుడు చాటభారతం అంత చదివారు. ఎందుకు మొదటిసారి మినిష్టరుగారు ఈ ఆన్సర్ చెప్పలేదు ? Why should be Minister mislead and misguide the House stating 'no' and 'does not' arise ?

Sri P. Dharma Reddy .—This is a case which does not pertain to the Scheduled Tribes. The question was whether 102 houses for Girijans were taken up for construction

శ్రీ డి. వెంకటేశం —అధ్యక్షా. ట్రైబల్ వెల్ఫేర్ కోసము అని క్లియర్‌గా ప్రశ్నలో వుంటే ఎ కి లేదు. బి కి ఉద్భవించదు అన్నారు. అది ట్రైబల్ వెల్‌ఫేర్ క్రింద శాంక్షను అయినది. ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు కదా అంటే అట్లా ఆన్సర్ యిచ్చారు. ఏ ఆన్సరును నమ్మాలి ?

శ్రీ పి. ధర్మారెడ్డి :—గిరిజనవాడలో స్లమ్ క్లియరెన్సి ప్రోగ్రామ్ క్రింద 102 హౌసెస్ కన్‌స్ట్రక్టు చేసే ప్రోగ్రామ్ ఏమైనా వున్నదా అన్నారు అది గిరిజనులను ఉద్దేశించబడలేదు. 1964 లో ఊ స్కీము లేకుండెను. 1962 లో In 1962, 123, open development plots under clum clearance scheme, were sanctioned, but later on they have completed only 163 houses- that was not meant for Girijans alone but they were meant fur other communities also.

శ్రీమతి డి. ఇందిర :—1962-68 లో డబ్బు శాంక్షను చేశారు. 1964 లో స్పెసిఫిక్‌గా యానాదివారికి 102 హౌసెస్‌కు ఫౌండేషను వేశారు మంత్రిగారు చెప్పేది ఓపెన్ డెవలప్‌మెంట్ స్కీము పేరు. స్లమ్ క్లియరెన్స్ స్కీము క్రింద కొన్ని ఇళ్ళుకట్టారు యానాదివారు యస్ టి క్రింద వస్తారు 1964 లో స్లమ్ క్లియరెన్స్ స్కీముక్రింద 102 ఇళ్ళకు ఫౌండేషను వేశారు సహాయము ఇవ్వడానికి కేంద్రప్రభుత్వము నిరాకరించినట్లు మంత్రిగారు చెప్పారు 1973 లో

కేంద్ర ప్రభుత్వమునుంచి మన రాష్ట్రప్రభుత్వానికి ఈ విషయముపైన అవసరమైన చర్య తీసుకోవాలని ఏమైనా లెటర్ వచ్చిందా? దానిపైన మన ప్రభుత్వము ఏమి చర్య తీసుకొన్నది ?

Sri P Dharma Reddy : -I dont have the information at present I will see to it

శ్రీమతి డి ·ందెర —క్వశ్చను పేపర్‌లో చెబుతూ ఇంతకుముందు ట్రైబల్స్‌కి సంబంధించి హౌసెస్ కన్‌స్ట్రక్షనుకి ఒక స్కీము వుండేది. ఇపుడు లేదు అన్నారు. 15 సం॥ల నుంచి వున్న స్కీము. కట్టిన ఫౌండేషన్సు కూలిపోతున్నాయి ఈ స్కీమును పూర్తి చేయడానికి ట్రైబల్ వెల్‌ఫేర్ ఫండు నుంచి ఆర్థిక సహాయము చేస్తారా ?

శ్రీ పి ధర్మారెడ్డి ·— ఆలోచిస్తాము.

*Written Answers to Questions (Unstarred)*

## CASES OF INTER-STATE SMUGGLING OF FOOD GRAINS IN NELLORE DISTRICT

46—

8801 *Q —Sri Nallupareddi Sreenivasul Reddi* —Will the Chief Minister be pleased to state

(*a*) the number of cases of inter-State smuggling of foodgrains charge sheeted in Nellore district in the calender years 1974 , 1975 and 1976 ,

(*b*) the number of cases still pending in courts ,

(*c*) the names of the culprits ,

(*d*) the names of the courts in which the cases are still pending, and

(*e*) whether the Government are considering to depute public prose cutors to argue on behalf of the State Government instead of Assistant Public Prosecutors in the above cases?

A —(*a*) 1974—1, 1975—5, 1976—17

(*b*) Nil

(*c*) and (*d*) As there are no pending case, the information is nil,

(e) In Judicial Courts, the Assistant Public Prosecutors, Grade-II concerned are conducing prosecution (under section 7 of Essential Commodities Act, 1955), the Public Prosecutor is appearing before Sessions Court on behaflf of the State Government in respect of appeals preferred under section 6-C of Essential Commodities Act, 1955 against the orders of District Revenue Officer under section 6-A of Essential Commodities Act, 1955

In cases of special importance, the Police Prosecuting Officer attached to the Vigi lance Cell will personally conduct the cases either in the Lower Courts or in the Sessions Courts.

EXPORT OF PADDY BY THE SEED PRODUCING COMPANIES TO OTHER STATES

47—

8158 Q.—*Sri Nallapareddi Sreenivasul Reddi*.—Will the Minister for Agriculture be pleased to state .

(a) the number of seed producing companies that have exported paddy from Andhra Pradesh to other Stgtates in the years 1973,1974,1975, and 1976 ,

(b) whether the seed companies which imported the said paddy stocks in other States from Andhra Pradesh are genuine companies and whether the paddy has been used for seed purpose ;

(c) if not, whether Government of Andhra Pradesh has requested the concerned State Government to take suitable action on those seed companies and if not the reasons therefor, and

(d) the quantity of paddy exported to other States in the above years by Andhra Pradesh Seed Companies and the actio n taken on those companies ?

A.—(a) 1973—1, 1974—2, 1975—12; and 1976—9.

(b) Information called for relates to other States. It is not-availa ble with the Government

(*c*) Does not arise

(*d*) 1973—10,228 052 M Tons , 1974—7,366 40 M Tons, 197530, 832 615 M Tons, and 1976—9,547 025 M Tons

There is no ban for transport of certified seed by the seed companies under the Seeds Act, Hence, the question of taking action on the seed companies does not arise

HOSPITAL AT GUNTAKAL

48—

8686 *Q —Sri N Venkata Reddy* —Will be the Minister for Health and Medical be pleased to state

(*a*) whether the Hospital at Guntakal, Anantapur district is in a bad condition ,

(*b*) whether there is any proposal to improve the hospital to a thirty bedded hospital in view of the heavy population; and

(*c*) if so, when it will be completed ?

A.—(*a*) No, Sir.

(*b*) No, Sir

(*c*) Does not arise.

DONATION OF A INCUBATOR TO GOVERNMENT VICTORIA JANANA HOSPITAL, VISAKHAPATNAM

49—

8820 *Q.—Sri R D S Suryanarayana Raju* —Will the Minister for Health and Medical be pleased to state ·

(*a*) whether it is a fact that the Visakhapatnam Rotary Club has donated an incubator worth Rs. 36,000 to the Government Victoria Janana Hospital, Visakhapatnam.

(*b*) if so, whether it is also a fact that the said machine is not functioning properly now, and

(*c*) if so, the steps taken by the Government to get that machine repaired?.

A.— (*a*) Yes, Sir

(*b*) and (*c*) The Incubator was repaired on 14th December, 1976 It is now functioning properly

INCREASE OF BED-STRENGTH IN THE HEADQUARTERS HOSPITAL OF BHEEMUNIPATNAM.

50—

8821 *Q* —*Sri R. D S. Suryanarayana Raju* —Will the Minister for Health and Medical be pleased to state :

(*a*) whether the Government have any proposals to increase the bed strength in the Heaquarters Hospital of Bheemunipatnam taluk, Visakhapatnam district and to supply X-Ray equipment; and

(*b*) If so, the steps proposed to be taken by the Government in the said matter ?

A —

(*a*) No, Sir.

(*b*) Does not arise.

ENCROACHMENT OF LANDS GIVEN TO THE HARIJANS OF DEYYALADIBBA IN PUCHALIAPALLI VILLAGE BY THE LANDLORDS

51—

8416 *Q* —*Sri Nallapareddi Sreenivasul Reddi* :—Will the Minister for Revenue be pleased to state :

(*a*) whether it is a fact that the lands which have been given for cultivation to the Harijans of Deyyaladibba in Puchalapali village of Gudur taluk, Nellore district have been encroached by the landlords and kept in their occupationand whether it is also a fact tht some of those lands have been alienated by those landlords;

(*b*) if so, the steps taken by the Government thereon, and

(*c*) whether the said lands will immediately be handed over to the poor Harijans to whom pattas have been issued?

A —

(*a*) The lands in Deyyaladibba of Puchalapalli village have not been given to Harijans for cultivation and they are not under occupation of anybody It is now proposed to start a Society with Scheduled Castes and Backward Class people and to hand over the lands to the members of the Society

(*b*) Does not arise

(*c*) The lands will be handed over to the members of the Society after the Society is formed

'D' FORM PATTAS TO THE SIVAIJAMADARS IN S NO 463 OF YEKOLLU

52—

8653 Q ---*Sri Nallapareddi Sreenivasul Reddi* —Will the Minister for Revenue be pleased to state

(*a*) whether Scheduled Castes, Scheduled Tribes, Yadavas and other weaker sections of Rosanur, Rachapalem are cultivating some hundreds of acres of forest poramboke lands in S No 463 of Yekollu in Sullurpeta taluk of Nellore district since 1962 ,

(*b*) whether the State Government have decided to grant pattas to the eligible Sivaijamadars of forest poramboke who are cultivating the same since 1964 , and

(*c*) if so, when 'D' form pattas will be granted to the Sivaijamadars in S No. 463 of Yekollu ?

A.—

(a) Yes Sir. But the extent cultivated ranged from 88-acres to 150-50 during F. 1370 to 1376

(b) On a representation from the Hon'ble Member, Government in the Forest and Rural Development Department in their Memo No 276/ For I/75-10, dated 30th March, 1976 had examined the matter and rejected the proposals for disreservation of forest land in Yekollu village for assignment to the village,

(c) Does not asise

CAUSEWAY ACROSS YEDAPALLYVAGU NEAR PAGDEPALLI VILLAGE.

53—
ఆర్థికవనరులు సమకూర్చడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోలేదు? దీనికి మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి పూర్వకాలపు పద్ధతిలో పోవడానికి వీలులేదు. ఈనాడు శాస్త్రీయకంగా అణు శాస్త్రం అభివృద్ధి పొందింది. సాంకేతిక విజ్ఞానం పెంపొందింది. ఇటువంటి పరిస్థితులలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలను సాధించవచ్చును ఈ పరిస్థితులలో ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తగు వనరులు ప్రభుత్వం చేకూర్చాలని చెబుతున్నాను. దాని అవసరాలు నిర్ధారణచేసి దానికి వనరులు ప్రభుత్వమే సమకూర్చవలసి ఉంటుంది దానికి ప్రభుత్వం వనరులు సమకూర్చడం లేదు. అందుచేత ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాను, శ్రీ చొక్కారావుగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయడానికి ఒక స్కీము వేసి సత్వరం దానిని నిలబెట్టమని కోరుతున్నాను. ఏమైనా ఉద్యోగాలు ఒక సంవత్సర కాల పరిమితికి ప్రభుత్వం ఆమోదం లేకుండా కొనసాగించవచ్చునని ఈ బిల్లులో తెచ్చిపెట్టారు. 88 వ సెక్షను బి క్రింద ఉద్యోగాలు కల్పించుటకు, భర్తీ చేయుటకు ఆర్థిక సంఘమునకు అధికారం ఇవ్వవచ్చును దీనిలో చాలా జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. కొన్ని అవసరాలమీద కొంతమంది స్టాఫ్‌ను నియమిస్తారు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వారిని పెట్టుటకు ఆలోచించవలసి ఉంటుందనే ప్రతిబంధకం పెడితే ఈ విజ్ఞానానికి సంబంధించిన అభివృద్ధి కుంటుపడుతుంది. అందుచేత యూనివర్శిటీ అధికారులకు, ఆర్థిక సంఘానికి అది ఎంతకాలం నిర్వహించుకోవాలో ఇవ్వాలి కాని ఈ సంవత్సరం ఉంచి తరువాత తీసివేయమని అంటే ఎలాగ జరుగుతుంది. స్పెషలిస్టులను నియమించిన తరువాత ఆ సంవత్సరమే ఆ ఒక్క సంవత్సరంలో అతను చేసేది ఉండదు. అతను తరువాత కూడా ఉంటే క్రొత్త ప్రయోగాలు చేసే అవకాశం ఉంటుంది పరిమితి పెట్టడం మంచిది కాదు అందుచేత ఈ విషయంలో పూర్తి స్వేచ్ఛ యూనివర్శిటీ ఇవ్వవలసి ఉంటుంది. కొంతమంది స్పెషలిస్టులను నియమించిన తరువాత వారిని ఉపయోగించుకొనడానికి అధికారులకు స్వేచ్ఛను ఇవ్వాలి. రియల్ అటానమీ ఈ యూనివర్శిటీకి ఇవ్వాలని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఇప్పుడు అగ్రికల్చర్ యూనివర్శిటీ మనీ ఖర్చు చేయడానికి యంపవర్ చేస్తూ, ఇతర గ్రాంట్సు తీసుకోవడానికి యంపవర్ చేస్తూ తీసుకొని వస్తున్న బిల్లు. దీనిలో కొన్ని రిస్ట్రిక్షన్సు కూడా పెట్టారు. ఇయర్ మార్క్‌డ్ ఫండ్సును డెవలప్ చేయకూడదని అన్నారు. రికరింగు వయబుల్ ఫండ్సును గవర్నమెంటు ఇన్‌వాల్వ్ ఉంటే ప్రయర్ పర్మిషన లేకుండా చేయకూడదని అన్నారు ఎప్లాయిమెంటు ఒక సంవత్సరంవరకు చేయవచ్చునని, తరువాత గవర్నమెంటు అప్రోవల్ పొందాలని చేశారు. దీని అవసరం ప్రభుత్వం కొంత గమనించి ఉంటుందని అనుకుంటున్నాను. అందుకని ఇది తెచ్చి ఉంటారు. ఎన్ని రూల్సు పెట్టినా యూనివర్శిటి ఎడ్మినిస్ట్రేషన్ ఎట్లా జరుగుతున్నదో ప్రభుత్వం కూడా గమనిస్తూ, అది ప్రాపర్ లైన్సులో జరుగుతున్నదో లేదో కొంత పరిశీలించాలి ఎందుకంటే అనేక లెటర్సు మాకు వస్తున్నాయి. కంప్లయింట్సు వస్తున్నాయి. పేపర్లలో ప్రచురణ అవుతున్నాయి. మిస్‌యూజ్

ఆఫ్ ఫండ్సు మీద నేను వెరిఫికేషన్ లేకుండా చెప్పదలచుకోలేదు. కాని కాంక్రీట్ ఉదహారణలు కూడా మెన్షన్ చేయబడి ఉన్నాయి. అట్లాంటివి ప్రభుత్వానికి కూడా కాపీలు వచ్చివుంటాయి వాటిని కొంచెం పరిశీలించినప్పుడు
10.50. a.m. అసలు అక్కడ ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న మంచి చెడ్డలు చాలా జాగ్రత్తగా గమనించాలి. అక్కడ ఇ సి. ఉన్నాడు ఎగ్జిక్యూటివ్ అథారిటి మేనేజింగ్ బోర్డు ఉంది. ఆ రెంటిని రిలేషన్సు ఎలా ఉన్నాయి బోర్డులో ఫంక్షన్సు ఎలా ఉన్నాయి. వాటిలో కూడా ఏమన్నా గందరగోళాలు వచ్చి ఇబ్బందులు కలుగుతున్నాయా ? బోర్డు అంతా ఒకటిగా ఉన్నా బోర్డుకు ఇ. సి కు రిలేషన్సు ఏమన్నా వచ్చి ఇబ్బందులు వస్తున్నాయా అనేటటువంటి విషయం గమనించాలి ఇవి ఎందుకు వస్తాయంటె సాధారణంగా బడ్జటు ప్రొవిజన్లు లేకుండా ఫైనాన్సు కమిటి అప్రూవల్ లేకుండా ఇ సి. ఎమవుంట్సు ఖర్చుపెట్టడం మొదలు పెట్టిన తర్వాత తప్పనిసరిగా ఈ రిఫ్టు ఉంటుంది. ఇది డైవర్జంటుగా ఉండి తప్పనిసరిగా బోర్డు ఎడ్మినిస్ట్రేషన్ అంతా దెబ్బతినే అవకాశం ఉంది. ఫైనాన్సు కమిటి అప్రూవల్ లేకుండా, బడ్జెట్ ప్రెవిజన్ లేకుండా ఎమవుంట్సు ఖర్చుపెట్టిన ఇన్‌స్టెన్సెస్ ఉన్నాయి. అట్లాంటివి ఉన్నట్లు నాకు వచ్చిన లెటర్సులో ఉన్నాయి వాటిని వెంటనే ప్రభుత్వం పరిశీలించాలి ఇ. సి కూడా సర్వాధికారులు తీసుకొనడానికి వీలులేదు. ఎందుకంటే ఇ సి. సర్వాధికారి అయితే ఇక అక్కడ బోర్డు ఎందుకు, ఫైనాన్సు కమిటి ఎందుకు. ఫైనాన్సు కమిటి అప్రూవల్ లేకుండా అప్పాయింటిమెంట్సు చేయకూడదు అంటున్నారు దేనికైతే ఫండ్సు ఇంటెండు అయినాయో వాటికి కాక వేరే వాటికి అయి ఏమన్నా ఖర్చు వాడుతున్నారా అనికూడా చూడాలి. ఆ అధికారం ఎవరికి లేదు దానికి కూడా ఇప్పుడు ఇందులో పెడుతున్నాము. ఇదివరకు ఉన్నాయో లేదో కూడా దానిని పరిశీలించాలి. అసలు ఫేకల్టీస్ నుంచి ఎక్విప్‌మెంటు మాకు కావాలని, రిక్విజిషన్ లేకుండా ఎక్విప్ మెంటు కొన్నారు ఎవరు కొన్నారు. దానికి బాధ్యులు. It is the Faculty that has to decide and nobodyelse can decide on that అట్లాంటివి కూడా ఏమన్నా జరిగాయా ? నాకు తెలిసినవి కొన్ని జనరలైజ్ చేశాను ఇండివిడ్యుయలు వాటిని నాకు తెలియని వాటినిగురించి చెప్పను నాకు వచ్చిన మెమోరాండాలు, ఉత్తరాలు, పేపర్లలలో వచ్చిన విషయములనుబట్టి చెబుతున్నాను. ఫేకల్టీయొక్క రిక్వైయిర్‌మెంటు లేకుండా ఏమన్నా ఎక్విప్‌మెంటు కొన్న ఘటనలు ఉన్నాయా ? ఈ విషయాన్ని కూడా కొంత జాగ్రత్తగా పరిశీలించాలి అపాయింటు మెంట్సు, ట్రాన్స్ఫర్సు విషయంలో కొన్ని ఇరెగ్యులారిటీస్ ఉన్నాయి అనే ఒక విషయం కూడా వస్తున్నది ఈ విషయాన్ని కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది. ఈ బిల్లుయొక్క పర్పస్ నెరవేరాలంటే దానిని చాలా జాగ్రత్తగా పరిశీలించాలి అన్న విషయాన్ని ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యమైన చార్జి దేనిమీద ఉందంటే ఈ ప్లేఫీల్డ్సు సరైన పద్ధతిలో రిపేరు చేస్తున్నామని చెబుతున్నారు. దాంట్లో లక్షలు రూపాయలు మిస్‌యూజ్ ఫ్రాండ్ జరుగుతున్నట్లు కనబడుతున్నది. అది ఇంజనీరింగ్ స్టాఫా, ఇంకా పై అధికారులా వి సి. నా ఎవరి కంట్రోలులో

అవి ఉన్నాయి అన్న విషయం గమనించాలి. రోడ్ ఫార్మేషన్ లెవెల్ ఆఫ్ ది గ్రవుండు మీద కూడా చాలా ఫ్రాడు జరిగినట్లు కొన్ని ఇంఫర్మేషన్‌లు వస్తున్నాయి ఈ విషయంలో కూడా అటువంటి మిస్‌యూజ్‌లు జరగకుండా చూడడానికి ఫండ్సు మీద కంట్రోలు ఉండాలి. ఈ డైవర్షన్స్ లేకుండా చూడాలి. ఈ విషయాన్ని ముఖ్యంగా ఆలోచించాలని మాత్రం చెబుతున్నాను. Scant respect for the budget passed by the Board, scant respect for the resolutions of the Finance Commitee. ఇ వి క ను క వి. సి. గాని ఎవరైనా గాని చేసినట్లయితే చాలా ప్రమాదం. అది మాత్రం జరగనివ్వకూడదు. ఏమాత్రం జరిగినా కూడా అది ప్రమాదకరమైనది. ఇది కాస్త పరిశీలిస్తూ, జాగ్రత్తగా చూస్తూ ఈ తీసుకు వస్తున్నటువంటి ఎమెండుమెంట్సు అవసరమని చెప్పి, లాభదాయకరమైనవి చెప్పి తీసుకు వచ్చారు. అవి పరిశీలించమని కోరుతున్నాను

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్):—అధ్యక్షా, ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం చట్టం 1963 లో పాసయికూడా రాష్ట్ర ప్రభుత్వంనుంచి గాని, కేంద్రప్రభుత్వంనుంచి గాని, యూనివర్శిటి గ్రాంట్సు కమిషన్‌నుంచి గాని ఏమైనా నిధులు స్వీకరించాలంటే అవకాశాలు లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్న విషయం ఇప్పటికైనా ప్రభుతం ఈ ఆర్డినెన్సు ద్వారా తెచ్చి నందు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. వేరే యూనివర్శిటిలకు ప్రభుత్వంనుంచి గాని, కేంద్రప్రభుత్వం నుంచి గాని యూనివర్శిటి గ్రాంట్సు కమిషన్ నుంచి గాని నిధులు స్వీకరించే వీలున్నప్పుడు 1963 లో పాసయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వీలులేకపోవడం చాలా విచారించతగ్గ విషయం. ఎందుచేతనంటే ఈ విశ్వవిద్యాలయానికి నిత్య కార్యకలాపాలకు నిధులు ఎంతో అవసరం. అటువంటి పరిస్థితులలో ఈ సవరణ బిల్లు తెచ్చినారు. కొన్ని నిబంధనలు కూడా చేయడం జరిగింది. ఎందుకంటె మనం ఒక సహాయం పొందినప్పుడు మన పైన కంట్రోలు కూడా విధిస్తారు. ఆ నిబంధనలకు లోబడి మనం అప్పు తెచ్చుకొన్నా, లేకపోతే గ్రాంట్సు తెచ్చుకొన్నా అవి సద్వినియోగం చేసుకొనడానికి వారినుంచి నిబంధనలు ఉంటాయి తప్పకుండా పొందిన సహాయాన్ని దుర్వినియోగం చేసుకోకుండా, సద్వినియోగం చేసుకొని, యూనివర్సిటి అభివృద్ధికి పాటుపడాలని మనవిచేస్తున్నాను. ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ఈ సవరణ బిల్లు బాగానే ఉందని అన్నారు. సి వి. కె. రావుగారు ఆర్డినెన్సుకు ఆక్షేపణ తెలిపారు. ఇతర యూనివర్శిటీలలో ఉన్న విధంగానే ఒక ఫైనాన్సు కంట్రోలు ఉండే పద్ధతిలో ఈ సవరణ బిల్లు తేవడం జరిగింది. అప్పుడు శాసనసభ సమావేశం జరగడం లేదు కనుక ఈ ఆర్డినెన్సు తేబడ్డది కనుక పరిస్థితులు అర్థం చేసుకొని అంగీకరిస్తారని విశ్వసిస్తున్నాను. ఇక్కడ మాట్లాడిన గౌరవ సభ్యులు శ్రీ శ్రీకృష్ణగారు గాని ఇతర మిత్రులు గాని మేనేజిమెంటు విషయంలో ఉన్న లోపాలను వివరంగా తెలిపారు. ఇకముందు కూడా గౌరవ సభ్యులు తెలిపే విషయాలను కూడా తెలుసుకొని ఈ ఎడ్మినిస్ట్రేషన్ లోపాలు ఏవైతే ఉన్నాయో వాటిని వెంటనే సరిచేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభకు హామీ ఇస్తూ దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—అక్కడ ఎంప్లాయీస్ సమ్మెచేయడానికి సిద్ధపడుతున్నారు. వాళ్ళ గ్రీవెన్సెస్ చాలా ఉన్నాయి కనీసం మీరు శ్రద్ధ తీసుకొని ఆ ఎంప్లాయీస్ గ్రీవెన్సెస్ సాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. చొక్కారావు —తప్పకుండా అది కూడా గౌరవ సభ్యులతో

11-00 a.m. నేను చర్చిస్తాను.

Mr Speaker —The question is

"That this House disapproves the ordinance called the Andhra Pradesh Agricultural University (Third Amendment) Ordinance, 1976 promulgated by the Governor on the 21st December 1976"

The Motion was negatived and the Statutory Resolution was lost

Mr Speaker The question is

"The Andhra Pradesh Agriculture University (Amendment) Bill. 1977 be taken into consideration"

The Motion was adopted and the Bill was considered

Mr Speaker :—The question is

"That Clauses 2 and 3 do stand part of the Bill"

The Motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

Mr. Speaker —The question is

"That Clause 1, Enacting Formula and long Title do stand part of the Bill"

Motion was adopted and Clause 1, Enacting Formula and long Title were added to the Bill.

Sri J. Chokka Rao : - Sir, I beg to move

"That the Andhra Pradesh Agriculture University (Amendment) Bill, 1977 be passed'

Mr. Speaker —Motion moved.

(Pause)

The question is

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1977 be passed.

The Motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTION

### DISAPPROVING THE A P. BOARD OF REVENUE REPLACEMENT BY COMMISSIONERS ORDINANCE

Sri C.V.K. Rao:—Sir, I beg to move.

"That this House disapproves the Ordinance called the

Andhra Pradesh Board of Revenue (Replacement by Commissoners) Ordinance, 1977 promulgated by the Governor on 21st January 1977 ''

Mr Speakar.—Motion moved

THE ANDHRA PRADESH BOARD OF REVENUE (REPLACEMENT BY COMMISSIONERS) BILL, 1977

Sri P. Narasa Reddy Sir, I beg to move:

"That the Andhra Pradesh Board of Revene (Replacement by Commissioners) Bill, 1977 be takan in to Corsideration"

Mr Speaker Motion moved.

Sri P. Narasa Reddy This is a very simple amendment. On the dissolution of the Board of Revenue there were Several Statutory Powers vested in the Board which had to be replaced and then they have to be vested in the Heads of department, in order to see that the powers are vested this had come.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ సి.వి.కె. రావు —అధ్యక్షా, ఇదివరకు శాసనసభ సమావేశము లేదు. కనుక ఇప్పుడు ఈ ఆర్డినెన్సు తీసుకు వచ్చామని అంటున్నారు. ఇంతకు ముందు ఇటువంటి ఆర్డినెన్సును తీసుకు రవడానికి అవకాశం లేదని కూడా అంటున్నారు. ఏసంధర్భంలో అయినా శాసనసభను పిలవడానికి ప్రభుత్వానికి అవకాశం ఉన్నది కాని అవని చేయలేదు అదికాకుండా ఏకై వారు ఏక సభ్యసంఘవు వివేదికను చర్చించడానికి పెట్టమని గత శాసన సభలో అడిగాము. అది ఇంతవరకు జరుగలేదు. ఆ రిపోర్టులో అయిన ఏమి ప్రాకారో ఉన్నది శాసన సభ్యులకు తెలియదు. ఇవి అన్ని రహస్యంగా ఉంచి ఒక రోజుని అకస్మికంగా వెబిజిక్ పద్ధతిలో గవర్నరుగారి చేత సంతకము చేయించి ఒక ఆర్డినెన్సును తీసుకు రావడం ప్రజాస్వామిక ధోరణి కానేకాదు. ఇంతకు ముందు మన ప్రభువులకు ప్రజాస్వామికం అంటే ఏమిటో అర్థం కాకపోయిన అప్పుడు ఊరువాడా మారుమ్రోగింది కదా ప్రజాస్వామికము అంటే ఏమిటో, అందుచేత ఇప్పుడు ఏర్పడిన మర్పు దృష్ట్యా ఈ విషయాన్ని గమనించి అన్‌డిమాక్రటిక్ పద్ధతులు ఇకముందు అవలంబించరని నేను తలుస్తాను నేను ఒకసారి అప్పటి గవర్నరు గారితో మాట్లాడాను. అయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలియదు అయన తనకు అభ్యంతరము ఉన్న ఒక ఆర్డినెన్స్ మీద సంతకం చేయడం జరిగిందని నాతో చేప్పారు. కనుక ఇది చూచినట్లయితే ఆరోజులు పోయాయి. ఇకముందు రోజులలో ఇటువంటివి అవలంబించరని నేను తలుస్తాను. ఏదయినా ఒక అత్యావసరం వచ్చినప్పుడు శాసనము చేయదలచు కున్నప్పుడు టెలిగ్రాముల ద్వారా శాసన సభ్యులను పిలిపించవచ్చును. ఇకపోతే ఈ కైవార్ సంఘము చేసినటువంటి సూచనలు ఏమిటో మనకేమీ తెలియదు. ప్రభుత్వం కూడా అందులో ఉన్న సూచనలు ఏమిటో మనముందు పెట్టలేదు. కైవార్ ఏకసభ్య సంఘాన్ని పెట్టాము. అది ఒక నివేదిక సమర్పించింది. దానిని పరిశీలించాము. ఆ తరువాత రెవిన్యూబోర్డును రద్దు చేశాము అంటున్నారు. రెవెన్యూ బోర్డు శతాబ్దంగా ఉంటోంది. అందులో ఉన్న లోపము ఏమిటి? ఆ రిపోర్టులో ఉన్న విషయాలు ఏమిటి అన్నది మనకు తెలియదు. ఇది రదు చేశామన్నారు. అయితే

అందులో సుగుణాలు ఏమీ లేవా? అంటే నేను రెవెన్యూ బోర్డును సమర్థిస్తున్నానని కాదు. నేను 1952 నుంచీ కూడా దీని రద్దు విషయములో ఆందోళన చేస్తున్నాను. ఇది బ్రిటిష్టు వారి హయాములో ఏర్పడి నటువంటిది. తమ ప్రత్యేకమైన అధికారాన్ని వినియోగించుకోవడానికి వారిచేత ఏర్పాటయినటువంటిది ఇది. ఇంక ఈ రెవెన్యూబోర్డు ఫంక్షను చేసే టప్పుడు ఏ విధంగా ఫంక్షను
11-10 a.m. చేస్తే రెవెన్యూబోర్డుకు, కాబినెట్ కు, సంబంధము ఎట్లా ఉంటుంది. కాబినెట్ చేసిన డెసిషన్లు సెక్రటరీల ద్వారా రెవెన్యూబోర్డు అమలుపరిచే విషయంలో ఎటువంటి సందిగ్ధ పరిస్థితి వచ్చాయి. ఇవి అన్నీ కూడా పరిశీలించడం జరగలేదు. ఇది పరిపాలనా సంస్కరణకు సంబంధించిన విషయము. ఏదో కమిటీని పెట్టాము. రిపోర్టు ఇచ్చారు రద్దు చేసేసాము అంటె అది సవ్యమైన పని కానేకాదు. 280 మంది పైగా సభ్యులు ఉన్న శాసనసభలో 20 మంది కూర్చొన్నా అది శాసనసభ అవుతోంది కాని మన బాధ్యతను నిర్వర్తించాలి అంటే సంపూర్ణమైన చర్చకు అవకాశము ఇవ్వాలి. దాని యొక్క మంచి చెడ్డలు ఆలోచించడానికి అవకాశం ఇవ్వాలి. కై వారు రిపోర్టు అందజేయమని అడుగుతున్నాను. ఇప్పుడు చేసినది ఎట్లాగ ఉందంటే నీ పుర్ర చేయి తీసి నా ఎడమ చెయ్యి పెట్టేను అన్నట్లుగా ఉంది ఈ రెవెన్యూ బోర్డు రద్దు విషయము. ఇప్పుడు రెవెన్యూ బోర్డును రద్దు చేశాము అంటే కలక్టివ్ ఫంక్షనుని రద్దు చేశారా లేకపోతే బోర్డు వ్యవహారించే విధానానికి మార్పులా. అది నాకు కావాలి. రెవెన్యూ బోర్డు చేసే స్టాట్యుటరీ అర్డర్లకు స్థానము ఏమిటి అన్నది నాకు చెప్పాలి రెవెన్యూ బోర్డు ఇది పరిపాలనకు సంబంధించింది చూస్తే బ్రిటిష్ వారికి కావలసినవి రెండే రెండు ఒకటి డబ్బు సంపాదించగం. రెండవది కుమ్ములు విరగ్గొట్టడం. ఇంకా జేబులు వెతకడం నెత్తి మీద కొట్టడం. వారు అలాగే పరిపాలించారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఇక ప్రజాస్వామిక పరిపాలన వచ్చిన మీదట ప్రతిఉద్యోగి ప్రతి సంస్థ, ప్రాతినిధ్య సంస్థలు, వాటిలో ఉన్న మనుష్యులు చక్కగా పని చేయాలి. నియంతటా వ్యవహారించడానికి వీలులేదు. నలుగురు కలసి చిన్న నెయంతలుగా వ్యవహారించడానికి వీలులేదు. గూడుపురాణీలు జరగడానికి పారలల్ ఇనిస్టిట్యూషన్సు తయారుకావడానికి వీలులేదు. ఒక హార్మోనియస్. కోఆర్డినేటింగు, డెమొక్రటిక్ ఇనిస్టిట్యూషన్సు తయారు కావాలి. కనుక ఎడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్‌తో కాబినెట్ కు సంపూర్ణమైనటువంటి అధికారం కలగించి వలసి ఉంటుంది. తన పోర్టుఫోలియోలో ఉన్న అధికారాలను మంత్రి అమలు చేయాలంటే అతను ఇండివిడ్యుయల్ గా అతని హయ్యస్టు ఎగ్జిక్యూటివ్ అథారిటీ క్రింద జవాబుదారీగా అయినకు సెక్రటరీ, దాని క్రింద డిపార్టుమెంటల్ హెడ్సు ఉండాలి. కనుక పాలసీలు నిర్ణయం చేసిన మీదట అమలు ఎట్లాగ అనే సందర్భంలో what is the relationship between the Minister and the Governor, what is the relationship between the decision of the Cabinet and the decision that emanates from the ruling party. రెవెన్యూ బోర్డు అంటే నాకేమీ కోపము లేదు ఇంగ్లీషు వారు పెట్టారు ఎప్పుడో అని చెప్పడం లేదు, అందులో బాగా ఎక్స్‌పీరియన్సు ఉన్నటువంటి వారు ఉన్నారు. చాలా సర్వీసు చేసి బాగా ఎక్స్‌పీరియన్సు సంపాదించి చివరిదశలో ఇక్కడకు రావడం జరుగుతుంది.

జరుగుతుంది ఆ దశకు ఉన్నటువంటి వ్యవహారాన్ని ప్రత్యేకంగా ఒక ఇన్నర్ కాబినెట్‌గా ఉంటే ప్రజాస్వామిక సంస్థలకు, ఈ హాయ్యెస్టు ఎగ్జిక్యూటివ్ మినిస్టరుకు ఉన్న సంబంధబాంధవ్యాలు తెలుసుకోడానికి ఉపయోగపడుతుంది. అయితే ప్రభుత్వం యొక్క దృక్పథము, మంత్రుల యొక్క దృక్పథము, వీళ్ళు ఏమిటి అడుగుతారు ఒకవేళ సి. వి. కె రావు లాంటి వారు అడిగితే ఏదో చెపితే సరిపోతుంది అన్నట్టుగా ఉంది. ఇది ఏదో ఒక రోడ్డులో పయని చేసట్లు చేయవచ్చు నన్నది మంచి ధోరణి కాదు. ఇప్పుడు కూడా నేను కోరేది దీనిని ఉపసంహరించుకోమని You should, I think, abolish Boord of Revenue by an executive order. It is not there You cannot say that we are not functioning Then with regard to the appointment of Commissioners ఏదో రెవెన్యూబోర్డు స్థానముతో కమీషనర్ల నియామకము కనుక Revenue Board or a collective body is functioning. As acollective body it is not a single's decision more poople will decide in their wisdom and experience.

కనుక రెవెన్యూబోర్డ్ కలెక్టివ్‌గా ఫంక్షన్ చేసే దానిని రద్దు చేశారు. యిండివిడ్యుయల్ కమిషనర్స్‌ను పెట్టాము అనేటట్లయితే-రెవెన్యూ బోర్డ్ చేసే పనులు యిండివిడ్యుయల్ కమిషనర్స్ యిండివిడ్యుయల్‌గా చేస్తున్నారు అంటే అది నేను అప్రిషియేట్ చేయడానికి కష్టంగా యున్నది. రెవెన్యూ బోర్డ్ మెంబర్స్ ఎక్స్‌పీరియన్స్‌డ్ ఉద్యోగులు. డిప్యూటి కలెక్టరు నుంచి రెయిజ్ అయి ఉన్నత స్థాయికి వచ్చిన ఉద్యోగులు. వారు ఉమ్మడిగా కూర్చుని చర్చించినట్లయితే తప్పులు చేస్తున్నారు. నలుగురు కలిసి ఉమ్మడిగా చాలెంజ్ చేస్తున్నారు? క్రైసిస్ వస్తున్నదా అని చెప్పుకోడానికి వీలు లేకుండా ఉన్నది అనేటట్లయితే మంత్రులు శాసనాలు తీసుకోవాలి. ఆర్డర్ తీసుకోవాలి అని ఆ విధంగా అనుకోవలసిన అవసరం లేదు. కలెక్టివ్‌గా తప్పు చేసినట్లయితే యిండివిడ్యుయల్‌గా లెక్క మెప్పు చేస్తారా అవి అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ బోర్డ్ స్థానంలో కమిషనర్స్ నియామకం చేశాము ఇది బిల్లు. దీనికి సంబంధించినవి చిల్లర మల్లరవి చాల ఉన్నాయి. వాటిలోకి నేను లోతుగా వెళ్ళవలసిన అవసరం లేదు దీనిని ఎబేయన్స్‌లో పెట్టమని అడుగుతున్నాను. పరిపాలనకు సంబంధించి ఉత్తమమైన వ్యవహారం. రెవెన్యూ బోర్డ్ మీద కోపంతో అది తీసివేశాము, యింకొకటి తీసుకువచ్చాము అనే వ్యవహారం కాదు. కమీషనర్స్ యొక్క అథారిటీస్ ఏమిటి? డ్యూటీస్ ఏమిటి? What is the relationship between the Commissiner and the Secretary ? What is the relationship between the Commissioner and the Minister holding that particular portifolio. అన్నీ బాగానే ఉంటాయి అని చెప్పుకోవచ్చు. అదృష్టవశాత్తు నేను ఆ స్థానంలో లేను. వారికి ఉన్నటువంటి కాన్ఫిక్ట్ నాకు లేదు. Is the Commissioner a statutory body ? Whether the Sec etary is directly under the Minister and is he respons ble for the polices to be onunciated or policies to be pursued ? Whether the Commissioner is the executive authority or is he responsible for the execution of policies ? What is the position of this wonderful creation of the Commissioner's post ?

11-20 a,m. Previously the Revenue Board was the authority to review he cases and make a particular decision and that particular decision could be nullified by the Cabinet. The Cabinet can only nullify or change the Boardss order previously Now, are you making the Secretary or the Deputy Secretary or the Commissioner in charge of this ? Here, I draw the distinction between the Board and the Secretary Board is the collective authority It is a collective body and collective wisdom It is onty the Legislature that can nullify the orders. I am unable to understand this legislation Whenever you bring a legislation, a piece of legislation which is very important in nature and which affects the entire administration and thereby affects 4 crores of the population, you must be careful in bringing such a legislation. You should not have any complications, mis-understandings or any undemocratic representation Therefore, I am asking the Government, in particular, the Hon'ble Minister Mr P Narsa-Reddy to keep this legislation in abeyance Let this matter be discussed thread-bare and a decision be taken. We are now in a re-thinking stage When we are e-thinking the relationship between the Democratic set up, Legislature and services, we should have a re-thinking on this matter. Vital issues are to be thrashed out Certain observotions are made by Mr Kaiwer, the old ICS officer. He was the secretary for Municipal Admin stration in the year 1952 Well, he has given the report. He must have studied the entire matter well and the Government also might have studied. మేము స్టడి చేశాము పరిశీలన చేశాము. ఇంకేమి లేదు. సరిపోయింది. మీరు పాస్ చేయండి. మీ లెక్కలేదు అనేటటువంటి ధోరణిలో ఆలోచించకుండా రెవెన్యూ బోర్డును రద్దు చేసి కమీషనర్స్‌ను వేశారు వారు సీనియర్ మోస్ట్ ఆఫీసర్స్ దేశానికి వారు ఎంతో సేవ చేశారు నేను, నరసారెడ్డిగారు యివ్వాళ ఉండవచ్చు రేపు పోవచ్చు. ఎవరైనా తోసివేస్తే పోతాము. నేను కోరుతున్నది వారి యొక్క ఆలోచన వారి అనుభవాన్ని ఎలాగ ఉపయోగించుకోవాలి. అని ఆలోచించడానికి నరసారెడ్డిగారు మాకు అవకాశం యిచ్చిన వారు అవుతారు. ఆ దృక్పథంలో ఈ పాయింట్స్‌ను మేము మీ దృష్టికి తీసుకువచ్చాము.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :— అధ్యక్షా, రెవెన్యూ బోర్డు రద్దు విషయం స్వాతంత్ర్యానికి పూర్వం కూడ జాతీయోద్యమం డిమాండ్స్‌లో ఒక భాగం. అప్పటి నుంచి యిప్పటివరకు ప్రతి లెజిస్లేచర్‌లో కూడ డిస్కస్ వస్తున్నది రద్దు చేయమని. చివరకు అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ దీనిని ఫోర్ ఫ్రంట్‌గా తెచ్చినది అప్పుడే చేసి ఉండాల్సినది. మళ్ళీ వన్ మాన్ కమిషన్ వేశాము కైనార్ కమిషన్ అని. ఆ కమిషన్ రిపోర్టు ఏమి, ఏమి రికమెండేషను చేశారో తెలియదు. తరువాత గవర్నమెంట్ డెసిషన్ తీసుకొన్నది. ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ ఏమి చేశారు ? రద్దు చేయడం సంతోషం హెడ్స్ ఆఫ్ ది పార్ట్‌మెంట్స్‌గా ఫంక్షన్ చేయిస్తున్నారు ఇది ఉన్న మార్పు ఎబాలిషన్ ఆఫ్ ది రెవెన్యూ బోర్డ్ అనేది ఇండివిడ్యువల్స్ మీద కోపం ఉండి కాదు. ఆ సెటప్ ఔట్ మోడెడ్ సెటప్

ఇతర డిపార్ట్‌మెంట్స్‌లో మంచి వారు ఉన్నారు ఆనెస్ట్ పీపుల్ ఉన్నారు కరప్ట్ పీపుల్ ఉండవచ్చు. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్‌లో యిది ఒక భాగంగా పరిశీలించాలి అని. కమిషనర్స్‌ను వేసిన తరువాత ఎక్స్ అఫిషియో. సెక్రటరీస్ చేసే ఒక టయర్ తగ్గుతుంది. అసలు సెక్రటరీస్‌కు హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్‌కు ఉన్న రిలేషన్స్ ఏమిటి? హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ ఒక ప్రపోజల్ పంపిస్తే ఎల్.డి.సి దగ్గర నుంచి నోట్ రావాలి. డైరెక్టర్‌గా సెక్రటరీ డీల్ చేయవచ్చు గదా? పైకి వచ్చిన తరువాత క్వెరి వేసే క్రిందికి వచ్చి మళ్ళీ పైకి పోయి. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌కు పోయేటప్పటికి ఒకటిన్నర పేజీ సంతకాలు తప్ప యింకేమి ఉండదు. ఇట్లాగే నడవాలా? అడ్మినిస్ట్రేషన్స్ సింప్లిఫై చేసి త్వరగా చేయాలంటే ఏమి చేయాలనేది స్ట్రిక్చరల్‌గా మార్పులు తీసుకురావడం అవసరం. ఎంత మంచి ఎడ్మినిస్ట్రేషన్ అయినా బేసిక్ యిస్యూస్‌లోకి పోకుండా, స్ట్రిక్చరల్ చేంజెస్ లేకుండా ఏ రిఫారమ్స్ సరిగా రావు అని అర్థం చేసుకోవాలి. ఇప్పుడున్న యిబ్బందులు, డిలేస్ యివన్నీ లేకుండా సింప్లిఫై చేసి, రెండింటిని ఎవాల్వ్ చేసి చేయాలి ఇన్ని చోట్ల ఉండడంలో కరప్షన్‌కు కూడా స్కోప్ ఉంటుంది. చీఫ్ మినిస్టర్ అర్జంటుగా నోట్ పుటప్ చేయమంటే చేయకుండా నెలన్నర రోజులు పడి ఉన్నవి ఉన్నాయి. ఎందుకు ఆలస్యమైనదని సంజాయిషీ అడిగితే మార్చి లోపల ప్రెసులు మార్చి పంపినవి ఉన్నాయి. ఏమి తెలియకుండా సంతకాలు పెట్టినవి ఉన్నాయి డైరక్టరేటు నుంచి ఏదైనా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు అప్రువల్‌తో వచ్చిన తరువాత సెక్రటేరియటులో మరల క్రిందికి పోవలసిన అవసరం ఏమి ఉంది? డైరక్టుగా సెక్రటరీ వద్దకో మంత్రి వద్దకో ఎందుకు రాకూడదు? ఆర్థిక శాఖకు ఎడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటుకు మధ్య ఉండవలసిన సంబంధాలు గురించి కూడా చెబుతాను. బడ్జెటు పాసైన తరువాత ప్రతి స్టేజిలోను ఫైనాన్సు డిపార్టుమెంటుకు అప్రువల్‌కు ఎందుకు పోవాలి? డైరక్టుగా ఇంప్లిమెంటేషను ఎందుకు చేయకూడదు? డిపార్టుమెంటుకు ఇనిషియేటివ్ ఎందుకు ఉండకూడదు? డిటైల్డ్ ఎస్టిమేట్స్ రాకుండానే బడ్జెటులో చేర్చడం జరుగుతూంటుంది. తరువాత డిటైల్డ్ ఎస్టిమేటు అప్రువ్ చేయాలి కదా అంటారు. ఏదీ లేకుండా అక్కడ గ్రుడ్డితనంగా చేస్తున్నామా? లెజిస్లేచరులో పాసైనది కదా. ఇటువంటి వాటిలో స్ట్రిక్చరల్ మార్పు తేవలసిన అవసరం ఉంది. ఇప్పటి పరిస్థితి ఏమిటంటే డబ్బున్న వాడు పైరవీ చేసి తొందరగా తెచ్చుకుంటాడు, లేనివాడు మహాజరు పెట్టి ఇంటివద్ద కూర్చుంటాడు. ఏ ఫైలైనప్పటికి ఇంత కాలంలో పరిష్కారం కావాలనే పద్ధతి ఉండాలి. లేనిపోతే సంజాయిషీ తీసుకుని బాధ్యత నిర్ణయించి చర్య తీసుకోవాలి. రివెన్యూ బోర్డు, ఇన్ని డిపార్టుమెంటులు ఇంత కాలంగా పని చేస్తున్నాయి. కాని మిస్‌ఎప్రాప్రియిట్ చేసిన డబ్బును రికవర్ చేసేటప్పుడు వడ్డీ తీసుకోవడం లేదు. ఇంత మంది ఆఫీసర్లలో ఎవరికి పట్టలేదు, తోచలేదు మిస్‌ఎప్రాప్రియేట్ చేసిన డబ్బును వాయిదా పద్ధతులలో వసూలు చేసుకుంటుంటే మిస్‌ప్రాప్రియేట్ చేయడానికి అది ఇన్సెంటివా. డిటరెంటా అని అడుగుతున్నాను. ఒకరిని ఏదో కొంత డబ్బు మిస్‌ప్రాప్రియేట్ చేసారని పైమా వేసి కేసు ఉంటే సస్పెన్షన్‌లో పెడతారు. వానికి సబ్‌సిస్టెన్స్ ఎలవన్స్

సగం జీతం ఇవ్వాలి. ఆరు నెలల తరువాత దానిని హెచ్చు చేయాలి. ఒక ఇంక్వైరీ పూర్తి అయ్యేసరికి 18 వేల రూపాయిలు అతనికి కడతారు. రిటైరైన వానినుంచి 20 వేల మిస్‌ప్రాప్రియేట్ చేసిన డబ్బు రికవర్ చేయాలంటే పెన్షన్‌లో 10 శాతం తీసుకుంటారు. నెలకు రు. 20 లు. It is not even the part of the interest of the amount that is mis-appropriated. ఇంకా ఎక్కువ ఎందుకు తీసుకోడం లేదంటే పిఏసి లో మాకు చెప్పిన సమాధానం ఏమిటంటే రిటైరైన తరువాత ఏట్లా బ్రతుకుతాడు అని అంతకు ముందు కొట్టేసిన 30 వేలు ఏమైనాయి? వీటన్నింటికి పరిపాలనా వ్యవస్థలో మార్పులు తేవాలి. ఇందులో కమిషనర్లుగా కన్వర్ట్ చేసినంతవరకు బాగానే ఉంది. ఇంకా థరో రిఫారమ్స్ కావాలి, ఇందుకు శాసన సభలో చర్చ ఏర్పాటు చేసి అందరి సూచనలు తీసుకుని పరిపాలనను స్ట్రీమ్‌లైన్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, చిట్ట చివరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రివెన్యూ బోర్డును రద్దు చేసి దాని స్థానంలో కమీషనర్లను ఏర్పాటు చేయగగలిగింది అంతవరకు సంతోషం. రివెన్యూ బోర్డు స్థాయిలో అంత కాలంగా జరుగుతున్న వీలయిన కమిషనర్ల స్థాయిలో జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నైజాం ప్రభుత్వ కాలలో సుబేదారులుండేవి. అవే ఇప్పుడు కమిషనర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు బోధపడుతుంది. ఏమైనప్పటికి వీలయిన తగ్గించి కార్యక్రమాలు త్వరగా జరగడం ప్రధానమైన లక్ష్యం సంస్కరణలు అందుకొరకే జరుగుతూంటాయి. రివెన్యూ బోర్డును తీసివేసి కమిషనర్లు అనడం వల్లనే బ్రహ్మాండంగా ఏ మార్పు ఉండదు విధానంలో మార్పు తప్పకుండా రావాలి. అందుకు ప్రత్యేకమైన శ్రద్ధ రివెన్యూ మంత్రిగారు తీసుకోవాలి. అంతకు ముందే అనేక పర్యాయాలు పిఏసి లోను ఇతర కమిటీలలోను రివెన్యూ బోర్డులో జరుగుతుందే విలయినలు, అన్యాయాలు గురించి వారి దృష్టికి తేవడం జరిగింది జిల్లా స్థాయిలోను పటేలు పట్వారీ స్థాయిలోను జరుగుతుందే అన్యాయాలు వారి దృష్టికి తేవడం జరిగింది. అన్ని అంగీకరిస్తూనే వారు నిస్పృహాయతను వెల్లడించడం మాకు ఆశ్చర్యం వేసింది. లాండ్ రివెన్యూ కలెక్ట్ చేసేటప్పుడు చట్ట రీత్యా రసీదులు ఇవ్వకుండా బీడీల కాగితాల మీద సిగరెటు కాగితాల మీద రశీదులు ఇచ్చినట్లు వారి దృష్టికి తెస్తే రసీదు ఫారమ్సు ప్రింట్ చేయలేదేమో అని ఫస్ట్ మెరారు సమాధానం ఇచ్చారంటే ఘోరమైన విషయం. అలాంటి రసీదులు ఎక్కడైనా ఇచ్చినవి ఇస్తే చర్య తీసుకుంటామన్నారు ఏదైనా కమిటీ ద్వారా ఇవ్వడం మంచిదనే ఉద్దేశ్యంతో కొన్ని రసీదులను నేను పిఏసి ఛైర్మెనుకు కట్టకట్టి ఇవ్వడం జరిగింది. క్లీన్ ఎడ్మినిస్ట్రేషను నడిపిస్తానని వెంగళరావు గారు చెబుతున్న ఈ రోజులలో శిస్తు కట్టే రైతులకు ప్రింటెడ్ రిసీట్స్ ఐనా లేక పోవడం హాస్యాస్పదమైన విషయం. ఇటువంటి వాటిని సంస్కరించాలి. ఎలాంటి అక్రమాలు జరగకుండా సామాన్య రైతులకు నష్టం కలుగకుండా చూడాలి. ఫైల్సులో అనవసరమైన వీలయిన లేకుండా తొందరగా తేలిస్తే అప్పీలుకు పోయే వారు పోతారు. కమిషనర్లు మంత్రుల కంటె ఎక్కువ అధికారులు అనిపించుకునే పద్ధతిలో కాకుండా ప్రజా

సేవకులుగా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేట్లు చర్య తీసుకోవాలి. ఇందుకు రివెన్యూ మంత్రి గారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ మరొక పర్యాయం హెచ్చరిక చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

Sri A Sreeramulu (Eluru) —Mr Depety Speaker, Sir, 200 year old legacy of imperialist administration has been removed In the context of the overall administrative, we are seaking to introduce new changes in the entire administrative setup. 11-30 a m.

Sir there is nothing wrong in regard to our plans, and our progress also have been perfectly all right Unfortunately when the whole thing came to the point of implementation we have been very badly performing This largely due to various procedures that have been designed and evolved by an alien administration to cater to their own needs You may take every item and examine I will give you an instance This decision to abolish the Board of Revenue was taken in 1975 It has taken two years for our Government to translate this into action. This concrete example is sufficient to bring home to the Government the need for a radical and revolutionary change in regard to procedure Is it necessary to take two years for the implementation of a particular decision ? If this is the speed with which you are going to introduce reforms, I am sure this generation will not be able to reap the fruits or enjoy the benefits of various schemes that are intended to be passed on to them. While I appreciate the abolition of the Board I am not able to appreciate the half headed way in which the abolition has been done More abolition will not bring any spectacular change The Board was acting collectively and behaving something like a super Government and trying to supersede even the instructions given by the Secretary to Government That position has been changed What is the position that has now emerged ? The Member who was previously styled as Commissioner for Land Revenue Commissioner for Sales Tax, hereafter would be designed as the Commissioner for Land Revenue and Commissioner for Sales Tax. He functions as head of the department and all proposals that are made by this head of the department i e the Commissioner of Land Revene and Commissioner for Sales Tax is again scrutinised at the Secretariat level Who exactly does this job at the Secretariat ? This is again the clerk. The Commissioner, fairly a senior gentleman a highly experienced man and a person who acted as a Member of the Board of Revenue to advise the Government on various matters connected with such a gentle man's proposals are going tobe scrutinised at the level of the clerk, the Superintendent and the Assistant Secretary. Several Committees and Commissions which have gone into this question said that this is a wasteful item. This is an unnecessary practice and highly objectionable procedure. When a head of the department, a senior officer sends a proposal, it is really funny if not curious that it should be examined at the Secretariat level by a clerk, a Superintendent and an Asst. Secretary. That

is why late Ramachandra Reddy who headed a Committee in regard to Administrative Reforms made a recommendation that this procedure should be dispensed with immediately. It is leading to lot of waste of time, waste of energy and waste of money in duplication of work. He suggested that all heads of departments since they are technically qualified and they are persons with experience, must be made ex-officio Secretries to Government There is a feeling in administrative circles that a head of the depertment is a technical man and he is very much interested in his own department and as such it is not reasonable to expect him to have a comprehensive view of the entire administration get up of all the other departments. That is why a proposal made by a specialist must be scrutinised by a generalist. The Secretary to Government is supposed to be a generalist. I am prepared to accept this view but it is not necessary that in the name of a generalisl scrutinising at the Secretariat leavel with a proposal of the head of the department should be subjected to scrutiny at lower, particularly persons who are not competent and equipped to understand the proposals that are sent by a head of the department. I may quate another examplex to say as how funny the scrutiny at the Secretariat level is The Director of Medical Services sent a proposal for a sanction of two stretcher boys and at the Secretariat level, the administrative department, a clerk took into his head and said that inview of the economy that the Government has been observing the Director of Medical Services may be advised to manage with one stretcher boy Little did this man realised that a stretcher is to be carried by two persons. This is most unimaginative way in which the proposals of the heads of departments are being scrutinised the Secretariat level. So, keeping in mind Mr Ramachandra Reddy and the members of the Committee came to the firm conclusion that they must be made ex-officio Secretaries Even the Central Administrative Reforms Committee, a Study Team expressed the same view that one tier must be removed. At the district level is the second tier. Third is Government A lot of delay is due to the three tier administration and as such one tier will have tobe removed I know, there is going tobe a big protest, because most of the men who are in our administrative hierarchy, they want the status quo to continue They don't know how far the country is moving, how far the hopes and aspirations of the people are developing. Unfortunately the political set-up is not able to impose its will on this administrative system A Chief Secretary can simply dictate terms to a Minister or a Secretary to Government can say it cannot be done. It is peactically ingrained in their blood to resist and oppose any change that is contemplated That is why I want this particular measure to be immediately introduced, otherwise the aboli ion of the Board will not produce any result. I think the people will get disappointed. What the Board was collectively doing will be done individually by the Commissioners. Delay is bound to continue, That is one suggestion

which I request the Minister Sri Narasa Reddy to assert and resist the pressures and protests by these bureaucrats and try to overrule them and make the Commissioners of the Board of Revenue ex-officio Secretaries to Government. There can be a clear demacation of, functions at the Secretariat level Certain questions can stop with the ex-officio Secretary, certain policy matters where the Government is the appellate authority, those files can go the Secretary to Government i e. Commissioner of Land Revenue or Sales Tax can directly send the files to the Minister. This army of clerks and others can be absorbed in that integrated office. There is no need to maintain a separate directorate Secondly, there are Board's Standing Orders, The problem is not solved with the abolition of the Board The Boards Standing orders are in four volumes Month after month amendments are being given. Even the staff of the Revenue Department is not up-to date with the various amendments that are being given to the Board's Standing Orders These are creating lot of confusion at the taluk level unless we take a fresh look into the Board's Standing Orders and unless we reframe or restructure them or amend them to suit the present situation and the present conditions we are not going to deliver the goods That is an important aspect I request the Minister to immediately take up a review of the Board's Standing Orders with a view to compile them a fresh so that they are brought in conformity with our objective of accelerating the transaction of the Business in the Revenue Department This clerical oriented administration is there and I have been complaining during the past two years that this clerical oriented administration must give place to new system I am supposed to be the representative and even as a representative of this particular category of the employees, I have been suggesting to the Government that a clerk should not be saddled with so much of responsibility and the clerk should not be made the king pin of the administrative set-up. So this clerical administration will have to give place to a more modern system of administration The Government of India is at the moment making an experiment to introduce what is known as the Desk Officers system Already such an experiment has suceeded in some of departments of the Government of India. I would suggest that our Government also should take some interest in that and introduce that system.

Mr Rangadoss referred to anamolus position of the Revenue Department where the First Member, the Commissioner of the Land Revenue appears before the public Accounts Committee and says that printed receipts are not availble to be issued to the ryots when they pay taxes This is something which the modern administration cannot tolerate The ministry cannot afford to keep complacent if the first Board Member of Revenue is not able to supply receipts. He will have to be pulled up however great and however big he may be and

much worse if he says 'he cannot' He has absolutely no place to should that responsibility The ministry must have that much of courage to tell his that it is his duty and he has to discharge that duty, otherwise he will have no place, In that way the working of the Commissioner's office will have to be immediately streamlined. Most of the grieances of the farmers in the rural areas are due to the ineffective revenue system in the taluk establishment The whole thing Will have to be streamlined If we have to get full benefits of the abolition of the Board of Revenue action will have to be taken to streamline and restructure the village establishment, the taluk establishment and the various other stages of the Revenue Department This is absolutely essential, Finally I support this Bill, It is a simple Bill to transfer the powers that are vested in the Board to the new Commissioners, because certain statutory powers are vested in the Board and the Commissioners cannot exercise those powers unless they are transferred through an enactment of the Legislature, I support this Bill and I would suggest to the Government that this should be immediately followed up Two year's time should not be taken up If some radical changes are introduced atleast before our term expires, the
11-40 a m Government deserve to be doubly congratulated, otherwise this becomes a half-hearted measure only to be remembered as a sentimental and historical issue and not as a practical benefit to the People He will have tobe pulled up however great and however big he may be and much worse if he says 'he cannot'. He has absolutely no place to shoulder that responsibility. The ministry must have that much of courage to tell him that it is his duty and he has to discharge that duty, otherwise he will have no place In that way the working of the Commissioner's office will have tobe immediately streamlined. Most of the grievances of the farmers in the rural areas are due to ineffective revenue system in the taluk establishment The whole thing will have tobe streamlined If we have to get full benefits of the abolition of the Board of Revenue action will have tobe taken to streamline and restructure the village establishment, the taluk establishment and the various other stages of the Revenue Department. This is absolutely essential Finally I support this Bill. It is a simple Bill to transfer the powers that are vested in the Board to the new Commissioners, because certain statutory powers are vested in the Board and the Commissioners cannot exercise those powers unless they are transfered through an enactment of the Legislature. I support this Bill and I would suggest to the Government that this should be immediately followed up Two years time should not be taken up. If some radical changes are introduced atleast before our term expire the Government deserve tobe doubly congratulated; otherwise this becomes a half-hearted measure only tobe remembered as a sentimental and historical Issue and not as a practical benefit to the people.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు నేను ఏ బిల్లునూ ఎప్పుడూ ఆమోదించను కాని దీనిని బలపరుస్తున్నాను. బాగానే వుంది ఇన్నాళ్ళకు రెవెన్యూ బోర్డును రద్దు చేస్తున్నారు 2 సంవత్సరములు అవుతున్నది. ఇంతవరకు ఏమీ యాక్షను తీసుకోనలేదు బోర్డును రద్దుచేసి కమీషనర్లను వేస్తున్నపుడు కమిషనర్ల పవర్స్ ఏమిటనేది మంత్రిగారు వివరించగలిగివుండాలి బిల్లును ప్రెజెంట్ చేస్తారు వివరాలను చెప్పరు. అందువల్ల కమీషనర్లకు వున్న పవర్స్ ఏమిటనేది వివరించాలని కోరుతున్నాను రంగదాసుగారు అన్నట్లు రిసీట్స విషయము అందరకు తెలుసు. పటేలు, పట్వారీలు లాండ్ రెవెన్యూను కలెక్టు చేసినపుడు రైతుకు రిసీట్ యివ్వరు. రైతును పెంరాస్ చేస్తారు. ఇస్తాము అని చెప్పి యివ్వరు. వారికి చదువు లేదు. ప్రింటెడ్ రిసీట్ బుక్స్ వుండాలి శిస్తు కలెక్టు చేయగానే ఒక రసీదును రైతుకు యివ్వాలి ఒకటి ప్రభుత్వము దగ్గర వుంటుంది. విధానములో మార్పు తీసుకురావాలి రెవెన్యూ డిపార్టుమెంటు అంటేనే బోగస్ డిపార్టుమెంటులాగ కన్పిస్తుంది. దీని విషయములో మంత్రిగారు శ్రద్ధ వహించాలని కోరుతూ ఈ చిన్న బిల్లును బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా. ఇది నామక: రిఫారమ్ బిల్లు. మిత్రుడు నర్సారెడ్డిగారు తెలివైన వారు,విద్యావంతుడు అనుభవము వున్నవారు వారు దీనిని తీసుకువచ్చి సభ ఎదుట మన ఆమోదానికి పెట్టే పరిస్థితి వస్తుందని నేను అనుకోలేదు. ఎప్పుడో కళా వెంకటరావుగారి కాలమునుంచి, ఇంకా టంగుటూరి ప్రకాశం పంతులుగారు 1936లో రెవెన్యూ మంత్రిగా వున్న కాలమునుంచి, స్వాతంత్ర్యోద్యమ కాలమునుంచి రెవెన్యూ బోర్డు పోవాలని గోల చేస్తూంటే ఏ మంత్రివర్గము చేయలేని పనిని వెంగళరావు గారు చేస్తున్నారని ఎంతో ఆశపడినాం అభినందించాము వేగంగా చేయాలన్నాం. అయితే తీసుకువచ్చి పెట్టినదేమీ లేదు. సర్వము శూన్యము. వేరుమీద గోరు మొలిచింది వేరుండరా మొగుడా అన్నట్లు చివరకు తీసుకువచ్చినదేమి లేదు వేరే వుండడమే జరుగుతున్నది. ఏడుగురు సభ్యులతో మొత్తముమీద చేసే కార్యక్రమానికి బోర్డు ఆఫ్ రెవెన్యూ అన్నారు దానిని విడదీసి వారందరిని హైదరాబాదులోనో, విశాఖపటణములోనో కూర్చోపెట్టి ఆ అధికారాలనే వారికి యిచ్చారు బోర్డు ఆఫ్ రెవెన్యూ వుండకూడదనే సూత్రము ఎందుకు వచ్చినదంటే థర్డ్ వీల్ ఆఫ్ ది అడ్మినిస్ట్రేషన్ అని, కాబినెట్ విథిన్ కాబినెట్ అని, దీనివల్ల ఆలస్యము జరుగుతోందని, పరిపాలన తొందరగా జరగాలంటే మధ్యనవున్న ఈ బోర్డు పూర్తిగా తీసివేయాలని, కలెక్టరుకు, సెక్రటేరియట్‌కి మధ్యన ఏమీ లేకుండా వేగముగా పని చేయాలని కోరాము. అది జరగలేదు మామూలు విధానం జరెగుతున్నది బోర్డ్ ఆఫ్ రెవెన్యూ కంటె మోర పవర్‌ఫుల్ బ్యూరోక్రట్. ఇంకా అధికారాలు యివ్వవచ్చు. ఈ పవర్స అన్నీ ఆయన చలాయించడము తప్ప అంతకంటె మించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్ ఏమీకాదు. ప్రజల మనస్సు తెలుసుకొని ప్రజలకు వేగముగా ఫలితాలు అందించే దృక్పథముతో ఏర్పాటు కాలేదు. మెకానికల్ సైడ్, అడ్మినిస్ట్రేటివ్ సైడ్,స్ట్రక్చరల్ సైడ్‌న రిఫారమ్స్ తీసుకొనివచ్చే ప్రయత్నములో ఎవరి శక్యమా ఏమిటో తెలియదు. నర్సారెడ్డిగారు ఎంతవరకు చేస్తున్నారో అది తెలియదు. వారు రిఫారమ్ చేయగలిగిన మనిషి కావి

చేస్తున్నట్లుగా కన్పించదు పరిపాలనలో ఆలస్యము, ఇన్ఎఫిషియెన్సీ అనేది ఎప్పటి మాదిరిగానే వుంది. మొత్తము అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్‌లో ఒక భాగము కావాలి. అనేక వాగ్దానాలు చేసివున్నారు. విలేజి అడ్మినిస్ట్రేషన్‌నుంచి మార్పు చేస్తున్నానన్నారు చేయడానికి అడ్డంకి ఏమిటి ? ఎన్ని మంత్రివర్గాల కాలము నుంచి రైతులను పాస్ బుక్స్ యిస్తామని వాగ్దానాలు చేశారో చెప్పండి. 30 సంవత్సరాల నుంచి వాగ్దానాలు చేస్తున్నారు. విలేజి ఆఫీసర్ల దగ్గర అవసరమైన భోగట్టా వుండి వారు స్వేచ్ఛగా వ్యవహారము చేయడానికి అవకాశము కలుగ చేస్తున్న పరిపాలనా విధానము సాగుతున్నది. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ ఒక అడ్మినిస్ట్రేషనా ? ఉద్యోగులు, మంత్రివర్గము దీనిగురించి పరితపించవలసిన అవసరం వుంది దేనికొరకు డైరెక్ట్‌రేట్ పెట్టాలి ? అవసరమైతే మరో ఇద్దరు ఆఫీసర్లను వేయండి అంతేకాని జిల్లా కలెక్టరు సెక్రటేరియట్‌కు మధ్య ఈ బోర్డు ఎందుకు ? విలేజి ఆఫీసర్, ఆర్ ఐ తహశీల్దారు, ఆర్ డి ఓ అసలు సబ్ కలెక్టరు మధ్యలో ఎందుకు ? ఇవన్నీ వుండుటవల్ల పెట్టిన కాగితము హైదరాబాదు చేరడానికి 6 మాసాల టైము పడుతోంది అందువల్ల మధ్యన వున్న సబ్ కలెక్టరు ఆఫీసు పోవాలి. వారు దేనికి ? తాలూకా లెవెల్‌లోనే కొంచెము పెద్ద ఆఫీసర్‌ని వేసి ఎక్కువ బాధ్యతలు యివ్వండి బోర్డుకు అప్పిలెట్ పవర్స్ వున్నాయి రివిజనరీ పవర్స్ వున్నాయి. ఆ పవర్స్ అన్నీ ఏ విధంగా ఎలకేట్ చేయాలి ? ఈ పవర్స్ అన్నీ ఏ విధంగా ఎలొకేట్ చేయాలో ఆలోచన చేయకుండా సులువైన మార్గమును కనిపెట్టారు. కమీషనర్లను పెట్టి బోర్డు మెంబర్ల పవర్స్ అన్నీ వారే ఎక్సర్‌సైజ్ చేయాలన్నారు ఆలోచన చేయలేరని చెప్పను కాని ఆలోచన చేయలేక, టైమ్ లేకనో మొత్తముమీద ఉపయోగములేని అన్‌ఫిట్ విలువలేని రిఫారమ్ తీసుకువచ్చారు. వర్యా చేయని రిఫారమ్‌ని వెంగళరావుగారు చేస్తున్నారని ఆనాడు అభినందించాము. వన్‌మాన్ కమిటీ రిపోర్టును అమలు చేస్తారా లేదా అని అడిగితే తప్పకుండా అమలు చేస్తున్నాను అని అన్నారు

11-50 a.m. ఏనుగును తీసుకువస్తామన్నారు ఆఖరుకు గుర్రం కూడా రాలేదు. నక్కకిల్ల అయింది ఇటువంటి రిఫార్మ్స్ తీసుకురావడం బూటకము. కలెక్టర్ ఫర్ కోపరేషన్. కలెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్, కలెక్టర్ ఫర్ మార్కెటింగ్, కలెక్టర్ ఫర్ ఇంజనీరింగ్, కలెక్టర్ ఫర్ ఎవ్విరిథింగ్ అండ్ నథింగ్ అని ఎన్నో పెట్టారు. ఈవిధంగా చేసే బదులు డిపార్టుమెంటు హెడ్స్‌కు పవర్స్ ఇస్తే సరిపోతుంది కమిషనర్ అని వేసి కాకినాడలోనో, రాజమండ్రిలోనో కూర్చునే బదులు ఈ త్రి పీల్డు సిస్టమ్‌ను తీసివేసిబోర్డు ఎక్సర్‌సైజ్ చేసే పవర్స్ కలెక్టర్‌కు ఇచ్చి ఎపిలేట్, ఆర్ రివిజినరి ఆర్ సచ్ పవర్స్ సెక్రటేరియట్‌లో ఒక జాయింట్ సెక్రటరికి ఇచ్చి వేగంగా పరిపాలన జరిగేటట్లు చేస్తే రిఫార్మ్ చేసినట్లు అవుతుంది. సబ్ కలెక్టరు ఎబాలిషన్, బోర్డు ఎబాలిషన్, డైరెక్టరేటు ఎబాలిషన్ సక్రమంగా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri M. Narayana Reddy (Bodhan) —Mr. Deputy Speaker, Sir I welcome this Bill which was long over-due--better late than never. Abolotion of Revenue Board was long over-due. During its

190 years' career, at every stage and time it was sought to be abolished But some how or other, circumstances prevented its abolition

Now, in this context, I want to put across a point whether by abolition of the Board, we have achieved the objective of abolition and if we have not achieved, then there is need for further amendment of this Bill and proper modification of clauses on Commissioner Administration May I invite your attention to the Statement of Objects and Reasons of the Bill ? You will kindly see on page 13 of the Bill, it is stated

"The question of abolishing the Board of Revenue and replacing it by another set up more suited to the present times has been engaging the attention of the Government for some time past as one of the important measures of administrative reforms."

Two words I emphasise 'more suited and present times'.
"With this end in view, the Government appointed a 'One Man Committee' headed by Sri S R Kalwar, I. C S (Retired), to examine the proposal in all its aspects The Government after careful examination of the report submitted by the said Committee, have decided to abolish the Board of Revenue and to appoint Commissioners in its place to function as independent heads of department."

Mr Deputy Speaker, Sir, here the Government appointed a One Man Committee to examine the alternative after the abolition of the Board. I want to ask whether the recommendations of the Kalwar Committee were accepted with regard to replacement of the Board. As far as I can see from the recommendations, they were not accepted. We have abolished the Board in name But, unfortunately, a reading of this Bill as well as the notification issued for the constitution of the Commissioners allotment of subjects, exercise of their powers, shows that there is absolutely difference between the two. The Board is there for all purposes, except as a corporate or collective body meeting now and then

In the Financial memorandum appended to the Bill you will notice the following;—

"With the abolition of the Board of Revenue in its present form from 1st February, 1977, the existing posts of officers and subordinate staff in the office of the Board of Revenue will be allotted amongst the four new offices . . ."

The entire staff and parafernalia of the 190 years old Board has been allotted to the Commissioners.There is absolutely no change I want the honourable Minister to explain in what manner the appointment of the Commissioners in the present form will be made. I welcome the appointment of the Commissioners, but the manner in which they

are now asked to function is not proper according to me. There should have been an improvement and for that reason I see there is hardly any difference between the old Board and, I should say the new Board in a different guise Well we lost the wisdom of the corporate and collective body, without achieving any thing more, by having independent Commissioners, for two reasons If you see the recommendations of the various committees appointed by our own State Government, the integrated State of Madras and also the All India Administrative Reforms Commissions every where it is suggested that after the abolition of the Revenue Board, there must be independent Commissioners at the regional level, at the State level, and each must function with different port-folio or subject and they should become ex-officio Secretaries to Government That is very important so that the files should not again originate in the Secretariat from the L D C or U D C and go to the Secretary and Minister The Civil Supplies Commissioner or the Member of the Board hitherto was declared ex-officio Secretary of Agriculture and he used to submit files directly to the Minister or the Chief Minister The same pattern was suggested by Mr Kaiwar, a one man committee I want to know what are the reasons that weighed with the Government in rejecting the suggestions or main recommendations of the Kaiwar Committee ? Here, some officials did not like this arrangement If it is so, then, what is the improvement that we have achieved by abolishing the Board and appointing the Commissioners ? I want to draw your kind attention to the recommendations of Kaiwar Committee You will kindly see, Mr Kaiwar referred to the proceedings of this House——the proceedings of the Budget discussions in March, 1975 In Chapter 15 of his report, he says·

"Having due regard to the circumstances in which this Committee was constituted, and having due regard to the Budget discussions (March 1975) when a statement was made on the floor of the House by the Chief Minister that the Board of Revenue will be abolished, this Committeee proceeded on the basis that the Board of Revenue (in its present form) will be abolished and the Committee's task was suggest the 'How of it' Also, the Committee had to consider and report on legal, administrative and financial implications and any other ancillary matters arising therefrom."

Mr. Kaiwar suggested a particular pattern — four Commissioners having separate subjects like, a full time Commissioner for Commercial taxes, a Commissioner for Excise, a Commissioner for Survey and Settlement and a Commissioner for Civil Supplies. But we are not having them as suggested or recommended by Mr Kaiwar. We are having a Commissioner for Civil Supplies combined with the subject of Excise.

the present Civil Supplies Commissioner is also having the subject of Excise Rs 100 crores revenue is derived from Excise and civil supplies is equally an important subject. Both of them are combined and given to one Commissioner as against the recommendation of the Kunwar Committee. We must know what are the reasons that weighed with the Government for deviating from the recommendations of the One Man Committee.

On page 95 (Volume I) of his report, Mr Kunwar has said. "This Committee has examined the issue of conferring exofficio Secretariat status on Heads of Departments and recommends that after the abolition of the Board, the Commissioners administaring the subjects, Commercial Taxes, Excise, Survey and Settlements be all designated, exofficio Secretaries to Government and the Revenue Secretariat be reorganised on the lines recommended in the Ramachandra Reddy Committee Report (1964-65)."

That is, again, to say that the abolition of Revenue Board would make some sense and would give some meaning when the independent Commissioners are made ex-officio Secretaries and when they submit their files and proposals direct to the Government without any media of the Secretariat staff and the set up at the Secretariat level. I suggest to the hon, Minister that it is not too late even now for doing a good thing. Let the Commissioners not sit as separate entities in the old structures and buildings of the abolished Revenue Board Let them sit in the Secretariat as a part of the Secretariat Department. You can have two wings of the Secretariat Department—one for the revenue side and the other for the administrative and regulative or policy farmulation side. And on the revenue side, they can submit proposals direct to the Government Otherwise the purpose of creating Commissioners and abolishing the Revenue Board in order to avoid delays would never be achieved and the Commissioners would virtually act as Revenue Board without meeting once in a week or 15 days or a month Therefore, my suggestion would be, let them be declared as ex-officio secretaries just as the Civil Supplies Commissioner has been designed as ex-officio Secretary

The appelate powers havebeen transferred to the Commissioners 12-00 noon
Not only that; Government reserve the power to transfer powers of other departments or authorites to these Commissioners — the powers which have been exercised hitherto by the Revenue Board. In that case, the Commissioner would not only have the appelate powers that vested in the Revenue Board, but they may also got some powers. In such a situation, single Commissioner would not be able to control the entire Department as Head of Department effectively if he is given the power of regulation, if he is given quasi judicial powers of hearing appeals and revision, as was done by the Revenue Board. I would suggest: let the Commissioners function independently in their subjects for superintendence and for supervisory jurisdiction. As far as appeals are concerned, the jursidiction for hearing appeals etc. appeals of all the departments, which were previously heard by the

Revenue Board can be transferred to an appelate Tribunal just as we have an Appelate Tribunal for Commercial Taxes, only At present the Appelate Tribunal is presided over by a District Judge for hearing of appeals of the Commercial Taxes Department Similar Tribunal can be extended Just as we have administrative Tribunal, all the appeals arising from revenue from excise matters, commercial taxes can all be heard by one single Tribunal thereby diverting the power of hearing of appeals from the Commissioners and entrusting them to quasi judicial body, and at the same time reducing the work-load of Commissioners.

Instead of a Head of the Department for the entire State, we can have as well regional Commissioners. While evolving a new system of administration, we must also consider the size of our State. There are 21 districts The distance between Srikakulam and Adilabad, the population, the work-load we would have should be considered. If we simply create Comissioners and Heads of Departments, it may be difficult for each Commissioner to tour the entire State, even once a year Therefore I would suggest that in order to have effective control on administration at the district level and taluk level, it would be better to introduce the regional Commissioners as suggested by KaiwarCommittee I am only re inforcing my argument. They would also exercise powers on Panchayat Raj Department and have control over that department Since we do not have any head of the Department for the Panchayat Raj, people are required to come to the Secretariat Regional Commissioners for 3 or 4 districts having powers over revenus administration, issigation and panchayati raj would go a long way in streamlining the administration on of the State. Otherwise, the present set up suggested in the Bill in the place of the Revenue Board, I am afraid, would not serve the purpose for which the Revenue Board has been abolished and for which we have all agitated and demanded also Therefore, in order to have an effective alternative set up in the place of the Revenue Board, what I would suggest is that what is recommended by Kaiwari Committee may kindly be implenmented in letter and spirit so that we may have an upto date set up which can meet the present needs and demands of the people without any delays and thereby improve the image of the administration even at the lowest level

Thank you, Sir.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్):—అధ్యక్షా యీ రెవెన్యూ బోర్డు రద్దు చేయడానికి ప్రవేశపెట్టబడిన బిల్లును నేను సమర్థిస్తున్నాను స్వాతంత్ర్యము వచ్చినప్పటినుంచి కూడా ప్రజలు. శాసనసభ్యులు, మంత్రులు యీ రెవెన్యూబోర్డును రద్దుచేయాలని దానివల్ల ఉపయోగము లేదని, ప్రజలకు న్యాయము జరగడము లేదని విమర్శిస్తూ ఉన్నారు. ఈ బోర్డు రద్దు చేయాలన్నపుడు అధికారులు మాత్రము పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఈ బోర్డును రద్దుచేస్తే ప్రత్యామ్నాయముగా యీ వ్యవస్థకు ఏది పెట్టాలని ఉద్దేశ్యముతో యింతవరకు ఆలోచన జరిగింది. ఏమయినా యీ బిల్లుమ నేను అభినందిస్తున్నాను. ఎట్టకేలకు మన ప్రభుత్వము మండ రెవెన్యూ మినిష్టరుగారు

యీ బిల్లును ప్రవేశపెట్టినారు. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను ఈ బోర్డు ఆఫ్ రెవెన్యూ వ్యవస్థ పోయినందువల్ల కమిషనర్స్ వస్తున్నారు. Old wines in new bottles అని కొందరు అంటున్నారు ఓల్డ్ వైన్ యిన్ న్యూ బాటిల్స్ అంటున్నారు. బోర్డు ఆఫ్ రెవెన్యూ అనే వ్యవస్థను పెట్టి పరిపాలన సాగించిన తరువాత మనకు వున్న అనుభవం దృష్ట్యా ఎప్పుడైనా యీ కమీషనును రద్దు చేస్తారనుకుంటున్నాను. ఈ కమీషన్సు బోర్డు ఆఫ్ రెవెన్యూ పాత్రనే నిర్వహిస్తాయి సీటీ వల్ల ముఖ్యంగా ప్రజలకు న్యాయం జరగదనుకుంటున్నాను దుబారా ఖర్చులు, జాప్యం వుంటాయి కొన్నాళ్ళ తరువాత అయినా ప్రభుత్వం యీ కమీషన్సును రద్దు చేస్తే బాగుంటుందనుకుంటున్నాను. తహసిల్దారు, డి ఆర్ ఓ, కలక్టరు వుండగా యీ కమీషన్సు వల్ల ప్రజలకు పెద్దగా న్యాయం జరుగుతుందనేది లేదు. కొన్నాళ్ళ తరువాత అయినా యీ కమీషన్సును రద్దు చేస్తారని విశ్వసిస్తూ ధైర్యంగా యీ బిల్లు తెచ్చినందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి వెంకటేశం (కుప్పం) —అధ్యక్షా, రెవెన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకిస్తున్నాను 1808 లో బ్రిటిష్ హయాములలో రెవెన్యూ అవసరాలకు బోర్డు ఆఫ్ రెవెన్యూను ఏర్పాటు చేయడం అయింది. ఈనాడు మేము బోర్డు ఆఫ్ రెవెన్యూను రద్దు చేశామని చెబుతూ సెపరేట్‌గా కమీషన్సును ఆ స్థానములో పెట్టామని ఈ బిల్లులో వుంది. ఛేంజెస్ ఏమి చేసినట్లు లేదు In the place of the Board, you have called them Commissioners అది తప్ప ఏమీ లేదు ప్రభుత్వం సెపరేట్ ఎంటిటి పెట్టింది, కమీషనరు ఆఫ్ సివిల్ సప్లయిస్, కమీషనరు ఆఫ్ ల్యాండు రిపోర్ట్సు అని బోర్డ్సు పెట్టారు, where is the necessity for this Board ? Why sohuld we not ammalgamats with the Government itself ?Why sohuld we stick to the old system? కనుక బోర్డును తీసి వేశామని కమీషనును ఓపెన్ చేశామని, బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించుమంటే అర్థం ఏమిటి ? What are the changes that you have brought in this ? ఏమీ లేదు, ఎందుకు మళ్ళీ పాత సిద్ధాంతానికి పోవాలి ? బోర్డు ఏబాలిష్ చేయాలంటే చేయండి, వయా మీడియా ఎందుకు ? Why should there be some other functionnig then as a Board ? బోర్డును కంప్లీటుగా ఏబాలిష్ చేసి కమీషన్సును ప్రభుత్వములో కలపండి. Let there be only the district level and the Government level. Let there not be the Board or Commissioners' officers in between. Therefore I oppose this Bill.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు) : — అధ్యక్షా, ఈ బిల్లును తెచ్చి 12-10 p.m.
నందుకు ఇన్ ప్రిన్సిపుల్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి. చాలాకాలముగా చేయలేనిది చేశారు. కాని యిది నామమాత్రం తప్ప ప్రయోజనం లేదు. బోర్డు ఆఫ్ రెవిన్యూ సూపర్ బాడీగా వుంది అందులో వున్నటువంటి పడుగురు సప్త దిక్పాలకులుగా ఉంటున్నారు. సూపర్ ఇంటలిజెంటు అనుకొని ఎవరికి సబార్డినేటుగా ఉండకుండా, మంత్రులను కూడా లెక్కచేయవలసిన అవసరము లేదనుకుంటారు. మరి అటువంటి బాడీ ప్రభుత్వం చేయాలనుకున్న చర్యలకు వ్యతిరేక

ముగా ఉంటుందని దానిని ఎబాలిష్ చేశాము, కాని లాభము ఏమిటి? అసలు ఈ ప్రభుత్వానికి నిజంగా ఒక సరైనటువంటి వెన్నెముక లేదు. సెక్రటేరియట్ లెవలు, ఆ పైన సో-కాల్డు యింటలిజెంటు ఎడ్మినిస్ట్రేటర్స్ అనే వారి సంకెళ్ళ నుండి ఈ ప్రభుత్వం తప్పించుకోలేక పోతున్నది. కనుక వారు మాకు వున్న సూపర్ స్ట్రక్చర్ పోతుందని బోర్డ్ ఆఫ్ రెవిన్యూ మెంబర్స్ అనే పేరున తీసి కమీషనర్స్ అనే పేరు పెట్టారు అంటే ఒక బోర్డు ఆఫ్ రెవిన్యూను ఎబాలిష్ చేసి ఏడు బోర్డు ఆఫ్ రెవిన్యూస్‌ను సృష్టించారు అంతకు తప్ప యిందులో జరిగింది ఏమీ లేదు ఆ ఎచ్చేటువంటి కమీషనర్స్‌కు ప్రత్యేకమైన మనస్తత్వం ఉంటుంది, అన్ని వారికే తెలుసు, యింకొకరికి తెలియదని, మంత్రులకు తెలియదు, వారు చదవరు, చాలామందికి చదువు రాదు, మేము చెప్పింది వారు వినాల్సిందే అనే సూపర్ మనస్తత్వం వున్న వారిని కమీషనర్స్‌గా సృష్టించాము. మొదట నుండి కోరింది, డిపార్టుమెంటులో విలీనం చేయాలని అప్పుడు ఆ మనస్తత్వం పోతుంది భాగస్వామి అవుతారు అని, కాని అదే సిస్టం కంటిన్యూ చేస్తున్నారు, ఆ కంటిన్యూడ్ సిస్టమ్‌లో అసలు బ్రిటిష్ వారు పోయినా కూడా మనకు మిగిలిన వారసత్వాలలో రెవిన్యూ సిస్టం వుంది. ఈ సిస్టం మార్చవలసిన అవసరం వుంది. బోర్డు ఆఫ్ రెవిన్యూ లెవలులో మిగతా లెవల్సులో కూడా మార్చాలి విలేజి సిస్టం, తహసీల్ సిస్టం, కలక్టరేట్ సిస్టం, యివి అన్ని లోపభూయిష్టంగా వున్నవి. విలేజ్ లెవలు తీసుకోండి, విలేజ్ ఆఫీసర్స్ వస్తారు, యింతవరకు డెఫిసిట్ ఎక్కౌంట్ సిస్టం లేదు, కరణం బాకీల లిస్టు యిస్తే మునసబు వసూలు చేయాలి కరణం బాకీల లిస్టు యివ్వలేదు, మునసబు వసూలు చేయలేదు అంటాడు, యింతవరకు ఎటువంటి కలక్టర్స్ వచ్చినా, అందులో మార్పు తీసుకు వచ్చి, గ్రామ కరణం చేత గ్రామ మునసబుకు లిస్టు అందించేట్లు చేయలేదు సమ్ వశా, మేనేజ్, అనే స్లోగన్ తప్ప యిప్పించగలిగినటువంటి మినిస్టర్స్ గాని కలక్టర్స్ గాని యింతవరకు రాలేదు. ఇది యదార్థము. పైగా తాలూకా ఆఫీసును తీసుకోండి. It is a place of corruption and confusion. తాలూకా ఆఫీసు అంటే, అంతకంటే దారుణమైనటువంటి ఆఫీసు ఈ ప్రపంచంలో ఎక్కడ ఉండదు. వారి డ్యూటీస్ ఏమిటో వారికి తెలియదు, మనకు తెలియదు. అన్ని డ్యూటీస్ వున్నవి. అందరి మీద వున్నవి. తహసీల్దారు కొరకు 30 రోజులు ప్రయత్నం చేస్తే ఒక నిమిషం దొరుకుతాడు. హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ తహసిల్దారు, గుమాస్తాలు తప్ప ఎవరు దొరకరు, అందుకని తహసిల్ ఆఫీసు సిస్టం గురించి ఆలోచించాలి. ఈ సిస్టం ఫేల్ అవుతున్నది. తహసిల్దారు అనేవాడు, బోర్డు మెంబర్సు, మినిస్టర్లు వచ్చే పోయేవారికి మంచినీళ్ళ దగ్గరనుండి పడక వరకు చూచుకోవాలి. అందుకని హ్యూమరస్‌గా చెప్పడం జరిగింది. తహసిల్దార్ ఫర్ రిసెప్షన్ అండ్ సెండాఫ్ అని ఆఫీసు పెడితే వచ్చేవారికి దండలు వేయడానికి పోయేవారికి సెండాఫ్ యివ్వడానికి వీలుంటుందని. తాలూకా ఆఫీసు అనేది యింత దారుణంగా వుంది. గ్రామ లెవలులో చిన్న తప్పు జరిగితే అంత కంటే పెద్ద తప్పు తాలూకా లెవలులో యింకా అంత కంటే తప్పు కలక్టరేట్ లెవలులో జరగడమనేది చూస్తున్నాం. ఛీఫ్ సెక్రటరీ నుండి

యిన్‌స్ట్రక్షన్స్ పోతూ వుంటాయి రిప్లయిస్ యివ్వమని. మనందరి అనుభవము, కూడా లెటర్సు వ్రాస్తే, మర్యాదస్తులు ఎవరైనా వుంటే ఎక్నాలెడ్జ్‌మెంటు వస్తుంది, అంతే తప్ప చర్య తీసుకుంటున్నామని గాని యీ చర్యతీసుకున్నామనిగాని యీ సమస్య యీ స్టేజిలో వుందనిగాని సమాధానం రాదు. ఇక్కడ వున్న 300 మంది సభ్యుల యొక్క అనుభవం యిది, వారిని అడిగితే చెబుతారు. 20 పాయింట్సు ప్రోగ్రాం వుంది, చెట్ల ప్రోగ్రాం పలకల ప్రోగ్రాం మీరో ప్రోగ్రాం, యివన్ని వున్నాయి, ప్రతి ప్రోగ్రాం మా మీదనే పడుతున్నది అంటారు కాబట్టి దీనిని కూడా పునరాలోచన చేయాలి ప్రజల అవసరము కలక్టరుకు తెలియాలి. కైవారు కమిటీలో వ్రాశారు. లో–లెవలులో పని చేసేవాటి గురించి పరిశీలన చేయాలని. అందుకని అలాంటి వాటిని విచారించడానికి కమిటీని వేయాలి. బోర్డు పోయింది గాని బి. ఎస్ ఒ అనేది వున్నవి మనుస్మృతి, వేదాలు అర్థము అవుతాయి గాని అవి అర్థం కావు. దాదాపు 200 సంవత్సరాల క్రింద చేసిన రూల్సు, వాటినే ఆఫీసర్సు వారి అవసరముకొద్ది కట్ చేస్తారు, ఏదైనా రిప్రజంటేషను యిస్తే బి ఎస్. ఓ. ప్రకారము చేయడానికి లేదు అని చెబుతారు మా నియోజక వర్గములో పొత్తూరు అనే గ్రామం వుంది. అక్కడ వేయి తుమ్మచెట్లు వుంటే గ్రామస్తులంతా కొట్టుకొని పోతున్నారు, సర్పంచు పిటిషను పెట్టాడు, తహసిల్దారు వచ్చి రైతాంగం వేలం పాటలో పాడుకొని కొట్టుకోవచ్చని పై అధికారులకు రికమండు చేశాడు, కలక్టరు, దానిపైనా, ఫలానా బి.ఎస్.ఓ ప్రకారము లైఫ్ ట్రీస్‌ను వేలం చేయడానికి లేదు, ఎండిపోయిన చెట్లు వేయండి అన్నాడు, అన్ని ఎండిపోయిన చెట్లని వేలం చేశారు, దానికి కొంత డబ్బు వస్తే యిది చాలదని మళ్ళీ-రీ–యాక్షన్ అన్నారు, యిది అంతా అయిపోయేలోగా వేయి చెట్లకు పది చెట్లు కూడా మిగలలేదు. అంటే దాదాపు 10 వేలు, 15 వేలు రావలసిన ఆదాయం చివరకు 10 చెట్లు మిగిలాయి. ఆ బి. ఎస్. ఒ 24,25 కోట్ చేసి అది చేయడానికి వీలులేదని అన్నారు. అసలు ఆ బి.ఎస్ ఒను నామరూపాలు లేకుండా తగలబెట్టాలి. ఉన్నటువంటి పద్ధతిని అడాప్టు చేసుకోవాలి ఏ రకంగా చేస్తే వెంటనే దీనిని ఎగ్జిక్యూట్ చేయడానికి వీలు ఉంటుందని ఆలోచించి దానిని రీడ్రాఫ్ట్ చేయాలి ఈ కమీషనర్సు, ఆఫీసర్సు గురించి కూడా ప్రయోజనమైన రీతింకింగు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri P. Narsa Reddy·—Mr. Deputy Speaker, Sir, this is a very simple Bill which proposes to confer the statutory powers vesting in the Board of Revenue to the new set-up of Commissioners. The Board of Revenue is a creature of an enactment. and under many laws powers have been conferred upon the Board to exercise appellate powers. 12-20p m.

డిప్యూటీ స్పీకర్ సర్, ఈ శాసనం ద్వారా బోర్డు ఆఫ్ రెవిన్యూ ఎప్పుడయితే ఏర్పాటు అయిందో అప్పుడు కొన్ని అధికారాలు దానికి ఇవ్వబడ్డాయి. ఆ అధికారాలు అనేక శాసనాలద్వారా వారికి ఎఫిలియేట్ పవర్సు కాని ఒరిజినల్ పవర్సు కాని ఆ అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో సిబ్బంది వారి ప్రమోషన్సు గురించి

అప్పీల్సు కాని డిసిప్లినరీ ప్రొసీడింగ్సు అప్పీల్సు—మొదలైనవి ఈ రోజున బోర్డు ఆఫ్ రెవిన్యూలో పేర్కొని ఉన్నాయి. అందువల్ల ఎప్పుడైతే ఈ బోర్డు ఆఫ్ రెవిన్యూ రద్దు చేయబడిందో అప్పుడు ఆ పవర్సు అన్నీ గవర్నమెంటు ఎక్సర్ సైజు చేయవలసిన అవసరం ఏర్పడింది గవర్నమెంటుకు ఉన్న ఈ పవర్సు అన్నీ సెక్రటేరియట్‌లో కూర్చొని వేరియస్ డిపార్టుమెంట్సు అన్నీ చూడాలని అంటే సాధ్యం కాదు. అనేక ఆర్డినెన్సులు తీసుకొని రావాలి లేకపోతే ఆ యాక్ట్సుకు సవరణలు తీసుకొని రావాలి బోర్డు ఆఫ్ రెవిన్యూకు బదులు కమీషనర్సు అనో గవర్నమెంటు అనో తీసుకొని రావలసిన అవసరం ఉంది కైవార్ రికమెండేషన్సు ఏమిటి అంటే— ఇబ్బంది లేకుండా, అడ్మినిస్ట్రేషనులో ఎవరికీ అన్యాయం జరుగకుండా, లోపం జరుగకుండా యాక్ట్సు అన్నీ సవరించి కమీషనర్సుకు పవర్సు ఉండాలో లేక గవర్నమెంటులో ఉండాలో నిర్ణయించేవరకు అడ్మినిస్ట్రేషను నడవడానికి ఇదివరకు బోర్డు ఆఫ్ రెవిన్యూకు ఉన్న పవర్సు అన్నీ హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్సుకు మారిస్తే అడ్మినిస్ట్రేషనులో ఏ అడ్డంకి ఉండదనే అభిప్రాయం ఇచ్చింది అది మన లా డిపార్టుమెంటువారు, మా సెక్రటేరియట్ అంతా పరిశీలన చేసి బోర్డును తీసివేయడం వల్ల ఒక యాక్యూమ్ ఉండకుండా నలుగురు కమీషనర్సును హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్సుగా వేసాము. వారికి ఈ పవర్సు అన్నీ ఇవ్వాలనే చిన్న సవరణ ఇది. బోర్డును రద్దు చేసిన తరువాత రెవిన్యూ అడ్మినిస్ట్రేషను సెటప్ కాని బోర్డుకు సంబంధించిన అనేక బాధ్యతల గురించి కాని మేము ఈ బిల్లులో వివరించనక్కరలేదు అడ్మినిస్ట్రేటివ్ గవర్నమెంటు లెవెల్ ఎగ్జిక్యూటివ్ ఇనస్ట్రక్షన్సుతో ఇవన్నీ మార్పులు తీసుకొని వచ్చి బోర్డును ఎందుకు రద్దు చేయాలని చాలామంది గౌరవసభ్యులు అభిప్రాయపడుతున్నారు అలాగే అనేకమంది గౌరవసభ్యులు శ్రీ నూకల రామచంద్రా రెడ్డిగారి అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు కమిటీ 1965 లో సిఫార్సు చేసినటువంటి రికమెండేషన్సు గురించి ప్రస్తావించారు అలాగే కొంతమంది గౌరవసభ్యులు కైవార్ రికమెండేషన్సు గురించి ప్రస్తావించారు. వారి సిఫార్సులను పురస్కరించుకొని ఈ అడ్మినిస్ట్రేషనులో రిఫారం తీసుకొని వచ్చి అతితొందరలో కార్యక్రమాలు జరిగి ప్రజలకు వాటి ఫలితాలు అందాలన్నప్పుడు, అడ్మినిస్ట్రేషన్ బాగా ఉండాలన్నప్పుడు బోర్డు ఆఫ్ రెవిన్యూను రద్దు చేయవలసిన అవసరం వచ్చింది. అయితే గౌరవసభ్యులు ఆల్టర్‌నేటివ్‌గా ఒక సజెషను చేశారు ఇదివరకు రెవెన్యూ బోర్డు ఎలాగా ఉండేదో ఇప్పుడు కూడా అలాగే కమీషనర్సును పెట్టి వ్యవహరిస్తున్నారు, ఇందులో మార్పేమీ లేదని అన్నారు. గౌరవసభ్యులు శ్రీ ఎన్. రామాచంద్రా రెడ్డిగారి అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు కమిటీ రిపోర్టు చదివి ఉన్నారు అప్పటినుంచీ జరిగిన మన అసెంబ్లీ డిబేట్సు ఉన్నాయి. రెవెన్యూ బోర్డు ఎందుకు రద్దు కావాలని కూడా శ్రీ సి.వి.కె. రావుగారు ఇతర పెద్దలు తమ బడ్జెట్ స్పీచెస్‌లో చెబుతూ వచ్చారు బోర్డు ఉంటే ఈ డిలేస్ పోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి వీలులేదు. బోర్డు ఉండడంవల్ల అడ్మినిస్ట్రేటివ్ డిలేస్ అవుతున్నాయి కనుక బోర్డును తీసివేయాలని కొంతమంది గౌరవసభ్యులు అన్నారు. పర్సనల్ లయబిలిటీ లేదు

బోర్డులో 5. 6 మంది కమీషనర్లు ఉంటారు. ఏమైనా ఇష్యూ వస్తే బోర్డు తరపున సిఫారసు చేసి గవర్నమెంటుకు పంపుతారు ఇదివరకు ఏ వ్యవహారం అయితే ఉందో అది మంచిది కాదని చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. ఈనాడు సెక్రటేరియట్ ఉంది, లెజిస్లేచర్ ఉంది, కాబినెట్ ఉంది వీరు నిర్ణయించే ప్రకారం ఈనాడు అమలు చేయడానికి మధ్యలో ఆఫీసర్ల బాడీ ఉంది. వీరందరూ విమిష్టిగా కూర్చొని వారి సలహాలు ఇవ్వడం కాని ప్రజాస్వామ్య సూత్రాలకు కాని, మన ఆలోచనకు కాని భంగకరం కాదని సలహా ఇచ్చారు. ఈ రోజున రెవెన్యూ బోర్డే ఉంటే బాగుండేది. ఇలాగ కమీషనర్లను పెట్టి ఎందుకు చేశారని గౌరవసభ్యులు అంటే నేను ఏమీ చెప్పలేను రెండు విధాలుగాను గౌరవసభ్యులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు అసలు డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను సెక్రటేరియట్ మధ్యలో ఏమీ ఉండకూడదని అన్నారు. డైరెక్టుగా సెక్రటేరియటే డీల్ చేయాలని అన్నారు శ్రీ ఎమ్. నారాయణ రెడ్డిగారు కైలార్ రికమెండేషన్ను గురించి చెప్పారు ఆరుగురు రీజినల్ కమీషనర్లను పెట్టి రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ మొదలైన సమస్యలన్నీ వారికి అప్పగించాలని అన్నారు. ఈనాడు ఈ రెండు సమస్యలపై కాబినెట్ కాని రెవెన్యూ సెక్రటేరియట్ కాని బాగా పరిశీలించారు. ఈనాడు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్సుకు ఎక్కువ పనులు అప్పగించి వారినే ఎక్స్ ఆఫీషియో సెక్రటరీస్‌గా పెడితే డిలేస్ ఉండవని-అలాగ చేస్తే బాగుంటుందని శ్రీ ఎన్. రామాచంద్రా రెడ్డిగారు చెప్పారు మేము కూడా అదే అభిప్రాయంతో ఈ నలుగురు కమీషనర్లతో సహా వీరికి ఎక్స్-అఫీషియో సెక్రటరీ స్టాటస్ ఇచ్చి వారిని హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్సుగా నియమించాము లాండు రెవెన్యూ కాని ఎక్సైజు కాని, సివిల్ సప్లయిస్ కాని తదితర వ్యవహారాలన్నీ ఇద్దరు, ముగ్గురు చూసుకోవాలని అంటే సాధ్యం కాదనే అభిప్రాయంతో హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సును నియమించి వారిని ఎక్స్ అఫీషియో సెక్రటరీగా నిర్ణయించాలని గవర్నమెంటు అభిప్రాయపడింది. ఈ లోగా సెంట్రల్ గవర్నమెంటు హోం సెక్రటేరియట్ వారు ఏమన్నారంటే-హెడ్సు ఆఫ్ డిపార్టుమెంటుకు ఎక్స్-ఆఫీషియో స్టాటస్ ఇవ్వడం మోడర్న్ థింకింగుకు భిన్నంగా ఉంటుందని, దీనివల్ల గవర్నమెంటుకు, డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషనులో హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు మధ్య పాలసీలో, ఆచరణలో తేడా వస్తుందేమోనని అభిప్రాయపడి దానిని ఆపారు. మేము మా రికమెండేషన్సులో, కాబినెట్ డెసిషనులో కమీషనర్లు అందరినీ ఎక్స్-అఫీషియో సెక్రటరీసుగా ఉండాలని తీర్మానించాము. దానిలో అభిప్రాయభేదం లేదు మాకు కొన్ని సూచనలు హోం మినిస్టరుగారినుంచి రావడం జరిగింది. అసలు ఈ కమీషనర్లు సిస్టం తీసివేసి డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను, సెక్రటేరియట్ మధ్యలో ఎవరూ లేకుండా కార్యక్రమాలు జరపాలనే అభిప్రాయం కూడా వచ్చింది. 12-30 p.m.
ఈనాడు కలెక్టరు కేవలం ఆనాటి రెవెన్యూ కలెక్టరుగా లేదు. ఈనాడు డెవలప్మెంటు అథారిటీగా జిల్లాలో అనేక కార్యక్రమాలను నడపడానికి కోఆర్డినేటు అథారిటీ. ఈనాడు రెవెన్యూ ఎడ్మినిస్ట్రేషనులోకి రెవెన్యూ బోర్డుకు సంబంధించిన

కార్యక్రమాలు వేరే వేరే ఆఫీసర్సు జిల్లా రెవెన్యూ ఆఫీసర్సు కానీయండి, లేక అసిస్టెంటు డైరెక్టరు సర్వే కానీయండి లేక వేరే ఆఫీసర్సు ఉన్నారు. ఎవరైతే నూతనంగా గెజిటెడ్ ఆఫీసర్సుగా ఉంటారో వాళ్ళు జిల్లాలో వ్యవహారం జరుపుతారు వాళ్ళంతా ఇంప్లిమెంటేషన్ మెషినరీ. వాళ్ళ నిర్ణయాలు ఒకేసారి మన సెక్రటేరియట్‌లో వాళ్ళు చెప్పింది ఇక్కడ పరిశీలనచేసి వాళ్ళకు సలహాలు అప్పటికప్పుడు ఇచ్చి ఆచరణలో పెట్టడానికి ఆదేశాలు ఇచ్చినట్లయితే అంత వ్యవధి ఉండి ఏదైతే ఎక్స్‌పర్ట్సు పరిశీలన జరగాలో సెక్రటేరియట్ లెవెల్‌లో జరగకుండా ఉంటుందేమోననే అభిప్రాయంతో జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ దృక్పథం మారింది కాబట్టి ఈ మధ్యలో ఒక హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఉండి వారు తుణ్ణంగా పరిశీలనచేసి సెక్రటేరియట్ పంపించినట్లయితే అతిత్వరలో మనం ఏ లక్ష్యానికి ఈనాడు ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ తీసుకరావాలనుకుంటున్నామో అది పూర్తిగా సాల్వు అవుతుందనే అభిప్రాయంతో ఈనాడు ఈ హెడ్సు ఆఫ్ ది డిపార్టుమెంట్సును నియమించడం జరిగింది We have taken a decision also Sir. We are working it out. We are at it దీనితో అంతా అయిపోయింది. బోర్డు ఆఫ్ రెవెన్యూ తీసివేశాము, నలుగురు కమీషనర్సును పెట్టాము మీరు బోర్డ్సు మార్చి వేశారు, ఆ మనుష్యులు ఎక్కడ ఉన్నారు. వాళ్ళందర్ని తీసివేసి ఇంకోకళ్ళను పెడితే మార్పు వచ్చునేమో అనేది సమస్య కాదు. సమస్య ఏమంటె స్టెపు బై స్టెపు ఉయ్ షల్ హేవు టు గో మనం ఈనాడు ఏ వ్యవస్థనైతే ఏ విధానాన్ని అవలంభించాలనుకొంటున్నామో దానిలో క్రమేణా మార్పులు తేవాలి గాని ఒక్కసారే ఇక్కడనుండి అక్కడికి తీసివేయకూడదు మనం అనుకున్న ప్రకారం ఏదన్నా కార్యక్రమం చేయాలనుకుంటే ఏ కార్యక్రమం అవలంభించాలనుకుంటున్నామో దానిలో ఏమన్నా జాప్యాలు జరిగినట్లయితే ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఇది ఒక స్టెపు తీసుకొన్నాను. హెడ్సు ఆఫ్ ది డిపార్టుమెంట్సును నియమించి వాళ్ళు డైరక్టుగా ప్రభుత్వానికి రెస్పాన్సిబుల్‌గా ఉండి ఈనాడు కార్యక్రమాలు చేయడానికి వాళ్ళు కేవలం రికమెండింగ్ అథారిటి వాళ్ళు అక్కడ డెసిషన్ తీసుకుని వాళ్ళే అక్కడ చేస్తారు అదేది కాకుండా ఇక్కడ సెక్రటేరియట్‌నుంచి మన పాలసి ప్రకారం, కేబినెట్ నిర్ణయం ప్రకారం అసెంబ్లీ ఆదేశించిన ప్రకారం దానిని ఎఫెక్టివ్‌లీ ఇంప్లిమెంటు చేయడానికి హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సు ఉన్నారు తప్ప ఇంకో విధంగా లేదు. అనేకమంది గౌరవ సభ్యులు తాలూకా ఆఫీసు గురించిగాని, కలెక్టరు ఆఫీసుగురించి గాని అనేక సలహాలు ఇచ్చారు తప్పకుండా ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో మార్పులు తేవలసిన అవసరం ఉంది అది మనం చేస్తూ ఉంటాము. దానిలో ఎలాంటి సందేహం లేదు. నారాయణ రెడ్డిగారు కైవార్ రిపోర్టులో చెప్పినట్లు 6 జోనల్ కమిషనర్సును వేయడం అనేది మీరు ఎందుకు అవలంభించడం లేదన్నారు. రంగదాసుగారు చెప్పినట్లు నిజాం కాలంలోని సుబేదార్ల పద్ధతి అన్నమాట అది. వరంగలు, విశాఖపట్నం, కర్నూలులలో ఒకర్ని పెట్టేసి ఎక్కడికి అక్కడనే మూడు కలెక్టర్సు వర్కు చూడాలి. కైవార్ ఏమన్నారంటే ఈ సాలుకు హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సు ఈ లాండ్ రెవెన్యూ. ఇరిగేషన్ సంబంధం

లేకుండా 6 గురు కమిషనర్స్‌ను పెట్టాలన్నారు. అలా చేసినట్లయితే కొద్దిగా రంగదాసుగారు సెలవిచ్చినట్లు వద్దనుకుంటున్న డిలేస్ మళ్ళీ జరుగుతవేమోనని మా అనుమానం. ఎందుకంటే ఈ సుబేదారీ సిస్టం రీజనల్ కమిషనర్సు సిస్టం కర్ణాటకలో ఉంది మేము అక్కడికి వెళ్ళి ఆ సిస్టం ఎలా పనిచేస్తున్నది స్టడి చేశాము. ఒక సీనియర్ ఆఫీసరును కూడా అక్కడికి పంపించి దాని రూల్సు రెగ్యులేషన్సు స్టడి చేసి రిపోర్టు ఇమ్మన్నాను. నేను అక్కడికి వెళ్ళినప్పుడు అక్కడి రెవెన్యూ మంత్రితోను, ప్రతిపక్ష నాయకుడితోను, శాసనసభ్యులతోను మాట్లాడటం జరిగింది. వాళ్ళందరూ ఏక కంఠంతో ఈ రీజినల్ కమిషనర్స్ సిస్టం పనికిరాదు, గవర్నమెంటుకు గాని, జిల్లా ఎడ్మినిస్ట్రేషనుకు గాని దూరంగా ఉండి రీజినల్ కమిషనర్స్‌లో ఏకాభిప్రాయం లేకుండా, ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు తీర్పులు ఇచ్చుకుంటూ కో ఆర్డినేషన్ లేకుండా పోయింది, ఈ రీజనల్ కమిషనర్సు సిస్టంకంటే బోర్డును ఉంచితే మేలు అని అన్నారు. ఇప్పుడు వేరే వేరే రీజినల్ కమిషనర్సు ఉండి అక్కడ ఉండే సర్వీసు విషయాలు గాని ఇతర విషయాలు గాని ఎవరికి వారు డిసైడ్ చేసుకుంటూ పోయి, ఎవరికి వారే తీర్పులు ఇచ్చుకుంటూ పోయి, అక్కడినుంచి హైకోర్టు వారు అక్కడ ఏ కమిషనరు ఇచ్చాడు ఆయన దృక్పథం ఏమిటి అని ఇది అంతా సంధిగ్దావస్థలో పడి మనం డిసెంట్రిలైజ్ చేసిన పర్పస్ ఏ దృక్పథంతో అక్కడ రీజినల్ కమిషనర్సును పెడుతున్నామో అది పూర్తి అయినట్లయితే తప్పకుండా పెడితే బాగుంటుంది గాని ఏదో ఒక్క ప్రాతిపదికపై ఈ ఆశయంగా ఉంటే బాగుంటుంది అనే దృక్పథంతో కేవలం ఒక ఏర్పాటు చేస్తేనే ఇవన్ని అయిపోతాయి అనే ఆలోచన సరైనది కాదేమోనని భావిస్తున్నాను. సంవత్సరాలనుంచి ఉన్న విధానాలలో మార్పులు హటాత్తుగా ఇక్కడనుంచి అక్కడికి తీసుకురావాలంటే శాసనం ద్వారా గాని ఆర్డినెన్సు ద్వారా గాని సాధ్యం కాదు. అది ఆచరణలో పెట్టించడానికి క్రమేణా ఈనాడు మార్పులు తీసుకువస్తున్నాము. అతిత్వరలో ప్రజల సౌకర్యం కొరకు ఏ రిఫారమ్సు అవసరమో తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. కమిషనర్సు చేసినవి సెక్రటేరియట్‌లో ఎల్ డి సి. లు, చూసి అలక్ష్యంచేస్తారు అనేది ఒక విషయం చెప్పారు మేము డెసిషన్ తీసుకున్నాము. కమిషనర్ పరిశీతే మళ్లీ ఎవరో ఎల్. డి. సి. యు. డి. సి. చూడకుండా సెక్షన్ ఆఫీసరు ఇదివరకు గవర్నమెంటు జి. ఒ. లు, ఏమన్నా ఉన్నాయా, పాలసి డెసెషన్స్ గాని దానికి భిన్నంగా ఉన్నట్లయితే పుటప్‌చేసి డైరక్టుగా డెప్యూటి సెక్రటరికో అసిస్టెంటు సెక్రటరికో పంపించాలి. అతి తొందరలో కాగితాలు మూవ్ కావడానికి సెక్రటేరియట్ లెవెల్‌లో కమిటి కూడా వేశాము. అతి తొందరలో కాగితాలు మూవ్ కావడానికి చర్యలు తీసుకుంటున్నాము. సి. వి. కె. రావుగారు స్టేట్యూటరి రిజల్యూషన్ పెట్టారు. శాసనసభను పిలువకుండా ఆర్డినెన్సు జారి చేశారని వారు అన్నారు ఒక ఎమెండుమెంటు కోసం శాసనసభను పిలవడం అనేది వృధా ఖర్చు అని తప్ప ఇంకేమి లేదు. బోర్డు రద్దు చేసినప్పుడు అక్కడ వేక్యూమ్ ఉండకుండా హెడ్సు ఆఫ్ ది డిపార్టుమెంట్సును ఏర్పాటు చేయడానికి తప్ప ఇందులో మరేమి లేదు. ఎలాగైనా మీ ముందు పెడుతున్నాము కాబట్టి ఎవరిని అగౌరవ పరచాలనిగాని, సభను లక్ష్యంచేయకుండా ఈ కార్యక్రమం

చేస్తున్నామనే అభిప్రాయం గౌరవ సభ్యులకు ఉండడం సమంజసంగా ఉండదు. దయచేసి వారు ఆ రిజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ ఈ బిల్లును ప్యాసు చేయవలసినదిగా కోరుతున్నాను.

12-40 p m Sri M. Narayana Reddy —I have not suggested regional Commissioners Because the Hon'ble Minister quoted me, I am saying this I have suggested only in the case of land-reveune for the appointment of the Regional Commissioners My suggession was that what was the difficulty in not designating these Commissioners as Ex-Office Secretaries, as suggested by Mr. Kaiwar. There may be some reluctance on the part of the Secretaries. What is the material difference that is made in abolishing I only suggested in the case of land revenue combined with Panchayathi Raj and Irrigation Subedari does not apply to my suggestion

Mr. Deputy Speaker:—The question is

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Board of Revenue (Replacement by Commissioners) Ordinance, 1977 promulgated by the Governor on 21st January 1977"

The Motion was negatived and the Statutory Resolution was lost

Mr. Deputy Speaker —The question is

"The Andhra Pradesh Board of Revenue (Replacement by Commissioners) Bill, 1977 be taken into consideration".

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker —The question is·

"That Clauses 2 to 10 do stand part of the Bill."

The Motion was adopted.

Clauses 2 to 10 were added to the Bill

Mr Deputy Speaker —The question is:

"That Clause 1. Enacting formula and Long Title do stand part of the Bill".

The Motion was adopted and Clause 1, Enacting Formula and long Title were added to the Bill.

Sri P. Narasa Reddy:—Sir, I beg to move:

"The Andhra Pradesh Board of Revenue (Replacement by Commissioners) Bill, 1977 be passed".

Mr. Deputy Speaker.—Motion moved.

(Pause)

The question is:

"The Andhra Pardesh Board of Revenue (Replacement by Commissioners) Bill, 1977 be passed".

The Motion was adopted and the Bill was passed.

Stautory Resolution

Disapproving the A.P. Assigned Lands (Prohibition of Transfer Ordinance.)

Sri C.V.K. Rao: —Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Assigned Lands Prohibition of Transfers) Ordinance, 1977, promulgated by the Governor on 21st January, 1977".

Mr. Deputy Speaker -Motion moved

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Bill, 1977.

Sri P. Narasa Reddy:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Bill, 1977 be taken into consideration".

Mr Deputy Speaker:—Motion moved.

Sri M. Nagi Reddy—: Sir, I beg to move:

"In sub-clause (3)of Clause 2 delete the following words occurring at the end—

"and who has no other means of livelihood".

After sub-clause (3) of clause 3 add the following proviso—

"Provided that this sub-section shall not apply in case the Transferee is also a landless poor".

"In sub-clause (1) of clause 7 insert the following words between the words 'Assigned lands' and 'in contravention".

"in future" and

Add the following as sub-clause (2) after sub-clause (1) of clause 7 and re-member the other sub-clauses.

"Whoever transfers any assigned lands in contravention of the provisions of sub-section (2) of Section 3 shall immediately forego his right on the lands and the said lands shall be assigned to the other eligible landless poor by the Government."

Sri P. Narasa Reddy -Sir, I beg to move.

"After sub-clause (4), add the following sub clause: –

"(5) Nothing in this section shall apply to an assigned land which was purchased by a landless poor person in good faith and for valuable consideration from the original assignee or his transferee prior to the commencement of this Act and which is in the position of such person for purposes of cultivation or as a house-site on the date of such commencement".

and

"To Sub-clause (1) (b), add the following: –

"provided that the assigned land shall not be so restored to the original assignee or his legal heir more than once, and in case the original assignee or his legal heir transfers the assigned land again after such restoration, it shall be resumed to the Government for assignment to any other landless poor person".

Mr. Deputy Speaker :—Amendments moved.

12-40 p m Sri C V K. Rao :—I have already stated my reasons why am opposing the promulgation of Ordinance by the Governor on every pice of legislation without any relevance to its urgency, thereby bringing this House down and belittling the authority of this House Hence, I once again reiterate my stand that the Government will nct in future resort to such a strategem as not to have any regard to this House whatsoever It was so when emergency was promulgated by their Leader Smt. Indira Gnndhi. She is no more in power and that emergency has also been withdrawn We are living in new times and thetefore in future if the Government has got any legislation ot any proposal, let the Government bring that piece of legislation before this House and give full opportunity to this House to discuss and cnact into law.

ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేటాయించిన భూముల బదిలీపై నిషేధ చట్టం బిల్లు. 1969 సంవత్సరము నుండి కూడా పేద ప్రజలకు ఇళ్లు కట్టుకోడానికి గాని, వ్యవసాయము చేసుకోడానికి గాని భూములను కేటాయిస్తున్నామని ప్రభుత్వము చెపుతోంది. ఆ పేద ప్రజలంటే ఎవరో అన్న నిర్వచనము కూడా చేసేసారు. రెండున్నర ఎకరాలు మాగాణి, అయిదు ఎకరాలు మెట్ట భూమి ఉన్నవారు పేద ప్రజలు. వీరి ఒక్కరికే కాదు. ఆ హద్దులో ఉన్నవారికి కూడా వర్తిస్తుంది. ఇది బాగానే ఉంది. అయితే ఎవరికి ఇవ్వాలి, ఎందరికి ఇచ్చారు; ఏ సూత్రాల ప్రకారం ఇచ్చారు, ఏ కారణం పైన ఇచ్చారు మాత్రం తెలియదు ఏమైనా ప్రభుత్వం ఒక లెక్క తీసుకొని ఫలానా తాలూకాలో ఏ పేద ప్రజలకు ఇచ్చారో అన్నది తెలియదు ఏ ప్రియారిటీ క్రింద ఇచ్చారో తెలియదు సెంటు భూమి లేని వారు అన్న లెక్క ఏమైనా తీసుకున్నారా లేక సెంటు ఉన్నవారికా అది తెలియదు. ఇక పోతే సెంటు పైన వారికి ఏమయినా కేటాయించారా ? ఇవి ఏమీ మనకు తెలియవు. సుమారు 1969 నుండి ఈ పరిపాలనా వ్యవహారాన్ని పరిశీలిస్తూనే ఉన్నాను; ప్రశ్నలు వేస్తూనే ఉన్నాను. ఒకసారి నేను ప్రశ్న వేసినపుడు ఒక లిస్టు వచ్చింది. అందులో ఆడవారికి, మొగవారికి భూములు ఇచ్చినట్లు ఉంది. నేను వాళ్ల ఎడ్రసుల ప్రకారం కనుక్కుంటే అందులో కొందరు డాక్టర్లు ఉన్నారు, మరి కొంత మంది బాగా నే ఉన్నవారు కూడా ఉన్నారు. ఏదో ఇచ్చేసారు. కాని ప్రిన్సిపుల్ పాటించలేదు ప్రభుత్వాన్ని ఆర్డరులో పెట్టాలంటే అది మా చేతకానితనమే కాని ప్రభుత్వాన్ని అనవలసినది ఏమీలేదు. ఏమైనప్పటికి కూడా ఈ భూములు కేటాయింపు అసలు బిల్లుకు సంబంధించిన వ్యవహారం ఏమిటంటే ఈ కేటాయించిన భూములు ధనిక ఆసాముల చేతుల్లో పడిపోతూ ఉన్నాయి ఈ ధనిక ఆసాములను శిక్షించాలి అన్నదాని గురించి వచ్చినటువంటిది ఈ బిల్లు. ఈ పేదలకు ఇచ్చిన భూమిని ఈ అసాముల చేతుల్లో పడిపోకుండా ఆపడం ఎట్లాగ. ఉద్దేశము మంచిదే. అయితే నేను అడిగినటువంటిది ఎంత భూమి ఇచ్చారు, ఎంత భూమి ఈ ఆసాముల చేతిలోకి పోయింది? ఆ వివరాలు ఏమీ లేవు. పేదవారికి భూమి ఇస్తే ధనిక ఆసాముల చేతుల్లోకి ఎట్లా పోయింది ? వీరికి కేటాయించిన భూమి అన్యాక్రాంతము అయిపోయింది. ఇది

ఎట్లాగ జరిగింది ? చాలా అయింది అంటే చాలదు, మొత్తము చెప్పేటప్పుడు ఎంత జరిగింది అన్నది కావాలి. జరుగుతుందని నేను నమ్ముతాను. అందులో నమ్మకపోవడం అన్నది సమస్య కావేకాదు. భూమి వసతి అవసరం ఉన్నా లేకున్నా ఎవడో మన బంధువు ఉన్నాడు అని చెప్పి ఆర్.డి.వో. లకు అప్లికేషనులు పెట్టడము, ఇలాగ అవసరం ఉన్నవాడికి, లేనివాడికి ఇవ్వడం. ఈ సందర్భంలో ఆ మనిషి డబ్బుకోసమని ఏమయినా ఎలినేట్ చేశాడా, ఇది ఏమయినా పరిశీలించారా అని నేను అడుగుతున్నాను. లేకపోతే వాళ్ళకిచ్చినది పనికిరాని రాళ్లు రప్పలు ఉన్న భూమా ? అటువంటిది అయితే దానిని ఆ మనిషి బాగు చేసుకున్నాడా బాగుచేసుకోలేక పోయాడా ? బాగుచేసుకుందుకు అయితే డబ్బు ఉండదు, వచ్చే మార్గము ఉండదు ఆ భూమి మీద డబ్బు తెచ్చుకోడానికి వీలు లేదు ఇప్పుడు ఈ భూమి విషయంలో చూస్తే ఇది చాలామంది ఇతరులకు అన్యాక్రాంతము అయిపోయింది. దీనికి అసలు కారణం ఏమిటి ? మిగతా విషయాలు అట్లా ఉంచినా అవసరం ఉన్నా లేకున్నా మీరు ఇష్టము వచ్చినట్లు ఇచ్చేశారు. అది కొద్దిగానే ఉండవచ్చును. మనము మనిషికి భూమి ఇచ్చిన కారణం అతను దానిమీద బ్రతుకుతాడని కాని మనము బ్రతకడానికి అవకాశం కల్పించడం లేదు ఆ మనిషి బ్రతకడానికి అవకాశం కల్పించకపోవడం వల్ల ఆ భూమి అన్యాక్రాంతము అయిపోయింది. వర్గ భూయిష్టమైన సమాజంలో ధనవంతులు పేదవాడిని పీడిద్దామన్నప్పుడు పేదవాడికి తగిన పద్ధతిలో రక్షణ కల్పించకుండా చేసిన ప్రభుత్వం గుడ్డి ప్రభుత్వం. తన గుడ్డితనాన్ని కప్పిపుచ్చుకోడానికి అవతలవాడు లాగివేసుకుంటున్నాడు అని కాకుండా ఏ పద్ధతిలో అయితే దాని వివరాలు వస్తాయని అడుగుతున్నాను వాడు 10 రూపాయలు తెచ్చుకుంటాడో, చస్తాడో, ఏమి చేస్తాడో మాకేమీ తెలియదు ప్రచార సాధనంగా ధనవంతులను అరికట్టాము బీదవారికి యిచ్చాము అని చెప్పే వ్యవహారం కాదు. ప్రభుత్వం యొక్క సదుద్దేశాలను అమలుపెట్టడానికి యేమి నిర్ణయాలు వున్నాయి. డెలిగేటెడ్ లెజిస్లేషన్ విషయం తీసుకోండి. క్లాజ్ 4 ప్రకారం భూమి తీసుకొని దానికి రూల్స్ నియమాలు ప్రిస్క్రైబ్ చేసి ఎవరికి ఇవ్వాలో ఎవరికి ఇస్తారో నిర్ధారణ లేదు. ఈ డెలిగేటెడ్ లెజిస్లేషన్‌లో ఆ రూల్స్ ఏమిటి ? ఆ సూత్రాలు ఏమిటి అనేది ఈ విధంగా గాలిలో విడిచిపెట్టి క్లాజ్ 8 క్రింద గవర్నమెంటు రూల్స్ నియమాలు చేస్తాము అన్నారు. ఒక లెజిస్లేషన్ చేశాము అంటే మా ఉద్దేశాలు యివి అని స్పష్టం చేయండి. అలా చేయకుండా గాలిలో వదిలివేసి ప్రచారానికి వుపయోగించుకుంటూ పేదవారికి అన్ని లక్షల ఎకరాలు యిచ్చామని అంటే—యిచ్చారు, కాదనడం లేదు కాని యివ్వనివాడికి ఇవ్వాలి. ఇచ్చినవాడినుంచి లాగేసుకుంటున్నారు అంటే ఎందుకు లాక్కొనగలుగుతారు ? మీకు అధికారం లేదా ? ఈ పీస్ ఆఫ్ లెజిస్లేషన్ వచ్చేదాకా ? అదేమీ చెప్పడం లేదు. ఇవన్నీ లాక్కొని ఎవరిక యిస్తారు. మీకు ఇష్టమైనవారికి, మీ బంధువులకు, రాజకీయవాదులకు యిస్తారు. ఈ విషయాలన్నీ అస్పష్టంగా పెట్టినప్పుడు యిది శాపనం కాదు. మంత్రిగారు తెలివితేటలు వున్నవారు. ఆయన తెలివితేటలు చూచి

నేను ఆశ్చర్యపడతాను. ఈ విషయాలపై సంతృప్తికరంగా వుపయోగపడే విధానంలో సమాధానం యివ్వాలి. లేనివాడికి శిక్ష వేసినంతమాత్రాన కాదు. ఆ విషయాలన్నీ చూస్తానని నేను ఆశిస్తున్నాను. Thank you.

శ్రీ మహమ్మద్ రజబలి (ఖమ్మం) :—అధ్యక్షా, పేదవారికి కేటాయించిన భూములకు క్రయ విక్రయాలు చెల్లకుండా ఆ భూములు వారికే వుంచేటట్లు చేసేదిగా ఈ బిల్లు యున్నది. ఒకరకంగా వుద్దేశ్యాలు మంచివే అయినా దానిలో మనం యింకా చూడవలసినవి అనేకం వున్నాయి. ఎవరికి ఈ భూములు కేటాయించారో వాస్తవంగా మీదగ్గరకూడ సరైన సమాచారం లేదని అభిప్రాయపడుతున్నాను. రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు ఎవైలబుల్ లాండ్సు వున్నాయి. పోరంబోకు భూములు, గైరాన్‌లు, గట్ నంబర్లు, చెరువు లోతట్టులు, అదేవిధంగా కోస్తా ఆంధ్ర, రాయలసీమలలో కుంటలు, పోరంబోకులు మొదలైన ఎవైలబుల్ లాండ్సు వున్నాయి వాటిని సాగుచేసిన ప్రజలు, ఆరుమాసాలు పని దొరికి, ఆరు మాసాలు పని లేకుండా వున్న రోజులలో కాస్తో, కూస్తో గంజి త్రాగడానికి వినియోగించుకొనేందుకు ఆక్రమించుకొని చేస్తున్న భూములు పట్టాలు కాకుండా మిగిలిపోయిన సంగతి తెలుసు. తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా అడవిప్రాంతంలో డిఫారెస్ట్ చేసి రెవెన్యూ అఫిషియల్స్‌కు అప్పగించిన భూములను సాగుచేస్తున్నారు. ఆ భూములను భూమిలేని నిరుపేదలకు పంపకం చేయాలి. చేయకుండా వారిని తీవ్రంగా హింసించి జైలులో పెట్టడం జరుగుతోంది. వారి పంట జప్తు చేయడం పెనాలిటీస్ వేయడం జరుగుతున్నది. ఈ అనుభవాలన్నీ దృష్టిలో పెట్టుకొన్నా కూడ 5, 6 మాసాలక్రితం ఖమ్మం జిల్లాలో బూర్గంపాడులో మల్లెలపల్లి గ్రామంలో 250 మంది హరిజనులు సాగుచేస్తూ అనుభవిస్తున్నారు. వారిని విచక్షణారహితంగా రెండు నెలలు జైలులో పెట్టి వారిని అనవసరంగా వ్యయప్రయాసలకు లోనుచేసిన సంగతి తెలుసు. ఈ మధ్యలో రక్షణ పేరుతో తెచ్చిన బిల్లు, సమంజసమైన పరిస్థితులు వున్నప్పుడు యింకా చేయవలసింది చాల వున్నది. ప్రభుత్వ లెక్కలలో అనేకమందికి భూములు పంచినట్లుగా వున్నది. ఆ భూములు వారదగ్గరకు రాలేదని అభిప్రాయపడుతున్నాను ఖమ్మంజిల్లా సంబ్రవీడు ఫిర్కాలో గత 5 సంవత్సరాలలో మీరు ఇచ్చిన పట్టా కాగితాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాపితంగా ట్రైబల్ వెల్‌ఫేర్ కమిటీలో అనేక ప్రాంతాలు తిరిగినప్పుడు, తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, ఆదిలాబాద్ జిల్లా, మంత్రిగారికి తెలుసు, కాగితాలు వారి చేతిలో వుంచడం భూములన్నీ పలుకుబడి గలిగినవారి చేతిలో భూస్వాముల చేతిలో వున్నవి. మేము చూశాము. ఆ కాగితాలు మా దృష్టికి వచ్చినప్పుడు గవర్నమెంట్ రిపోర్టులో వాటిని పేర్కొనడానికి మా శక్తికొలది ప్రయత్నం చేయడం జరిగింది ఉన్న భూములకు రక్షణ కల్పించే విధానం ఈ బిల్లులో కానరావడంలేదు 1969 నుంచి పంపకం చేసి పట్టాలు యిచ్చిన భూములు ఎవరైనా ఇల్లీగల్‌గా ఎలినేషన్ చేసుకొన్నట్లయితే వారిని తొలగించే వుద్దేశ్యంతో యీ బిల్లు తీసుకు వచ్చాము అని వ్రాశారు. నాకు ఒక విషయం జ్ఞాపకం వస్తున్నది 1960 లో వచ్చిన టెనెన్సీ యాక్టు వున్నది. ఆ యాక్టుకు పూర్వం వున్న కౌలుదారులను రక్షిత కౌలుదారులుగా పరిగణించిన సందర్భంలో ప్రభుత్వంలో ఒక మెషినరీ వుద్దేశపూర్వకంగా

కౌలుదారులనందరను పోలీసు యంత్రాంగంతో సరెండర్ చేయించి వారి భూములు పోగొట్టిన సంగతి తెలిసినదే. ఈ బిల్లు ప్రజలను రక్షించేదిగా వారికి భూమి యిచ్చేవిధంగా వుండాలి. ఉద్దేశం మంచిదేగాని, నిర్ణయం మంచిదేగాని దానిని ఆచరణలో పెట్టడానికి మీ దగ్గర వున్న మెషినరీ అపార్థాలు తీసి రక్షణ కలిగించగలిగినవారు లేకపోయినట్లయితే ఈ బిల్లుకు అతిగతి వుండదు. మీరు ఇచ్చిన లక్షలాది ఎకరాల భూములు కాగితాలలో ఫిగర్స్ వున్నాయిగాని, వాస్తవానికి ఈ భూములు కోయలు, లంబాడీలు, హరిజనులు, వెనుకబడిన జాతులు, వృత్తులమీద జీవించేవారికి చెందినవి. గ్రామాలలో ఈ కమ్యూనిటీలకు చెందినవారికి రక్షణ లేకుండా మీరు బిల్లులు చేసినా ఆ కాగితాలు అన్ని ఎక్స్‌ప్లాయిట్ చేసిన సెక్షన్స్ చేతులలో వుంటే వాస్తవంగా అమలు జరగదు అని నేను బలంగా అభిప్రాయపడుతున్నాను. ఇందులో మరొక ప్రమాదం ఉంది. క్రొత్త ఆయుధం మనం పంపేటప్పుడు అన్నీ ఆలోచించవలసి ఉంటుంది. మన దేశంలో ఇంకా భూమి దాహం అనేది తీరనేలేదనేది రివెన్యూ శాఖామాత్యులకు తెలుసు. మనం మరొకపని చేయలేం. భూమిమీద కొంచెం తిండిగింజలు పండించడంలో నిపుణత కలిగిన ప్రజానీకం కాస్తో కూస్తో వాక్కు దొరికింది అన్న తరువాత పేదవారు కూడా కొనుక్కునే వారున్నారు. వారిమీద కూడా ఇదే ఆయుధం ప్రయోగించి వారి గొంతుక కోస్తే ఇబ్బంది వస్తుంది. తెచ్చినంతవరకు ఈ సవరణ బాగానే ఉంది. ఇది ఇంకా కొంచెం ఎలాబరేట్‌గా వ్రాయవలసి ఉందని అభిప్రాయపడుతున్నాను. ఒక ఎకరం కలిగిన పేదవాడు మరొక ఎకరం కొనుక్కుంటే వానిని నిర్దాక్షిణ్యంగా బేదఖలు చేసి పీనల్ సెక్షన్స్ అమలుచేస్తే దారుణంగా ఉంటుంది. అది ప్రభుత్వ ఉద్దేశాలకు కూడా వ్యతిరేకంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ విషయమై ఎక్కువగా జాగ్రత్త తీసుకోవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. భూములకు పట్టాలు ఇస్తున్నామే కాని ఏ రైతు కూడా సెల్ఫ్ సఫిషియంట్ అవుతున్నాడా లేదా అనేది చూడడం లేదు. పేద రైతు స్వయం సమృద్ధం కాకుండా ఉన్నప్పుడు ఏ భూమినైనా తప్పకుండా అమ్ముకుంటాడు పదిసార్లు ఎసైన్ చేసినప్పటికి అమ్ముకుంటాడు. నేను దండకం మాదిరి పది—ఇరవై పేర్లు చెప్పగలను. తీసుకుంటూంటాడు, అమ్ముతూంటాడు. అతని రీజన్స్ కూడా సక్రమంగానే ఉన్నాయి. అతనికి ఐదెకరాలు మెట్టభూమి ఇస్తే ఏమి ప్రయోజనం? 40 ఎకరాలు మెట్టభూమి ఉన్న రైతు ఐనప్పటికి ఏటా రెండెకరాలు అమ్ముకుంటే తప్ప పిల్లవాని చదువు, పిల్ల పెళ్ళి వంటివి వస్తే జరగడం లేదు. ఐదెకరాలు ఇచ్చినప్పటికి అతనివద్ద పెట్టుబడి, వనరులు లేనిదే పంట పండించి ఎట్లా దక్కించుకోగలుగుతాడు? ఈ ఫైనాన్షియల్ ట్రెండ్ చూడకుండా ఎవరికైనా అమ్ముకుంటే వారిని పట్టుకుంటామనే ధోరణి వారి సంక్షేమంపట్ల శ్రద్ధ తీసుకున్నట్లు కాదని అభిప్రాయపడుతున్నాను. ఎవరికి పట్టా ఇచ్చినప్పటికి కంపల్సరీగా ఫైనాన్షియల్‌గా సహాయంచేసి భూమి తను దక్కించుకునేట్లు ఫలసాయం తను, తన పిల్లలు వంశ పారంపర్యా అనుభవించేట్లు ఆర్థిక వనరులు సృష్టించాలి. ఎరువులు, ఇంజన్లు, మిగతా అప్పులు ఇవ్వడంలో విస్తృతంగా అవకాశం వారికి

కలిగించాలి. లేకపోతే వారికి భూములు దక్కవు. నామమాత్రమైన ప్రొటెక్షను మాత్రం అవుతుంది. బిల్లు ఉద్దేశం సక్రమంగానే ఉంది. నేను బిల్లును రివెన్యూ మంత్రిగారి సవరణతో అంగీకరిస్తూ నేను చెప్పిన మిగతా అంశాలు పూర్తిచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట్):— అధ్యక్షా, కన్నులు లేని దానికంటె గ్రుడ్డిలో మెల్ల మాదిరి కొంత మంచితనాన్ని కలిగిన బిల్లు ఇది. ఈ సందర్భంలో బిల్లు, దానితోపాటు రివెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన అధికారయుతమైన రెండు సవరణలు, నాగిరెడ్డి గారు ఇచ్చిన సవరణలు సభ ముందు ఉన్నాయి. వాటి వివరాలలోనికి పోయే ముందు కొన్ని ప్రధానమైన విషయాలను మనం దృష్టిలో ఉంచుకోవలసి ఉంది. లోగడ లావోని భూములు పట్టాలు ఇచ్చినప్పుడు లావోని పట్టా చేయబడ్డ భూమి ఎవరికి అమ్మడానికి కాని ఎవరూ కొనడానికి వీలు లేదని ఖచ్చితంగా ఉంది. ఆ రకమైన ఖచ్చితమైన నిషేధం ఉన్నప్పటికి గ్రామాధికారులు అమ్మకాలు చేస్తూండడం, కాగితాలు వ్రాయడం. గిరిదావరులతో సహా సంతకాలు చేయడం, రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రేషను చేయడం జరుగుతూ వచ్చింది. ఆఫీషియల్ రికగ్నిషను ఉంటూనే వచ్చింది. పెద్ద ఎత్తున పేదవారికి ఇవ్వబడ్డ భూములు పోవడంలో ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత కూడా ఉంది. ప్రభుత్వ భూములను అమ్ముకున్నేటప్పుడు అధికారులకు నూటికి 20 నుంచి 25 వరకు ఇవ్వడం మామూలుగా ఉంటున్నదే. భూముల అమ్మకాలు ఒకే రకంగా లేవు. ఖరీదు రెండు రకాలుగా చూడవలసి వస్తుంది. ఈ బిల్లు రాకముందున్న ఖరీదులు, ఈ బిల్లు వచ్చిన ఖరీదులు, రెండు రకాల విక్రయాలున్నాయి. చట్టం రాకముందు కొన్న వారికి సంబంధించి మూడు రకాలుగా విచక్షణ చూపవలసి ఉంటుంది. ఒక తరగతి ఈ చట్టంలో నిర్వచించిన ప్రకారం భూమి లేని పేదలు. అంటే రెండెకరాలు మాగాణి లేక ఐదెకరాలు మెట్ట కంటె తక్కువ ఉన్నవారు. రెండవ తరగతి ఐదెకరాలు మాగాణి లేక పది ఎకరాల మెట్ట కంటె తక్కువ ఉన్నవారు. ఐదేకరాలు మాగాణి లేక పది ఎకరాల మెట్ట కంటె ఎక్కువ ఉన్న వారు మూడవ తరగతి మొదటి తరగతి ఐన రెండున్నర ఎకరాల మాగాణి లేక ఐదు ఎకరాల మెట్ట కంటె తక్కువ వారు ఏదైనా ఇటువంటి భూమి కొన్నట్లయితే వారిని భూమినుంచి బేదఖలు చేయవద్దు. ఈ విషయంలో రివెన్యూ మంత్రిగారి సవరణ బాగానే ఉంది. ఐదెకరాల మాగాణి లేక పదెకరాల మెట్ట కంటె తక్కువ ఉన్నవారు సమానమైన రైతులు అవుతారు. కొన్ని భూముల విషయంలో ఒరిజినల్‌గా ఎవరికి పంచామో వారికి ఇవ్వడం సబబుగానే ఉంటుంది. ఐతే కొన్నవాడు తమ ఇచ్చిన విక్రయ ధానానికి గ్యారంటీ ఇవ్వవలసి ఉంటుంది బాంకులద్వారా కాని ఇతర విధానాలుగా కాని డబ్బు అందించి కొన్న వానికి ఇప్పించి తరువాత ఇన్‌స్టాలెంటు రూపంలో తీసుకోవలసి ఉంటుంది. ఐదెకరాల మాగాణి లేక పది ఎకరాల మెట్టకంటె ఎక్కువ ఉన్న వారు కొన్నట్లయితే వారికి ఏ రకమైన నష్ట పరిహారం ఇవ్వనక్కరలేదు. ఇచ్చిన డబ్బు కూడా చెల్లించవలసిన పని లేదు. మొత్తం తీసుకుని పేదలకు ఇవ్వవలసి ఉంటుంది. ఇక మీదట జరిగే ఖరీదులు ఖచ్చితంగా నిషేధించవలసిన అవసరం నేను కూడా బలంగా ఫీల్

అవుతున్నాను బూరుగుల రామకృష్ణారావు గారు ప్రభుత్వంలో స్వంత భూముల
క్రింద సీలింగు చట్టంలో కొన్ని పరిమితులు పెట్టారు. ఫామిలీ హోల్డింగ్ అని
పెట్టి అందులో మూడవ వంతు బేసిక్ హోల్డింగ్ అని పెట్టి ఏ రైతు ఐనప్పటికి తన
స్వంత భూమిని అమ్ముకునే పరిస్థితులలో బేసిక్ హోల్డింగ్ కంటె తక్కువైతే
అమ్ముకోడానికి లేదు. ఆ విధంగా అమ్ముకోడానికి రెండు స్పష్టమైన షరతులు
పెట్టారు. ఒకటి, వేరొక చోట ఇటువంటి భూమి కొనడం కోసమైతే అమ్ము
కోవచ్చును. రెండు, మొత్తం వ్యవసాయ వృత్తిని జీవనాధారంగా చేసుకునే
పరిస్థితిలో అమ్ముకోవచ్చును. ఈ రెండు సందర్భాలలో మాత్రమే అమ్ముకో
వచ్చునని ప్రత్యేకమైన నిబంధన ఉంది. తరువాత కాలంలో అది తీసివేసారు.
భూమిని అమ్ముకునే వారు వేరే వృత్తిలో సంపాదించుకోడానికి కాని వేరే చోట
భూమి కొనుక్కోడానికి కాని అవకాశం ఉన్నప్పుడు ఈ రకంగా ద్వారం మొత్తం
మూసివేయడం మంచిది అవుతుందా అనేది నాకు సందేహంగా ఉంది. దానిని
మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ట్రైబల్సు భూములు అమ్ముకోలు,
కొనడం విషయమై నిషేధం ఉంది హరిజనులకు ఇచ్చిన భూముల విషయంలో
కూడా ఈ నిషేధం ఉంది. భూమి లేని పేదవారికిచ్చిన భూముల విషయంలో
కూడా ఈ నిషేధం ఉంది. ఈ మూడు రకాల వారికి నిషేదం ఉంది. నా
మనవి ఏమిటంటే—ఈ మూడింటని కన్సాలిడెట్ చేసి వచ్చే సెషన్‌లో ఒక బిల్లు
తేవడం మంచిది. ఇటీవలనే శాసనసభలోనే మనవి చేసాను. గిరిజనుల భూము 1-10 p.m.
లను ఇతరులు కొనడం మంచిది కాదు. ఆ మాట నిజమే ఐనప్పటికీ ప్రభుత్వ
ఉద్యోగులు ఇతరులు చేరిన మీదట అనేక మంది కొన్నారు. అందులో చాలా
మంది పేదవారున్నారు అక్కడ కూడా రెండున్నర ఎకరాల మాగాణి లేక
ఐదెకరాల మెట్ట కంటె తక్కువ ఉన్న కేటగరీ రైతులు గిరిజన భూములు కొంటే
వారిని బేదఖలు చేయరాదు, బేదఖలు చేసినప్పటికి వేరే భూమిని చూపించకుండా ఏ
ఆధారం లేకుండా బిక్షుకులుగా చేసి వదిలిపెట్టడం మంచిది కాదని నేను చెప్పాను.
అట్లాగే ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా 5 ఎకరాలు మాగాణి గాని లేక 10
ఎకరాలు మెట్టగాని ఉండి అంతకు పైన భూమికలిగిన వారి దగ్గరనుంచి
నిర్దాక్షిణ్యంగా తీసివేయండి. కోయలకు మాత్రం ఉంచండి. ఇప్పుడు నేను చేసిన
ఈ సూచనలు గిరిజన ప్రాంతాలకునూ హరిజనులకు కూడా వర్తించే విధంగా ఒక
కన్సాలిడేటెడ్ ఏక్టు తెస్తే మంచిది. మరొక సూచన ఏమిటంటే పెనాలిటీ
విషయంలో క్లాజు 5 లో ఏమి ఉంది అంటే ఈ రకంగా పంచిన భూములను
ఎవరైనా కొన్నట్లయితే దానికి శిక్ష విధించబడింది. ఈ శిక్ష ఇకముందు
కొనేవాటికి వర్తింపచేయడం మంచిదిగాని ఇదివరకు జరిగిన దానికి కనుక
వర్తింపచేసినట్లయితే దాని వల్ల రాజకీయ కక్ష సాధించడానికి గ్రామాలను
ఉపయోగించుకోవడం జరుగుతుంది తప్ప అసలు పేదవాడికి భూమిని ఇవ్వడానికి
ఉపయోగించదు. కనుక ఈ పరిమితికి దృష్టిలో పెట్టుకొని దానికి తగిన సవరణ
చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎం. నానాదాస్ (సర్వేపల్లి) :—ఈ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఎందువల్లనంటే ఈ బిల్లులో ఉన్నటువంటి ప్రిన్సిపుల్స్ నిజంగా మన కాన్‌స్టిట్యూషన్‌లో ఇచ్చినటువంటి ఫండమెంటల్ రైట్స్‌కి వ్యతిరేకంగా ఉన్నాయి తరువాత ఈ బిల్లువల్ల పేద వారికి లాండ్‌లెస్ పూరు, హరిజనులు గిరిజనులు మొదలైన వారికి సహాయం చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ఉద్దేశం ఏమో బాగానే ఉంది గాని దీనివల్ల సహాయంకన్నా వారికి జరిగేటటువంటి అపకారమే చాల ఎక్కువగా ఉంటుంది. ఈ దేశంలో భూమి ఉంది. ఎవరిది ఆ భూమి ? ఆ భూమి మీద ఈ దేశంలో ఉన్నవారందరికి సమాన హక్కు ఉండాలి. మనం సోషలిజం చెబుతున్నాము. సోషలిజం ప్రకారం ఈ భూమిని ఏదో ఒక రోజున నేషనలైజు చేయాలి. కాని ఇప్పుడు ఈ భూములలో పట్టాభూములు అని ఒకటి ఎస్సైన్డ్ లాండ్స్ అని ఇంకొకటి బేధం కలిగించినాము పట్టాభూముల భూస్వాములు అమ్ముకోడానికి వారికి సర్వహక్కులు ఉన్నాయి వారు భూమిని ఏమైనా చేసుకోవచ్చు లేదా గుంటలు పెట్టి ఆ భూమిని త్రవ్వి పారేసి వ్యవసాయానికి పనికిరానిదిగా చేయడానికి అధికారం ఉంది. ఇక్కడ మాత్రం ఎస్సైన్డు లాండ్స్‌కి వారికి ఆ అధికారం లేదు. కనీసం దానిని సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకోడానికి కూడా లేదు. అంటే ఎక్కడా సమాజంలో వెనుకబడినటువంటి వారిని వాళ్లు సమాజంలో చాల తక్కువ వాళ్ళు అంటరానివారు లేక ఇంకా వెనుకబడినటువంటి వారున్నారు. ఈ చట్టమువల్ల వారికిచ్చిన భూములు కూడా డీవేల్యూయేట్ చేయబడ్డాయి ఆ భూములకంటే ఇవి పనికిరాని భూములు ఇవి ఎవరూ కొనడానికి వీలులేదు కాబట్టి వీటి విలువ తగ్గిపోతుంది. వీటిని బాగు చేసుకోడానికి వీటిలో ఉన్న ఆసామికి ఇన్‌సెంటివ్ లేకుండా పోతుంది ఈ విధంగా ప్రభుత్వం ఏదో ప్రొటెక్షన్ ఇస్తున్నాము అంటూ నూటికి పదిమందో 20 మందో గవర్నమెంటు భూములు పొంది వాళ్ళు అమ్ముకున్నా 80 మంది జన్యూయిన్‌గా కాపాడుకున్నవారున్నారు. కాని వాళ్ళ ఇంటరెస్టుకు దెబ్బ తగిలేటట్లు వాళ్ళ భూములకు విలువ లేకుండా, వాళ్ళు దానిని అభివృద్ధి చేసుకోడానికి వీలు లేకుండా చేసేటటువంటి చట్టముగా ఇది ఏర్పడింది. ఉదాహరణకి ఇప్పుడు ఒక పేద హరిజనుడికి ఒక రెండున్నర ఎకరా ఎందుకూ పనికిరాని భూమి ఇచ్చారనుకుందాము. ఎస్సైన్డు లాండ్స్ అన్నీ కూడా ఎందుకూ పనికిరానివే అనుకోండి. గుంటపోరంబోకులు వాగు పోరంబోకులు, చెరువు పోరంబోకులు లేకుంటే డొంక పోరంబోకులు లేకుంటే నీరు పారనటువంటి రాతి భూములు హైలెవెల్‌లో ఉండే భూములు వాటి మార్కెట్ విలువ ఆ భూమి వారికి ఇచ్చేటప్పుడు వందా రెండువందలు కంటే ఎక్కువ ఉండదు. దానిని ఆసామికి ఇచ్చిన తరువాత అతని కుటుంబంలోని సభ్యులు అంతా పోయి కొన్ని సంవత్సరాలు పనిచేస్తేగాని ఆ భూమి సేద్యయోగ్యము కాదు. ఆ రకంగా ఆయన శ్రమ డబ్బు రూపముగా గాని లేకుంటే తన దేహ కష్టముతోగాని ఆ భూమిని పంట పొలంగా తెచ్చేదానికి కొన్ని వేల రూపాయల శ్రమ ఆయన ఉపయోగిస్తాడు. తరువాత ఆయనకు కష్టము వచ్చినప్పుడు గాని లేకపోతే ఆయన ఆ భూమిని అమ్మేసి ఇంకో ఇతర భూమిని కొనుక్కోడానికి గాని అవకాశం లేకుండా

ఇప్పుడు మనం అడ్డుగోడలు పెడుతున్నాము. అది చాల డిస్క్రిమినేటివ్‌లో. అది కోర్టులో నిలువదు. కాబట్టి దీనిని పెట్టడం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను. ఇంకొక డిఫికల్టీ కూడా ఇక్కడ ఉంది. ఒక పేద వాడికి భూమి ఇచ్చినాము. ఆయన బాగుచేసుకొన్నాడు. మద్రాసుకో బెంగుళూరుకో వెళ్ళి అక్కడ చిన్న ఉద్యోగంలో ఏ స్వీపర్‌గానో చేరతాడు. అక్కడ సంపాదించి డబ్బు అంతా తెచ్చి ఈ భూమిమీద పెట్టి బావి త్రవ్వించినాడు. భూమిని బాగా తయారు చేసినాడు. నిమ్మతోటలో ఏవో వేసినాడు. ప్రభుత్వం ఇచ్చిన రోజు ఆ భూమికి ఏ రెండు వందలో విలువ ఉంటే ఈ రోజు ఆ భూమికి 20 వేల రూపాయలు విలువ వచ్చింది. అయితే ఆ విలువని అతను ఉపయోగించుకోడానికి వీలు లేదు. ఫండమెంటల్ రైట్స్‌లో ప్రజలు దేశంలో ఎక్కడకైనా సరే పోయి సెటిల్ అవ్వవచ్చు అని ఉంది. ఈ రోజున ఆయన బెంగుళూరులో సెటిల్ అవ్వాలి అని అనుకుంటాడు. కుటుంబాన్ని పిల్లలని తీసుకు వెడతాడు. భూమిని మాత్రం తీసుకు వెళ్ళడానికి వీలు లేదు. ఇమ్మువబుల్ ప్రాపర్టీ. దాన్ని తీసుకు వెళ్ళాలి అంటే ఆయనకు ఒకటే మార్గం. దాన్ని అమ్ముకోవాలి. డబ్బుచేసుకొని పోవాలి ఈ రకంగా ఎవరో 10 పర్సెంటు లేక 20 పర్సెంటు మనుషులు కొంతమంది భూములు బేవఖలు చేస్తున్నారు. ధనవంతుల చేతుల్లోకి ఈ భూములు పోతున్నాయి అని నూటికి 80 మందిగా ఉండేటటువంటి జన్యువైన్ కల్టివేటర్స్‌ని మీరు వాళ్ళ భూములు అన్నీ డివేల్యుయేట్ చేస్తున్నారు. ఇది చాలా అక్రమం అని నేను తెలియజేస్తున్నాను. మేము ఇచ్చేప్పుడు ఆ భూమిని ఆ కండిషన్ మీదనే ఇచ్చినాము కదా అని అంటారు. ఏలియనబుల్ రైటు లేకుండా మేము ఇచ్చినాము కదా బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ అని ఇందాక వెంకటరత్నంగారు చెప్పినట్లుగా ఆ స్టాండింగ్ ఆర్డర్స్ మీద ఇచ్చినాము అంటారు. అటువంటి స్టాండింగ్ ఆర్డర్స్ ఉండి ఉంటే కూడా అవి చాలా అన్‌జస్టు ఆర్డర్స్. వాటిని ఛేంజి చేసి ఈ క్వాలిటీ బిఫాత్‌లా అనేది మనల ఈ కమూనిటీస్‌కి ఈ రూరల్ సెక్షన్స్‌కి కూడా మనం ఎస్టాబ్లిష్ చేయాలి అని మనవి చేస్తున్నాను. ఇంకా ఓంకార్‌గారు చెప్పినట్లుగా భూములను అమ్మడానికి కొంత పర్మిషన్ కొంత కొంత పర్మిషన్ అనేది కాదు పూర్తిగా సేలబుల్ రైటు ఈ లాండులెస్ పూర్‌కి ఇచ్చినప్పుడే వాళ్లు బాగు పడతారు. అట్లా కాకుండా సేలబుల్ రైట్ లేకుండా చేసి వాళ్ళను బాగుపరచాలి అంటే ఈ రోజున రేపు మనం నేషనలైజు చేస్తాము గవర్నమెంటు భూములు అన్నీకూడా. నా కమ్యూనిస్టు మిత్రులు అంతా కూడా ఇది చాల మంచి చట్టం అంటున్నారు. సరే ఈ రోజున సోషలిస్టు సమాజంలో మనం ఆస్తికి విలువలు ఇచ్చేటటువంటి సమాజంలో మనం మానవులకు విలువలు ఇవ్వము కాని ఆస్తికి విలువలు ఇచ్చే ఈ సమాజంలో వీళ్లకి మాత్రం ఆస్తి విలువలు ఉండకూడదు అనిచెప్పి ఈ అట్టడుగున పడి ఉన్నటువంటి ఈ పేద వర్గాలు ఏదో సోషలిజానికి కమ్యూనిజానికి వ్యతిరేకం, వాళ్లతో మనం స్టార్టు చేసి వాళ్ళను రిఫాంతమ్ చేస్తాము అని అనుకోవడం పొరబాటు.

వ్యతిరేకులుగా ఉన్న ఎక్స్‌ప్లాయిటర్స్‌తో స్టార్టు చేసి వాళ్లను రిఫారమ్ చేయాలి గాని వీళ్ళు పుట్టుకతోటే సోషలిస్టులు, పుట్టుకతోటే కమ్యూనిస్టులు వాళ్ల దగ్గరనుంచి మనం ఎక్స్‌పర్‌మెంట్లు చేస్తాము అనుకోవడం పొరపాటు. కనుక ఈ కారణాలవల్ల ఈ బిల్లును పూర్తిగా త్రోసివేయాలని చెప్పి ఈ సభకు నేను మనవి చేస్తున్నాను.

1-20 p. m.

Sri M. Narayana Reddy:—Sir, I welcome this Bill but at the same time there are certain provisions which go beyond the object which is sought to be achieved by this Bill. You may kindly see the object and reasons. It is a stated that the Government have launched, with effect from the 1st November, 1969. a special crash programme for assignment of Government waste lands to the landless poor persons. The enactment should also relate to that date and afterwords. After reading the provisions one would get an impression that the penal provisions as well as restoration of possession of alienated land, would apply to any assignement that must have been made even 20 years ago. The provisions don't make it clear any relevant date. Two provisions are there. One is expropriatory i.e. even though the value must have been paid and the landless poor persons must have received the value of the land and utilised it for his own benefit, the land must be restored to him. The second one is a penal provision. The intention of the Legislature must be clear at the time of assignment. I would request the hon. Minister to see Clause 3 (1) where, before or after the commencement of this Act any land has been assigned by the Government to a landless poor person for purposes of cultivation .. 'Before' means on what relevant date? It means 1950 or 1947 and it can be may date. Whereas in the objects and reasons it is stated from 1st November, 1969. There is a definite discrepancy according to me. In the absence of any definite date it will be a blanket clause and there would be absolute misuse by the enforcing authority and it should be made clear. The intention is very simple Here is landless poor who is being treated on per with tribes in agency. That legislation has been there for the several decades. When he is being treated on par with schedueled tribes in agency areas, than what should happen if another landless poor person as defined in this Act has acquired that property from another landless person? Whether the enforcing authority is going to make a distinction between a landless poor person who purchased the land from another poor person who is also a landless poor, who is more interested in agriculture than the one who was assigned for so many reasons. Whether this law is going to make any distinction between the two. What are the grounds these provisions of the Act and under what circumstances a declaration would be made was not at all clearly spelt out, You will also see Clause 7 (1) where it is stated that 'whoever acquired any assigned lands in contravention of the provisions of sub-section (2) of section 3 shall be punished with imprisonment which may extent to six months or with fine which may extent to two thousand rupees or with both.' Several penal am pertinent provisions are there. In what manner it wuold be provided against mis use of these provisions and if the assignment certificate does not contain certain conditions as are mentioned in the latest assignment certificate and if you treat both the assignment as one and the same without reference to the conditions than there would be great hard-

ship and it would result in mischief. Therefore I would only appeal to the Revenue Minister to see that the provisions of the Act are not misused in such a manner as to defeat the very purpose of it and thereby create unnecessary social tensions and situations where there is none. Therefore it must be clearly spelt out so that the enforcing officer would not get any power of abuse under the Act.

శ్రీ పి. జనార్దనరెడ్డి (మలాపూర్) :- అధ్యక్షా, ఈ బిల్లులోని మంచిచెడ్డలు నానాదాస్‌గారు విచారించినట్లు, నారాయణరెడ్డిగారు విచారించినట్లు మంత్రిగారు విచారించినట్లు లేదు. దీనిలో ఫినిటివ్ సెక్షన్స్ బాగా పెట్టారు. హరిజనునికి కొంత భూమి కేటాయించడం జరిగింది. ఇంకొక హరిజనుడు ఈ భూమిని కొనడానికి ఏమి అభ్యంతరం వుందని అడుగుతున్నాను. మన సొసైటీ స్టేటిక్ సొసైటిగా వుండాలనే అభిప్రాయంగా మంత్రిగారి ధోరణి కన్పిస్తున్నది. చాకలి చాకలిగానే వుండాలి. పెద్ద ఆఫీసర్ గా వుండకూడదా? వారు బానిసగానే వుంటూ మనకు ఓటు వేస్తూ వుండాలన్నమాట వారు పేదవారుగానే వుండాలా? ప్రభుత్వము కేటాయించిన భూమిని అమ్మకొనే దానికి లేదు ఇప్పుడు చేసే బిల్లు వల్ల ట్రాన్స్‌ఫర్ చేసే దానికి లేదు అంతా నేనే, అంతా నా క్రిందనే వున్నారు. కలెక్టరు నా క్రింద వున్న అధికారి, తహశీల్దారు నా క్రింద వున్న అధికారి అంతా కాంగ్రెసు పార్టీ వారే. చాకలి అధికారి కాడు అని అంటున్నారు

శ్రీ పి నర్సారెడ్డి :—కేంద్రములో వేరే మహానుభావులు వచ్చారుకదా

శ్రీ పి జనార్దనరెడ్డి :—నేను బిల్లు విషయము మాట్లాడుతున్నాను. ఇది రిట్రోగ్రేడ్, రియాక్షనరీ ట్రెండ్. ప్రజలను మభ్యపరుస్తూ స్లోగన్ మాంగరింగ్ కోసము ప్రవేశపెట్టడం తప్ప వారిని రక్షించడానికి చేసేది కాదు. ప్రభుత్వము ఎసైన్ చేసిన భూమిదారులంతా ఓనర్స్ కావాలని అందరం అంటున్నాం. వారి ఫామిలి మెంబర్స్ అన్నలకు, అక్కలకు కూడా ట్రాన్సఫర్ చేయడానికి వీలులేదని ప్రభుత్వము అంటున్నది డిస్ట్రిక్ట్ కలెక్టరు పెర్మిషన్ యిస్తేని రిజిష్టార్ రిజిష్టర్ చేయాలి ఆభూమిని కొన్న వారికి శిక్ష పడుతుంది ఈ రెండూ ఒకదానికొకటి కాంట్రడిక్టరీగా వున్నాయి కలెక్టరు పర్మిషన్ యిస్తేనే రిజిష్ట్రార్ రిజిష్టర్ చేస్తారు అంటే కలెక్టరును పనిష్ చేయాలి. కొన్నవారికి పెర్మిషన్ దొరికినపుడే రిజిస్ట్రేషన్ జరుగుతుంది కలెక్టరు ఎట్లా పెర్మిషన్ ఇస్తారు? కొన్నవారికి 2000 రూ లు జుర్మానా, 6 నెలల శిక్ష పెట్టారు. బ్రహ్మాండంగా వుంది. కొన్నవారికి ఈ భూమి ఎట్లా వచ్చింది అనేది ఏట్లా తెలుస్తుంది? భూమి కొనుక్కొనేవారు తహశీల్దారు పెర్మిషన్‌తో కొనుక్కోవాలని పెట్టక దీనిని ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్ అని చెప్పడం జరుగుతున్నది. తహశీల్దారు పెర్మిషన్‌తో కొనవచ్చునని పెడితే అందరు హర్షిస్తారు. ఆ భూమి ఎట్లా వచ్చినదో కొనేవారికి తెలియదు. అమ్మేవారికి తెలియదు. తెలియకుండా కొన్నా వేసే శిక్షలు విచిత్రముగా వున్నాయి. ఇవి పేదవారికి కేటాయించిన భూములు అన్నారు దానికే ఎందుకు పరిమితము

కావాలి? ఇదివరకు రెండు ఎకరాలు సొంతభూమి వుంటే దానిని అమ్ముకోడానికి అవకాశము వున్నపుడు ప్రభుత్వము యిచ్చిన భూమిని అమ్ముకొనడానికి వున్న అభ్యంతరం ఏమిటి? రెండూ ఒకే విధంగా వుండాలని మనవి చేస్తున్నాను ఇందుకు గవర్నమెంటు ప్రొసీడింగ్స్ కావాలి, తహసిల్దారు దగ్గరకు వెళ్ళాలి, కలెక్టరు పర్మిషన్ కావాలి అని చెబితే ఇందువల్ల అమ్మేవారికి కొనేవారికి డబ్బు ఖర్చు తప్ప మరో ఉపయోగం లేదని మనవిచేస్తున్నాను జిల్లా అధికారుల పూర్వానుమతి కావాలి అన్నారు ఈ బిల్లులో ప్రొఫెషనల్ సెక్షన్స్ కొన్ని పెట్టారు. ఇప్పుడు నానాదాస్‌గారు చెప్పినట్లు కొద్ది భూమి వున్న హరిజనులు వేరే ఉద్యోగానికి వెళతాడు. అప్పుడు అతను భూమిపై ఎలా కాన్సన్‌ట్రేట్ చేస్తాడు? మీరిచ్చే 2 ఎకరాలకు కూడా ఓనర్‌షిప్ ఇస్తే బావి త్రవ్వుకొంటాడు, భూమిని అభివృద్ధిలోనికి తెచ్చుకుంటాడు. నువ్వు ఈ భూమికి ఓనర్‌వు కావు, కాని నువ్వు భూమిని అభివృద్ధిలోనికి తీసుకురా, బ్యాంకు నుండి అప్పు తీసుకొని సాగు చేయి అని చెబితే ఎవరు చేస్తారు ఓనర్‌షిప్ ఇవ్వము అంటే దాని అర్థం నువ్వు భూమిని అభివృద్ధి చెయ్యవద్దు, ఎట్లా వున్న పోరంబోకును అట్లాగే వుంచు అని చెప్పడం అన్నమాట. కనుక ఓనర్‌షిప్ ఇస్తేకాని ఎవరూ భూమిని అభివృద్ధి పరచడు, పంట పండించడు అని మనవిచేస్తున్నాను

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :—అధ్యక్షా, నేను ఈ బిల్లును స్థూలంగా బలపరుస్తున్నాను బలపరచే సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసివుంది. ఓనర్‌షిప్ రైట్ కావాలని ఇదివరకే జనతా పార్టీలో చేరిన జనార్ధనరెడ్డిగారు చెప్పిన దానిని అర్థం చేసుకోగలను కాని నిన్ననే చేరిన నానాదాస్‌గారు హరిజన నాయకులుగా వున్నవారు భూములు అమ్ముకోటానికి హక్కు ఇచ్చి తిరిగి భూస్వాములకు భూములను కట్టబెట్టి వీరిని ల్యాండ్‌లెస్ పూర్‌గా వుంచాలని చెప్పటమే అర్థం చేసుకోలేకుండా వున్నాను. హరిజనులను ఇప్పటికే గ్రామాలలో భూస్వాములు మోసం చేసి భూములు కాజేస్తున్నారు. రెండున్నర ఎకరాల మాగాణి, ఐదు ఎకరాల మెట్ట వున్న రైతుల క్రింద బంజరు భూములు వుండటానికి వీలులేదని ఎప్పుడో పాస్ చేసిన దానిని అమలు చేయకుండా, భూస్వాములను ఎలక్ట్ చేయకుండా పేదలకు భూములు ఇవ్వకుండా, ఆ భూములను భూస్వాముల క్రిందనే వుంచండి, పేదలకు వచ్చే అవకాశం కలుగచేయవద్దు అనే సిద్ధాంతము తప్పు అని నానాదాస్‌గార్కి మనవిచేస్తున్నాను. ఇక, నారాయణరెడ్డిగారు చెప్పిన విషయం వుంది. ఎప్పుడో పూర్వం కొంతమందికి పర్మెనెంట్ పట్టాలు ఇచ్చారు. హరిజనులకు, గిరిజనులకు, పేదవారికి ఇచ్చిన భూములకు పర్మనెంట్ పట్టాలు ఇచ్చారు. అవి పర్మెనెంట్ పట్టాలుగా బుక్స్‌లో నమోదు అయివున్నాయి. కొన్ని మిసిలేనియస్‌గా వున్నాయి, రైత్వారీ పట్ట చేశారు. మధ్యకాలంలో బంజర్లుగా వున్నవాటికి డిఫారమ్ పట్టాలు ఇచ్చారు దానిని అధికారులు తప్పుగా అర్థం చేసుకొన్నాను. భూములన్నిటిని మొట్టమొదట సర్వేసెటిల్‌మెంట్ చేసినప్పుడు ఇచ్చిన పట్టేదార్ల పేర్లు వుంటాయి. వాటివల్ల గ్రామాలలో పేచి వస్తున్నది. ఎసైన్‌మెంట్ ప్రోగ్రాం తీసుకొన్న తరువాత వున్న బంజరు భూమిని డి ఫారమ్ పేరులో హరిజనులకు, గిరిజనులకు, ల్యాండ్‌లెస్

పూర్ కు ఇచ్చినప్పుడు ఆ డి ఫారమ్ పట్టాలలో ఒక కండిషన్ వున్నది. స్వయంగా తను సాగు చేసుకోవాలి కాని అమ్ముకొనే హక్కు లేదు అని వుంది. కాని దానికి విరుద్ధంగా అమ్మకొన్న వారినుండి, ట్రాన్స్‌ఫర్ చేసినవారి నుండి తీసు కొంటే సమంజసంగా వుంటుంది. ఇంగ్లీషు భాష ఫ్లెక్సిబుల్ భాష. ఏలాగైనా అర్థం చేసుకోవచ్చు. ఎసైన్ చేసిన వాటికి డి ఫారమ్ ఉన్నవాటికి మాత్రమే ఇది ఎప్లయి కావాలి ఇది ఎలా చేయాలో ఆలోచించండి రెవిన్యూ మినిష్టరు గారు హామీ ఇవ్వాలి. మేము ప్రతి గ్రామాన్ని పరిశీలించి ఎవరి క్రింద రెండున్నర ఎకరాల మాగాణి, అయిదు ఎకరాల మెట్టవున్నదో వారి క్రింద బంజరుభూమి వున్నట్లయితే వారిని ఫలానా టైమ్ లోపుగా ఎవిక్ట్ చేయించి ఇస్తాము అని హామి ఇవ్వాలి, పి. వి. నరశింహారావుగారు ముఖ్యమంత్రిగా వుండగా బంజరు భూములలో ఇండ్లు వేసుకొని వుంటే ఆరు నెలల లోపుగా కట్టేవాలు ఇప్పిస్తాం అని చెప్పారు. వారు వెళ్లిపోయారు. తరువాత కొంతకాలం జరిగింది. తరువాత వెంగళరావుగారు వచ్చారు. ఆయన వచ్చి కూడా రెండు సంవత్సరాలు గడి చింది నర్సారెడ్డిగారు రెవెన్యూమంత్రి అయిన తరువాత ఎన్ని బంజర్లలో ఎందరు ఇల్లు కట్టుకున్నారు, ఎంతమందికి కట్టేవాలు ఇప్పించారని అడుగు తున్నాను.

శ్రీ జె. వెంగళరావు:— వారందరికి పట్టాలు ఇచ్చాము.

శ్రీ యం నాగిరెడ్డి — లేదండి నేను కావాలంటే చూపిస్తాను. నడిపూడిలో ఇవ్వకుండా వున్నవి వున్నాయి. ఇప్పటికీ ఇవ్వలేదు. వారినుండి రెవెన్యూ వసూలు చేస్తున్నారు. పంచాయతి శిస్తులు వసూలు చేస్తున్నది. నేను పిటిషన్ ఇచ్చాను. 20 పాయింట్ ఎకనామిక్ ప్రోగ్రాం క్రింద జిల్లా రెవ్యూ కమిటి పరిష్కరించలేదు. కొన్ని చోట్ల బంజర్లకు పట్టాలు ఇచ్చారు, నేను కాద నటం లేదు ఎసెస్ వేస్ట్ ల్యాండ్స్‌లో వున్నచోట పట్టాలు ఇచ్చారు. అన్ ఎసెస్ వేస్ట్ ల్యాండ్స్ అలాగే వున్నాయి తోపులు, డొంకలు, పోరంబోకులు వీటిని ముప్పయి సంవత్సరాల నుండి సాగు చేసు కొంటున్నవారు వున్నారు. మేరు టెంపొరరి పట్టాలు ఇచ్చారు. మా జిల్లాకు సంబంధించి నేను పిటిషన్ ఇచ్చాను. ఇది చెరువు కాబట్టి ఇవ్వడానికి వీలులేదు, ఇది కుంట కాబట్టి ఇవ్వ టానికి వీలులేదు, ఇది డొంక కాబట్టి ఇవ్వటానికి వీలులేదని ఆర్డర్స్ పంపిస్తున్నారు. వాటికి పట్టాలు ఇవ్వాలని అంటే కరణం, మునసబు, రెవెన్యూఇన్స్పెక్టర్లకు డబ్బు రాదు కనుక వాటిని ఎన్‌క్రోచ్‌మెంట్స్ క్రింద వుంచాలని అంటున్నారు. నేను ఇచ్చినవి గుంటూరు రెవ్యూ కమిటి ముందు వున్నాయి. నాగార్జునసాగర్ నీరు వచ్చిన తరువాత చాలా మార్పులు వచ్చాయి. వాగుల క్రింద కూడా సాగు చేస్తున్నారు. రాళ్ళను పగలగొట్టి సాగు చేస్తున్నారు, కనుక మీరు ఒక టైమ్‌లోపు చేస్తామని చెబితే సంతోషిస్తాము. హౌస్ సైట్స్ విషయంలో కూడా చేయాలి. అమ్ముకొనే హక్కు గురించి కాకపోయినా ఇంకా కొన్ని విషయాలున్నాయి. బ్యాంకుల నుండి అప్పులు తీసుకోటానికి తనఖా పెట్టటానికి అవకాశం లేకుండా వుంది. అటువంటి సదుపాయాలైనా కలుగచేస్తే బాగుంటుంది.

ఒకటి అన్ ఎలిజిబుల్ పరసన్సు క్రింద యిచ్చిన భూములనుంచి వెంటనే వారికి ఎవిక్ట్ చేయించాలి. కరణాలు, మునసబులు దొంగ లెక్కలు వ్రాసి ఉంచుతారు. రెండు హరిజనులకు పేదవారికి యిచ్చిన భూముల విషయంలో వెంటనే కబేళాలు యివ్వాలి. మూడవది భూములు సాగుచేసుకోవడానికి యిల్లు కట్టుకోవడానికి కావలసిన ఋణ సౌకర్యాలు కలిగించాలి నాలుగవది చెరువులు, గుంతలు మొదలగు అన్ అబ్జెక్షనబుల్ లాండ్సుమీద క్లైము బౌండు పెట్టుకొని పేదవారికి పంచిపెట్టాలి. దాని మీద నేను ఒక ఎమెండుమెంటు యిచ్చాను నా సవరణలను సభవారు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. నర్సారెడ్డి:— అధ్యక్షా యీ బిల్లు గురించి అనేక సభ్యులు వారి సలహాలు యిచ్చారు ఏదో ఎవరినో మభ్యపెట్టడానికి యీ బిల్లు తీసుకురావడము జరిగిందన్నారు. భట్టము శ్రీరామమూర్తిగారు సోషల్ వెల్ ఫేర్ మినిస్టరుగా ఉన్నపుడు రాష్ట్రములోని హరిజనులు చాలామంది ముఖ్యమంత్రిని లాల్ బహదూర్ స్టేడియంలో కలుసుకొని అనేక చర్చలు జరిపారు. ప్రభుత్వమువారు ఏమయినా 2, 3 ఎకరములు యిచ్చినా మాదగ్గరనుండి అప్పులు యిచ్చినవారు బలవంతముగా భూమిని స్వాధీనము చేసుకుంటున్నారని అనేది ఆ హరిజనుల వాదన, మరొక వాదన ఏమిటంటే ఏదయినా కొంత యిబ్బందులతో ఉంటే ఆ భూమి వారి వద్ద నుండి తొలగిపోతున్నది అనేది ఉంది. ఈనాడు యీ భూమి యివ్వడము ప్రోపగాండా స్టంట్ అనేది ఒకటి ఈ హరిజనులకు 25 లక్షలు ఎకరాలు యిచ్చాము అని చెప్పడము ఎలక్షను ప్రోపగాండాకోసము చేస్తామని అంటే ఎలాగు? ఎవరికయితే 2, 3 ఎకరాలు యివ్వడము జరిగిందో వారికి వారిని యిబ్బందులు పాలు చేసి వారు అమ్మివేయడము తప్ప ఇంకో మార్గము కనపడలేని స్థితిలో అలాంటి వాతావరణము సృష్టించేందుకు నిషేధము చేయడానికి ఆలోచనలు చేయాలని మనవి చేస్తున్నాను ఎవరికయితే యీ పట్టాలు యివ్వబడుతున్నవో అటువంటి వారి దగ్గర ఎవరయినా ఎలిజిబిలిటీ లేని వారు కొంటే ఆయనకు యిపిస్తామన్నారు. రెండవది ఎవరయినా లాండులెస్ పూర్ హరిజనులు ఉంటే దానికి డెఫినిషన్ యిచ్చారు. If he has got 2½ acres wet and 5 acres of dry land ఆయన కొన్నట్లయితే ఆయనమీదనే నిషేధము. only to such person who has got more land than this, only to snch person who cannot be categorised as a rich man. Mr P Janardhan Reddy's friend can be a landless man but he cannot be pool We are not prepared to give any concession to him. మేము యీనాడు నిషేధము పెట్టేది ఎవరు మీద నంటే యీ పట్టాలు కార్యక్రమము అడ్డుకునేవారిమీద. నాగిరెడ్డిగారు చెప్పినట్లు 1957 నుంచి క్రాష్ ప్రోగ్రాములు స్పెషల్ సిబ్బంది వేస్తూ ఎవరికి అయితే యీ భూములు లేవో వారికి యివ్వడానికి ప్రయత్నము చేస్తున్నాము

This is only a social legislation

1-40 p.m ఆపదలతో ఉన్న, అప్పులలలో ఉన్న పేదవానిని, ఆయనవద్ద ఉన్న కొద్దిపాటి తీసుకోవడానికి ప్రయత్నముచేస్తాడో వానిమీద నిషేధము పెడుతున్నాము అటువంటి నిషేధము కలిగిస్తున్న బిల్లును ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థము కావడము

లేదు మేము ప్రతీవానికి ఒక రైటును కల్పిస్తున్నాము. ఆ పనిని కల్పించడము అనేది ఫండమెంటల్ రైటు రైతును యీ ఎకరం దున్నుకో-రైతుకూలీగా ఉండకు, అట్లాగే ఒక చాకలివానిని బట్టలు ఉతకకు ఏమయినా పనిచేసుకో ఒకటి రెండు ఎకరాలు మాగాణి తీసుకో అటువంటి పని కల్పించే రైట్ ఆఫ్ వర్క్ కలిగించాము నీమీద యీ సంఘములో ఆపదలు తెచ్చే వారు ఉన్నారు. There are many wolves anc tigers So my submission, Sir, to this August House is that there is no question of going against the fundamental right

తరువాత నారాయణరెడ్డిగారు ఒక ప్రశ్న వేసారు ఎప్పటినుంచి యీ నిషేధము అమలు పెడుతున్నారని అడిగారు 1958 లో ఒక సర్క్యులర్ వచ్చినపుడు 10 సంవత్సరములు అలాగే ఉంచుకొని దాని తరువాత ఆ భూమిని అమ్ముకొనడానికి వీలు ఉంది.

That would not be in contravention of the law, Sir We have issued circulars that no sale shall be madc unless permission is given by the competent authority i. e. Tahsildar

కాని మరల 1957 లో పర్మిషన్ తీసుకొనేవరకు అమ్మితే వచ్చేది లేదు. తరువాత 1959 నుంచి We have said. no question of permission; no question of sale It mut be with them.

నాగిరెడ్డిగారు ఇంకా పెద్దలు వేరే కలవిచ్చారు. వారు ఏమంటారంటే భూమి యిస్తున్నవారికి వారు అమ్ముకోక పోతే ఏమిచేస్తారన్నారు? అంటే భూమి యిమ్మనమని అప్లికేషను పెట్టడం, మరల అప్లికేషను భూమి కొరకుపెట్టడం మరల సీలుగు పెట్టి తీసుకొనడం భూములు పంపడం Is this a pleasure, Sir, for any Government, or should this society go on like this? Here, this Government is trying to help and protect the poor It is not trying to cause hardship to any body

తరువాత జనార్దనరెడ్డిగారు అన్నది ఏమిటంటే ఇట్లా అమ్మడానికి వీలులేని భూముల సబ్ రిజిష్ట్రారు ఎట్లాగ వేరొకరికి రిజిష్టరు చేస్తాడు? అట్లా చేస్తే ఆ సబ్ రిజిష్ట్రారును జైలులో పెట్టండి అంటూ మాట్లాడారు ఇపుడు కొంచం జనార్దనరెడ్డి గారు బలంగా ఉన్నారు కాబట్టి ఎవరినిపడితే వారిని జైలులోకి పంపమంటున్నారు.

There might be a person, Sir, who might be a bonafide man. ఎవరయినా తెలవకుండా ఆ భూమిని కొని ఉంటాడు.

We have said that a list must be displayed in the sub-Registrar's office, by the Collector and Tahsildar.

ఆ సబ్ రిజిష్ట్రారు చెబుతాడు—నీవు కొనడం మంచిదికాదు. ఆ భూమిని కొనడానికి వీలులేదు. దీని మీద ఒక చట్టం ఉంది. దానికి నీవు గురి అవుతావు. ఆ భూమిని కొనవద్దు అని సబ్ రిజిష్ట్రారు చెబుతాడు. అటువంటి పరిస్థితులలో సబ్

రిజిస్ట్రేరును జైలులో వెయ్యాలి అంటే ఎట్లాగు? ఈనాడు మనము పంపిన 20 లక్షలు ఎకరాలు కొనడానికి పరిమిషన్ యివ్వమంటే ఎట్లాగు ? అది మన పాలసీ కాదు.

We want to create some potential to see that every body has some means of livelihood.

అందుకోసము యీ బిల్లును తీసుకురావడము జరిగింది అందువల్ల ఎవరికో అభ్యంతరముగా ఉన్న సమస్య కాదు. హరిజనులకు మేలు చేయడమే ఉద్దేశ్యము. తమరు చూసారు హరిజనుల కాన్ఫరెన్సు లాల్ బహదూర్ స్టేడియంలో ఎంతమంది హాజరయినారో మీరు చూసారు. అక్కడ హర్ష ద్వానాలతో లెజిస్లేషను యిట్లా చెయ్యమని అన్నారు In pursuance of that we have brought this legislation, not to just satisfy our whims and fancies We believe that this is a good legislation. పోతే స్మాల్ ఫార్మర్సుకు ఏ మాత్రం సహాయం చేయడంలేదు. అందరు అమ్ముకుంటున్నారని సెలవిచ్చారు. ఎస్. ఎఫ్. డి ఎ. స్కీము, కోఆపరేటివ్ స్కీము, బ్యాంకు లోన్సు, కోఆపరేటివ్ సొసైటీస్, జాయింటు ఫార్మింగు సొసైటీస్ యివి అన్ని వున్నాయి, లక్షలాది ఎకరాలు లావోని క్రింద ప్రభుత్వ భూమి యివ్వడం జరిగింది, అయితే భూమి యిచ్చిన వారందరికి యివ్వలేకపోయాము కొన్ని పరిమితులు వున్నవి. మా బ్యాంకు క్రెడిటుకు లిమిటేషను వుంది కోఆపరేటివ్ క్రెడిటుకు లిమిటేషను వుంది Our goal is that we are trying to help as many poor farmers, landless poor and marginal farmers as possible. That is our aim. కాని ఎంత తొందరగా తీసుకురాగలుగుతారని ప్రశ్న వేస్తే సాధ్యమైనంత త్వరలో తీసుకు రాగలుగుతామని చెప్పగలను అందరికి, భూములు యివ్వగానే క్రెడిట్ ఫెసిలిటీస్ అప్పటికప్పుడు యిస్తామని చెప్పలేను. కాని ప్రయత్నం చేస్తాము భూమి పంపకములో ఎన్నో చోట్ల పట్టాలు అయితే యిచ్చారు గాని భూములు యివ్వ లేదని, ఖమ్మంజిల్లాలో ఆ విధంగా వుందని రజబ్ అలీగారు చెప్పారు. తెలంగాణాలో ఒక యిబ్బంది వుంది. ప్రభుత్వ ల్యాండు సర్వే చేయాలి. మిగతాది చేయాలి, అయితే ఎక్కడైతే గవర్నమెంటు ల్యాండు వుందో దానిని సర్వే చేసి మిగతా ల్యాండు ల్యాండు అంతా గవర్నమెంటు ల్యాండులో యింక్లూడెడ్ అన్నారు. దానివల్ల క్రాష్ ప్రోగ్రాంలో పట్టాలు యివ్వడములో ఒక గ్రామములో 200 ఎకరాలు వుంటే ప్రభుత్వ భూమి వుందని 200 ఎకరాలకు పట్టా యివ్వమన్నారు. అక్కడ పోయిన తరువాత 150 ఎకరాలు దొరికింది 50 ఎకరాలు లేదు. పట్టాదారులు ఆక్రమించుకున్నారు ప్రక్క భూమి లేకపోతే గుట్ట ఏదో వచ్చింది అందువల్ల ఆ యిబ్బంది గలిగింది. ఈనాడు 65 మంది సర్వేయర్సును, డిప్యూటి సర్వేయర్సును. యినస్పెక్టర్సును, ప్రతి జిల్లాకు కేటాయించి, ప్రభుత్వ భూమి ఎంత వుందో సర్వే చేసి వున్న భూమి వారికి యిచ్చి, ఎక్కడైతే యివ్వలేదో, వారికి ఆల్టర్నేటివ్‌గా భూమి యివ్వడానికి—లేకపోతే సర్టిఫికెట్సు వారికి యిచ్చి లాభము లేదని, మిగతా భూమి ఎక్కడైనా సీలింగులో వచ్చి నప్పుడు కాంపెన్సేట్ చేయడానికి ప్రయత్నం జరుగుతోంది, పోతే అంతా

రాటన్ ల్యాండు యిచ్చారన్నారు నారాయణదాసుగారు, అంత స్వీపింగు రిమార్కు చేస్తే ఎట్లా? నేను స్వయంగా వెళ్ళి చూశాను. whether land given is being cultivated or not నల్లగొండ వెళ్ళాను. ఒంగోలు వెళ్ళాను అదిలాబాదు, నిజామాబాదులలో చూశాను ఎన్నో చోట్ల చక్కటి భూములు యివ్వడం జరిగింది. పొగాకు పండిస్తున్నారు పసుపు పండిస్తున్నారు. రాటన్ ల్యాండు అని వారు నార్మల్‌గా అన్నారు అనెసెస్డు వేస్టు వుంది. దాని వేరే రాటన్ ల్యాండు, అయిన్, లో ఎస్సైన్ చేసినప్పుడు రాటన్ ల్యాండు క్రింద వస్తుంది. కొద్దిగా కష్టపడి బాగు చేయడానికి ప్రయత్నం చేయాలి. అంతా రాటన్ ల్యాండు యిస్తున్నారు అది అమ్ముకోడానికి అనుమతించాలనే ప్రతిపాదనకు 1-50 p.m.
అంగీకరించడానికి లేము. ఎందుకంటే, అనేక జిల్లాలలో ల్యాండు కాలనైజేషను స్కీమ్సు ఏర్పాటు చేసి వారికి సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. అనెసెస్ట్ వేస్టు ల్యాండుకు పట్టాలు తొందరగా యివ్వాలని నాగిరెడ్డి గారు చెప్పారు అయిన్, లో చేయడానికి యింతకు ముందు కలక్టర్సుకు పవర్సు వుండినవి. యిప్పుడు ఆర్. డి. ఓ కు పవర్సు డెలిగేట్ చేయడం అయింది, తొందరగా చేయడానికి. పోతో డాంకలలో వుండే భూమి యిచ్చివేయండి అంటే దారి లేకుండా చేసి గ్రామాలలో వున్నవారికి పేచీ పెట్టినట్లేగదా ఎక్కడ ఏ భూమి యివ్వాలనేది డిప్యూటీ కలక్టరు వెళ్ళి చూచి చేస్తాడు. టాంక్ బెడ్ ల్యాండ్సు యిస్తే, శిఖం ల్యాండ్సు యివ్వవద్దు అని పి. డబ్ల్యు. డి. వారు అంటారు, ఏక్‌సాల కల్టివేషన్ అంటారు, వీటి అన్నింటికి పట్టాలు యివ్వమంటే, పి. డబ్ల్యు. డి. వారు నిపుణులు, వారి మాట వినకుండా యివ్వాలంటే ఎట్లా? అలాగే ఎన్నో రివర్సు వుంటాయి. ఎక్కడ సాధ్యం అవుతుంది? నామ్‌కే వాస్తే పట్టా యిస్తే లాభం ఏమిటి? అనెసెస్డు, రాళ్ళువున్నాయంటారు. డిప్యూటీ కలక్టరు స్వయంగా వెళ్ళి సాగుకు లాయకి అయిన భూమి వుంటే దానిని ఎసెస్డు వేస్టుగా అయిన్, లో ఛేంజ్ చేస్తారని మనవి చేస్తున్నాను. అందువల్ల యీ బిల్లులో దురుద్దేశము గాని హారిజనులను కించపరచడమని గాని లేదు. ఎవరైతే యినెలిజిబుల్ పర్సన్స్ కొనుక్కుంటారో గ్రామాల్లో కక్షలు తీర్చుకోడానికి ప్రయత్నిస్తారని చెప్పారు, కలక్టరు పర్మిషను యిస్తే తప్ప ప్రొసిక్యూషనుకు అవకాశం లేదు, ఎవరిష్టం వచ్చినట్లు వారు కక్ష తీర్చుకోడానికి యిది వుపయోగపడదని మనవి చేస్తున్నాను. ఉన్న పరిస్థితులలో యిది ఒక మంచి బిల్లు అని దయచేసి దీనిని ఆమోదించాలని కోరుతున్నాను

శ్రీ యం. ఓంకార్ :—మంత్రిగారికి కొన్ని సూచనలు చేశాను ముఖ్యంగా క్లాజు 4 కు తీసుకువచ్చిన సవరణ ద్వారా యింతకు పూర్వం జరిగినటువంటి అమ్మకాలలో ల్యాండులెస్ పూర్ అయితే బేదఖలు చేసేది లేదు, వారినే వుంచుతామన్నారు. నేను చేసిన సూచన. తరి అయితే రెండున్నర ఎకరాల నుండి 5 ఎకరాలు, ఖుష్కీ అయితే 5 నుండి పది ఎకరాలు లోపు

వున్నటువంటి వారి నుండి భూమి తీసుకోండి. కాని వారు యిచ్చిన డబ్బు బ్యాంకుల ద్వారా గాని మరో విధంగా గాని యిన్‌స్టాల్‌మెంటులో అయినా తిరిగి వారికి చెల్లించే ఏర్పాటు చేయండి.

శ్రీ పి. నర్సారెడ్డి :—అది సాధ్యము గాదు.

శ్రీ యం ఓంకార్ :—హరిజనులు, గిరిజనులు, ల్యాండ్‌లెస్ పూర్ అని మూడు రకాలుగా వుంది, ట్రయిబల్ ఏరియాస్‌లో పేదలకు నాన్ ట్రయిబల్స్ అనే పేరుతో బిత్తం తీసివేయడం మంచిది గాదు, అక్కడ కూడా ల్యాండ్‌లెస్ పూర్‌ను, మీరు పెట్టిన లిమిట్ ప్రకారము రెండున్నర ఎకరాలు తరి. 5 ఎకరాలు మెట్ట వుంటే, బేదఖలు చేయకుండా వుండడం గాని, బేదఖలు చేస్తే అంత భూమి వారికి వేరే చోట చూపించే ఏర్పాటు చేయండి. హరిజనులు, గిరిజనులు, ల్యాండ్‌లెస్ పూర్ వీరందరికి కలిపి వచ్చే సెషనులో అయినా కన్సాలిడేటెడ్ బిల్లు తీసుకురావాలని కోరాను దాని గురించి ఏమి సెలవిస్తారు?

శ్రీ పి. నర్సారెడ్డి :—సాధ్యం కాదని చెప్పాను గదా.

Mr Deputy Speaker :—The question is:

"That this House disapproves the Ordinance called the A. P Assigned Lands Prohibition of Transfers Ordinance, 1977, promulgated by the Governor on 21st January, 1977"

The motion was negatived and the Statutory Resolution was lost.

Mr. Deputy Speaker :—The question is .

"The Andhra Pradesh Assigned Lands Prohibition of Transfers Bill, 1977 be taken into consideration"

The motion was adopted and the Bill was considered.

Clause-2

Sri M Nagi Reddy:—Land less poor means "A person who owns an extent of land not more than 2 1/2 acres of wet land or of dry land or such other extent of land as has been and as may be specified by the Government in this behalf from time to time and who has no other means of livelihood It is alright, but the difficulty arises in 'from time to time', you are otherwise engaged in labour. అని చెప్పవచ్చును. హోంస్టెడ్ యాక్టు తెచ్చినప్పుడు కూడా ఇదే వచ్చింది. అగ్రికల్చర్ లేబరుకు అనువర్తిస్తున్నప్పుడు అదర్ మీన్స్ ఆఫ్ లైవ్లీహుడ్ అన్నప్పుడు, ఒక ఎకరం వున్నవాడు దానితోనే బ్రతకడు గదా, ఒక నెల పత్తి ఫ్యాక్టరీలో ఒక నెల క్వారీలో పని చేస్తే, తహసిల్దారు, యు ఆర్ అదర్‌వైజ్ ఎంగేజ్డ్ అందుకని నీవు అగ్రికల్చర్ లేబరు కాదు, ఇది నీకు వర్తించదని చెప్పడం జరిగింది. ఇక్కడ కూడా ల్యాండ్‌లెస్ లేబరు అన్నప్పుడు who has no other means of livelihood. మనం ఇచ్చే అర, ఎకరముతో సరిపోదు, పది 20

ఎకరాలు మనం ఇవ్వడం లేదుగదా, ఒక ఎకరముతో బ్రతకకుండా ఇంకొక పని చేస్తూ వుంటే అదర్ లైవ్లీహుడ్ వుందని యుడు నాట్ కం అండర్ లాండ్ లెస్ పూర్ అంటారు, అందుకని వారు యాక్ నో అదర్ లైవ్లీహుడ్ అనేది తీసివేయాలి అని చెబుతున్నాను. అది రీజనబుల్ గా వుంటుంది.

శ్రీ పి. నర్సారెడ్డి.—తహసిల్దారు యీజ్ నాట్ ఎ కోర్టు. మీన్స్ ఆఫ్ లైవ్లీహుడ్ అంటే మెటీరియల్ మీన్స్ ఆస్తి. పని చేసేది మీన్స్ ఆఫ్ లైవ్లీహుడ్ గాదు.

శ్రీ యం. నాగిరెడ్డి:—హోంస్టెడ్ యాక్టుకు సంబంధించి ఆ విధంగా తీర్పు ఇచ్చారు.

శ్రీ కె. వెంగళరావు:—ల్యాండ్ లెస్ అంటే కోటీశ్వరుడు వుంటాడు, వాడికి సెంటు భూమి వుండదు, అలాంటివారి కొరకు.

Mr. Deputy Speaker ;—The question is :

"In sub-clause (3) of Clause 2 delete the following words occuring at the end—

"and who has no other means of livelihood".

The Amendment was negatived.

The question is ·

"That Clause 2 do stand part of the Bill"

The Motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 3

Mr. Deputy Speaker :—The question is :

"After sub-clause (3) of clause 3 add the following proviso—

"provided that this sub-section shall not apply in case the Transferee is also a Landless poor.

The Amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"After Sub-clause (4). add the following sub-clause.

"(5) Nothing in this section shall apply to an assigned land which was purchased by a land less poor person in good faith and for valuable consideration from the original assignee or his transferee prior to the commencement of this Act and which is in the possession of such person for purposes of cultivation or as a house site on the date of such commencement

The Amendment was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 3, as amended do stand part of the Bill.

The Motion was adopted.

Clause 3, as amended was added to the Bill.

### Clause 4

2-00 p.m. శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— మంత్రిగారు తమ ఉపన్యాసంలో ఒకసారి భూమి ఇచ్చిన తరువాత అతను ట్రాన్స్‌ఫర్ చేస్తే హి విల్ నాట్ బి ఎలిజిబుల్ ఫర్ రీఅసైన్‌మెంటు అన్నారు. ఇక్కడకు వచ్చేప్పటికి పాతవి ఇప్పుడు తీసుకోవడం సమస్య లేదు మినిస్టరుగారి అమెండుమెంటు "provided that the assigned land shall not be so restored ." అన్నారు. అంటే ఒకసారి అమ్ముకోడానికి హక్కు ఇస్తున్నారన్న మాట. దీనివల్ల ఒక ప్రమాదం ఉంది ప్రొవిజన్సు ప్రకారం రాబట్టడానికి అవకాశం ఉన్నప్పుడు మళ్ళీ మోర్ దేన్ వన్సు అంటే ఇంకోసారి అమ్ముకోవడానికి అవకాశం ఇచ్చారన్న మాట. తరువాత లేదన్న మాట.

శ్రీ పి నరసారెడ్డి — అది రెట్రాస్‌పెక్టివ్ ఇప్పుడు ఉన్నవారు కొనుక్కుంటే అతనికి ఇప్పిస్తాము. మళ్ళీ ఇంకోసారి అమ్ముకున్నాడనుకోండి . .

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఆ ప్రొవిజను 8వ సెక్షనులో ఉంది అది తీసుకొని ఇవ్వడానికి. దీనినిబట్టి ఇంకోసారి అమ్ముకోడానికి హక్కు ఇస్తున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ తీసుకోండి. 8వ సెక్షను ప్రకారం రికోవర్ చేయడానికి అవకాశం ఉంది.

Mr. Deputy Speaker :— The question is .

"To sub-clause (1) (b), add the following :

"provided that the assigned land shall not be so restored to the original assignee or his legal heir more than once, and in case the original assignee or his legal heir transfers the assigned land again after such restoration, it shall be resumed to the Government for assignment to any other land less poor person"

The Amendment was adopted.

Mr. Deputy Speaker :— The Question is :

"That Clause 4, as amended, do stand part of the Bill".

The Motion was adopted. Clause 4, as amended, was added to the Bill.

### Clauses 5 & 6

Mr. Deputy Speaker :— The question is :

"That Clauses 5 and 6 do stand part of the Bill".

The Motion was adopted and Clauses 5 and 6 were added to the Bill.

### Clause 7

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఈ ప్రొవిజనున్నా నాకు అభ్యంతరం లేదు. ఇదివరకు కొన్నవాళ్ళు ఉన్నారు. దానిని 3, 4 సెక్షన్సు ప్రకారం తీసుకోవడానికి అధికారం

తీసుకున్నాము ఇకముందు ఈ యాక్టు వచ్చిన తరువాత ఎవరైనా కొనడం జరిగితే అతనిని పనిష్ చేయవచ్చు. అందుకని నా అమెండుమెంటు "Whoever acquires any assigned lands in future, in contravention of the provisions of Subsection (2) of Section 3 shal' be punished " అని పెడితే ముందు కొన్నవాళ్ళ మీద చర్య తీసుకోవచ్చు. కలెక్టరు ఏ తహశీల్దారుకో అథరైజ్ చేస్తే చూడమని అతను వెళ్ళి 200 రు లు ఇస్తావా లేకపోతే కేసు పెట్టమంటావా అంటాడు.

శ్రీ పి. నరసారెడ్డి :— పనిష్‌మెంటు ప్రోస్పెక్టివే.

Mr Deputy Speaker — The question is :

"In sub clause (1) of clause 7 insert the following words between the words 'Assigned lands' and 'in contravention'".

"in future"

The Amendment was negatived.

శ్రీ ఎమ్ నాగిరెడ్డి.—నా అమెండుమెంటు చాలా చిన్నది.

"Whoever transfers any assigned lands in contravention of the provisions of sub-section (2) of Section 3 shall immediately forego his right on the lands and the said lands shall be assigned to the other eligible landless poor by the Government. కనుక ఇకముందు ఎవరైనా ట్రాన్స్‌ఫర్ చేస్తే అది చెల్లకుండా ఉంటుంది. అతనికి భయపెడితే అమ్మకుండా ఉంటాడు. మనం కొన్నవాడిమీద పెడుతున్నాము. అలాగే అమ్ముకున్నవాడి కూడా పెట్టడం చాలా అవసరం. ఇది పెడితే వారు కూడా భయంగా ఉంచుకుంటారని నా ఉద్దేశ్యం.

Mr. Deputy Speaker:—The question is;

"Add the following as sub-clause (2) after sub clause (1) of clause 7 and re-number the other sub-clauses".

"Whoever transfers any assigned lands in contravention of the provisions of sub-section (2) of Section 3 shall immediately forego his right on the lands and the said lands shall be assigned to the other eligible landless poor by the Gevernment."

The Amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 7 do stand part of the Bill".

The Motion was adopted and Clause 7 was added to the Bill.

## CLAUSES 8 TO 12

Mr. Deputy Speaker:—The question is:

"That Clauses 8 to 12 do stand part of the Bill."

The Motion was adopted Clauses 8 to 12 were added to the Bill.

Clause 1, Enacting Formula & Long Title

Mr. Deputy Speaker:—The question is:

"That Clause I, Enacting Formula and Long Title do stand part of the Bill".

The Motion was adopted. And Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Narasa Reddy:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Bill, 1977 be passed".

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

The question is:

"The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Bill, 1977 be passed".

The Motion was adopted and the Bill was passed.

2-10 p. m. Mr. Deputy Speaker:—The House now stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned till 8-30 a.m. on the 1st day of April, 1977).